19-12Pg1exHNMWJQE 1 ONG_19-12Pg1exHNMWJQE.qxd 18/Dec/25 11:33 PM Page 1

మాటల్ — గత వారం రోజుల విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-12-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 318 పేజీలు: 12 వెల: 6.50

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం


గురువారం మస్కట్‌లో ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

## భారత్, ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

వ్యూహాత్మక సహకారం పైనా అంగీకారం

ప్రధాని మోడీ సమక్షంలో ఎంఒయు

మోడీకి అత్యున్నత ఒమన్ పురస్కారం

**మస్కట్, డిసెంబరు 18:** గల్ఫ్ దేశాలతో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఒమన్‌తో భారత్ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో భారత్-ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. భారత్, ఒమన్ ప్రతినిధులు గురువారం మస్కట్‌లో ప్రధాని మోడీ సమక్షంలో ఈ డీల్‌పై సంతకాలు చేశారు. వ్యూహాత్మక సహకారానికి సంబంధించిన సంయుక్త >>2

# 'రిజిస్ట్రేషన్'లో కొత్త మార్పులు

భూ కబ్జా ఫిర్యాదులపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి

22ఎ భూములపై సర్వే జరపండి

చెరువులన్నీ నీటితో నిండడం సంతోషకరం

రెండోరోజు కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు


గురువారం సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టరుల సమావేశంలో సిఎం చంద్రబాబు, సిఎస్ విజయానంద్

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** రెవెన్యూ రికార్డులన్నీ ట్యాంపరింగ్ వీల్లేకుండా డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల విధానం, నీటి భద్రత వంటి విషయాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి తమను పంపించేశారని, అదనంగా రూపాయి కూడా తీసుకోలేదని తనకు ఫోన్ వచ్చిందని సిఎం చెప్పారు. అలాగే తిరుపతికి వెళ్తున్న మార్గంలో చెరువులన్నీ నీటితో నిండిపోయాయని, తమకు చాలా సంతోషంగా ఉందని, ఎనర్జీ లెవల్స్ కూడా పెరిగాయని తనకు చెప్పారని సిఎం గుర్తు చేశారు. ఇలాంటి ఫీడ్ బ్యాక్ వస్తున్నప్పుడే మరింత ఉత్సాహంగా పని చేయగలమని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సిఎం చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు కొనసాగుతోంది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై తనకు వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను కలెక్టర్ల కాన్ఫరెన్సులో పంచుకున్నారు. నెల్లూరుజిల్లా కలెక్టర్ ఇంటివెనుక అతి పెద్ద వాటర్ బాడీ ఉందని ఆయనకు >>2

## సిఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు 2లో

## ఢిల్లీలో సిఎం చంద్రబాబు

### నేడు ఆరుగురు కేంద్ర మంత్రులతో భేటీ

**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు సిఎం చంద్రబాబు గురువారం సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. శుక్రవారం వరుసగా ఆరుగురు కేంద్ర మంత్రులతో సిఎం సమావేశం కానున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, పెట్రోలియం సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, కేంద్ర నౌకాయాన, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్‌తో భేటీ అవుతారు. తిరిగి శుక్రవారం రాత్రి అమరావతి చేరుకుంటారు.


గురువారం కోటిసంతకాల ప్రతులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అందజేస్తున్న మాజీ సిఎం జగన్, బొత్స

## పిపిపికి వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రతులు 2లో

### గవర్నర్ నజీర్‌కు సమర్పించిన మాజీ సిఎం జగన్

## స్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం

### కలెక్టర్ల సమావేశంలో మంత్రి లోకేష్



**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అన్నిస్కూళ్లకు స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్లుల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ స్మార్ట్ కిచెన్ల నిర్మాణం కోసం భూములను పరిశీలించాలన్నారు. కడపలోని స్మార్ట్ కిచెన్ విధానాన్ని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు చూపించామన్నారు. ఆయనకు ఈ విధానం నచ్చిందని అన్నారు. లోకేష్ ఆదేశాల మేరకు కడప జిల్లాలో చేపట్టిన స్మార్ట్ కిచెన్ ఫర్ ఆల్ ద స్కూల్స్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వివరించారు. స్మార్ట్ కిచెన్ స్మార్ట్ హెల్త్ స్మార్ట్ చిల్డ్రన్ అన్నట్టుగా ఈ విధానాన్ని తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు కడప స్మార్ట్ కిచెన్లను సందర్శించాలని కోరారు. స్మార్ట్ కిచెన్ కు సర్టిఫికేషన్ కూడా తీసుకోవటం అభినందనీయమని టీటీడీ తరహాలోనే తనిఖీ వ్యవస్థ ఉండాలని తెలిపారు. రైతు బజార్లలోనూ నాచురల్ ఫార్మింగ్ ఉత్పత్తులురావాలని, సర్టిఫికేషన్‌తోపాటు డోర్ డెలివరీ వచ్చేలా ఉండాలన్నారు. స్మార్ట్ కిచెన్ల ద్వారా అంగన్‌వాడీలు, సంక్షేమహాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలకూ ఆహారం అందిం >>2



19-12pg2exHMNWJQE 2_19-12pg2exHMNWJQE.qxd 18/Dec/25 11:48 PM Page 1





బిజెపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబీన్ గురువారం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొన్న దృశ్యం

# స్మార్ట్ కిచెన్ల ద్వారా ఆహారం

>> చాలని సూచించారు. కడపలోని అన్ని స్కూళ్లల్లో చిన్నారులకు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తిస్థాయిలో ఈ బెస్ట్ ప్రాక్టీసెస్‌ను మరింతగా విస్తృతపరిస్తే ప్రజలకు ఉపయోగం కలుగుతుందని సీఎం అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖలోనూ వినూత్న మార్పు వచ్చిందని 22ఏ భూముల విషయంలో ఏలూరు, బాపట్ల తదితర ప్రాంతాల్లో చేసిన మోడల్‌ను ఇతర ప్రాంతాల్లోనూ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్‌లో ఎఐ వినియోగం ప్రాజెక్టుపై అనంతపురం కలెక్టర్ ఆనంద్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెవెన్యూ ఆఫీస్ టూల్ తయారు చేసి యూజర్లకు అనువుగా మార్చామని వివరించారు. అనంత జిల్లాలో గ్రామస్థాయిలో రెవెన్యూ రికార్డుల లైబ్రరీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. వివిధ అంశాలపై తనకు వచ్చిన ఫీడ్ బ్యాక్‌ను సిఎం కలెక్టర్ల కాన్ఫరెన్సులో పంచుకున్నారు. రిజిస్ట్రేషన్ల విధానం, నీటి భద్రత వంటి విషయాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నందుకు ఆనందంగా ఉందని తెలిపారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి తమను పంపించేశారని అదనంగా రూపాయి కూడా తీసుకోలేదని తనకు ఫోన్ వచ్చిందని సీఎం చెప్పారు. తిరుపతికి వెళ్తున్న మార్గంలో చెరువులన్నీ నీటి నిండిపోయాయని, తమకు చాలా సంతోషంగా ఉందని, ఎనర్జీ లెవల్స్ కూడా పెరిగాయన్నారు. మానవ వనరులు సద్వినియోగం చేసుకునేలా ఛాంపియన్ ఫార్మర్ అనే వినూత్న ప్రయోగం బాగుందని ప్రశంసించారు. అమరావతిలోనే ఉండమని హిమాన్షును కోరానని కానీ ఓ జిల్లాలో ఇంపాక్ట్ కలిగిస్తానని కలెక్టరుగా వెళ్లి చక్కగా పని చేస్తున్నారన్నారు. రైతు సేవా కేంద్రం, స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ల ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించే ఇలాంటి విధానాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు అవగాహన కల్పించాలని సూచించారు. చాంపియన్ ఫార్మర్ల ద్వారా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయడమో లేదా ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దడమో చేయాలన్నారు. సీజనల్ పంటలతో పాటు హార్టికల్చర్ పంటలకు ఈ విధానాలను విస్తరించాలని రైతులకు వ్యయం తగ్గాలని అత్యధిక ఆదాయం అందాలని సీఎం అన్నారు. ఇక స్వర్ణాంధ్ర2047 10 సూత్రాలపైనా కలెక్టర్ల సదస్సులో చర్చ జరిగింది. జీరో పావర్టీ, పాపులేషన్ మేనేజ్‌మెంట్, నైపుణ్యంఉపాధి కల్పన, నీటి భద్రత, అగ్రిటెక్, లాజిస్టిక్స్, ఇంధన నిర్వహణ, ప్రాడెక్టు పర్ఫెక్షన్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పీ4 ద్వారా జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధించటంతో పాటు ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా ఫ్యామిలీ కార్డు జారీ, ప్రజారోగ్యం తదితర అంశాలపై ప్రజెంటేషన్‌లు ఇచ్చారు.



విబి జి రామ్‌జి బిల్లుకు వ్యతిరేకంగా గురువారం పార్లమెంటు వద్ద ప్రదర్శన జరిపిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎంపి సోనియాగాంధీ తదితరులు

# కొత్త మార్పులు

>> మరింత ఎనర్జీ లెవల్స్ ఉంటాయని ఇరిగేషన్‌స్పెషల్ సిఎస్ సాయి ప్రసాద్ నవ్వుతూ వ్యాఖ్యానించారు. రెవెన్యూ సహా వివిధ అంశాల్లో తనకే తెలియని మరిన్ని బెస్ట్ ప్రాక్టీసెస్‌ను కొందరు కలెక్టర్లు అమలు చేయడం చాలా సంతోషంగాఉందని సాయి ప్రసాద్ అన్నారు. సీనియర్లం దరూ ఇదే విధంగా రియలైజైతే ఇబ్బందే ఉండదని సిఎం చంద్రబాబు నవ్వుతూ కామెంట్ చేశారు.

**22 ఎ భూముల వివాదాల పరిష్కారానికి హై ప్రయార్టీ ఇవ్వాలని సిఎం సూచన..**

వచ్చే కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశంలో 22ఎ భూముల వివాదాల పరిష్కారంపైనే మొదటి అజెండాగా చేపడతామని సిఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కొన్ని భూ వివాదాల్లో కొందరి రాజకీయ నాయకుల ప్రమేయం ఉంటోందనే అంశంపై తనకు ఫిర్యాదులు అందాయని సిఎం దృష్టికి తెచ్చిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. ఈ సంద ర్భంగా భూవివాదాల్లో పొలిటికల్ నేతలజోక్యాన్ని ఎంత మాత్రమూ సహించొద్దని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు సిఎం చంద్రబాబు ఆదేశించారు. భూవివాదాల్లో రాజకీయ నేతలు జోక్యం చేసుకున్నారనే ఫిర్యాదులు రాకూడదని సిఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో రెవెన్యూ క్లీనిక్స్ పెట్టారు. అన్ని రిజిస్ట్రేషన్ అండ్ ఆస్తి పత్రాలు డిజిటలైజేషన్ ప్రక్రియ జరుగుతోంది. లింక్ డాక్యుమెంట్సు డేటా వేర్ హౌసింగ్‌లో పెడుతున్నాం. ఉమ్మడి ఎపిలో రెవెన్యూ రికార్డులు నిర్వహణ అత్యుత్తమంగా నిర్వహించాం, 2019-24లో భూ రికార్డులు అస్తవ్యస్తం చేశారన్నారు. తమకు దక్కాల్సిన భూములు దక్కకుంటే... వాటిని లిటిగేషనులో పెట్టేందుకు భూములన్నీ 22ఎలో పెట్టి వివాదంలోకి నెట్టారన్నారు. గత పాలనలో అస్తవ్యస్త పరిస్థితుల వల్ల ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు అన్నీ భూ వివాదాలకు సంబంధించే వస్తున్నాయి,.భూ సమస్యలను వందశాతం పరిష్కరించి ప్రజలకు సవ్యంగా డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన బాధ్యత కలెక్టర్లదే అన్నారు. కొందరు ప్రొఫెషనల్స్ కావాలనే ఈ భూవివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు...అవసరమైతే పిడియాక్టు పెట్టి కఠినంగా వ్యవహరించం డన్నారు. 22ఎ భూముల విషయంలో సర్వే చేసి సెటిల్ చేయండి. జాయింట్ ఎల్పీఎం భూముల విషయంలో నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూవివాదాలులేని పరిస్థితి ఉండాలన్నారు. ప్రస్తుతం పెండింగులో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు జారీచేద్దాం ప్రింటింగ్ చేసిన చోటు నుంచే పట్టాదారు పాస్‌పుస్తకం నేరుగా రైతుకు వెళ్లేలా చర్యలు తీసుకుందామన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లు కూడా నేరుగా యజమానులకు చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

హౌసింగ్‌లో పొజిషన్ సర్టిఫికెట్లను కూడా త్వరితగతిన క్లియర్ చేసేయాలన్నారు. 20-30 ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లకు పొజిషన్ సర్టిఫికేషన్ జారీ చేయాలన్నారు. విశాఖ, అనకాపల్లి సహా ఐదారు జిల్లాల్లో భూ కబ్జాలు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్‌లో ఎఐ వాడకంపై అనంతపురం కలెక్టర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెవెన్యూ ఆఫీస్‌ను టూల్ యూజర్లకు అనువుగా మార్చామని తెలిపారు. గ్రామస్థాయిలో రికార్డుల లైబ్రరీ సిద్ధంగా ఉందన్నారు. భూ రికార్డులను స్టోరేజీ లలో ఉంచటం ద్వారా అక్రమాలు అరికట్టవచ్చని తెలిపారు.

# రాష్ట్రంలో నేరాలు తగ్గుముఖం

## ● 5.5 శాతం తగ్గిన క్రైమ్ రేటు ● 16 జిల్లాల్లో గణనీయంగా తగ్గిన నేరాలు ● ఎస్సీ, ఎస్టీలపై నేరాల్లో 25 శాతం తగ్గుముఖం ● మహిళలపై నేరాలూ గణనీయంగా తగ్గుదల ● డిజిపి హరీష్ గుప్త వెల్లడి

**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని రాష్ట్ర డిజిపి హరీష్ గుప్త చెప్పారు. కలెక్టర్ల సమావేశంలో శాంతిభద్రతల అంశంపై ఆయన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది నేరాలు 5.5 శాతం తగ్గుదల నమోదైందన్నారు. 2023 డిసెంబరు నుంచి నవంబరు 2024 వరకు 110111 నేరాలు నమోదైతే, డిసెంబరు 2024 నుంచి నవంబరు 2025 మధ్య కాలంలో 104095 నేరాలు నమోదయ్యాయని తెలిపారు. ప్రధానంగా 26 జిల్లాల్లో నేరాల చాలా తక్కువగా నమోదయ్యాయని చెప్పారు. ఇందులో గొడవలు, అల్లర్లు వంటి సంఘటనలు గణనీయంగా తగ్గాయన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 52.4 శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలపైన నేరాలు తగ్గాయని చెప్పారు. గత ఏడాదితో పోల్చితే ఈ నేరాలు 22.35 శాతం తగ్గాయని చెప్పారు. మహిళల భద్రత కూడా పెరిగిందని చెప్పారు. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్‌లో 4శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. అదృశ్యమైన మహిళల ఆచూకీ కనుగోనడంలో కూడా పోలీసు శాఖ విశేష కృషి చేసి ఫలితాలు రాబడుతోందన్నారు. నాలుగు నెలల కాలంలో మొత్తం 2,483 మంది అదృశ్యమైన మహిళల ఆచూకీ కనుగొన్నామని, అందులో 1177 మంది యువతులున్నారని తెలిపారు. నేరాలలో 56 శాతం మేర డిటెక్షన్ రేటు ఉందని, 55 శాతం మేర రికవరీ రేటు సాధించామన్నారు. ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాలు సహా ఐదు జిల్లాల్లో సీసీటీవీ కెమెరాల అనుసంధానం పటిష్ట పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో నేరాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయన్నారు. విజయవాడ నగరంలో నిఘా కోసం 10వేల సీసీ కెమెరాలతో డ్యాష్ బోర్డు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# పిపిపికి వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రతులు

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌కు మాజీ సిఎం జగన్ గురువారం సాయంత్రం అందజేసారు. పిపిపి విధానంలో వైద్యకళాశాలలను ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను వైఎస్సార్సీపీ వ్యతిరేకిస్తుంది. ఈ క్రమంలో ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా కోటి సంతకాలను వైఎస్సార్సీపీ సేకరించింది. ఈ సంతకాల పత్రులను గవర్నర్‌కు అందజేస్తామని మాజీ సిఎం జగన్ ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన, తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైసీపీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. కేవలం రెండు నెలల్లో కోటి నాలుగు లక్షలకు పైగా సంతకాలు సేకరించడం చారిత్రాత్మకమని, ఇది ప్రజా ఉద్యమంగా మారిందని పార్టీ శ్రేణులను అభినందించారు. అనంతరం సంతకాల ప్రతులతో కూడిన వాహనాలను జెండా ఊపి లోక్‌భవన్‌కు పంపారు. సుమారు 40 మంది పార్టీ నాయకులతో కలిసి గవర్నర్‌ను కలిసిన జగన్, ప్రజల వ్యతిరేకతను ఆయనకు వివరించారు. ఈ ఉద్యమం ప్రజల నుంచి పుట్టిందని, పేదల హక్కులను కాపాడే వరకు కొనసాగుతుందని వైఎస్సార్సీ నేతలు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ అని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల ప్రతులను నేడు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సమర్పించామని జగన్‌వెల్లడించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జగన్, చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ, రైతులను మోసం చేస్తూ, ఇప్పుడు పేదల వైద్య విద్యను కూడా దూరం చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఒక్కో కాలేజీకి ఏటా రూ.120 కోట్ల జీతాలను ప్రభుత్వమే చెల్లిస్తూ, దాని నిర్వహణను ప్రైవేటుకు అప్పగించడం భారీ కుంభకోణమని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఈ ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఉన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేయడం కంటే..
# కుటుంబ సభ్యులతో పోటీ కష్టంగా ఉంది
## - మంత్రి నారా లోకేష్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రి నారా లోకేష్ ఇవాళ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్‌లో ఆసక్తికర ట్వీట్ చేశారు. తన కుటుంబ సభ్యులకు అవార్డులు రావడంపై లోకేష్ ఎక్స్‌లో స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేయడంకంటే.. కుటుంబ సభ్యులతో పోటీ కష్టంగా ఉందని లోకేష్ సరదా వ్యాఖ్యలు చేశారు. నాన్న బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును గెలుచుకున్నారు. అమ్మ గోల్డెన్‌పీకాక్ అవార్డును ఇంటికి తీసుకువస్తుంది. భారతదేశంలోని వ్యాపార రంగంలో అత్యంత శక్తివంతమైన మహిళలలో భార్య కూడా ఉంది. ఈ కుటుంబంతో పోటీ పడటం.. ఎన్నికలు ఎదుర్కోవడంకన్నా కష్టమని నాకు అర్థమైంది అని నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

# పప్పుదినుసుల కొనుగోలుకు ఓకే

## గిట్టుబాటు ధర కల్పిస్తాం: కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర రైతులకు మేలు చేసే కీలక నిర్ణయంగా పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పప్పు రైతులకు గిట్టుబాటు ధర లభించనుండగా, వారి ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిరంతర కృషి, కేంద్ర ప్రభుత్వంతో చేసిన సమన్వయ ప్రయత్నాల ఫలితంగా ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి పప్పుదినుసుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంత్రి అచ్చెన్నాయుడుకి రాసిన లేఖ ద్వారా స్పష్టం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు కేంద్రానికి పంపిన లేఖ ఆధారంగా, ప్రైస్ సపోర్ట్ స్కీమ్ (పిఎస్ఎస్) కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) వద్ద 1,16,690 మెట్రిక్ టన్నుల కందులు (తూర్పు), 903 మెట్రిక్ టన్నుల పెసలు (మూంగ్), 28,440 మెట్రిక్ టన్నుల మినుములు (ఉరద్) కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి శివరాజ్ లేఖలోపేర్కొన్నారు. ఈనిర్ణయం పూర్తిగా రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేసిన నిరంతర ప్రయత్నాల వల్లే సాధ్యమైందని కేంద్ర మంత్రి ప్రశంసించారు. దీని ద్వారా రాష్ట్రంలోని కందులు, పెసలు, మినుములు పండించే రైతులకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు, తక్కువ ధరలకు పంటలను విక్రయించాల్సిన పరిస్థితినుంచి వారు తప్పించుకోగలుగుతారని పేర్కొన్నారు. రైతులకు కనీస మద్దతుధర భరోసా కల్పించేందుకు, అవసరమైనప్పుడు మార్కెట్‌లో జోక్యం చేసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల ఖరీఫ్ 2025-26 సీజన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతులకు గణనీయమైన మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**రైతుల ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయి: మంత్రి అచ్చెన్నాయుడు**

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పప్పు రైతులకు గిట్టుబాటు ధర లభించనుండగా, వారి ఆదాయం పెరిగే అవకాశాలు మెరుగుపడ్డాయని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పప్పుదినుసుల కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన చేపట్టి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి అచ్చెన్న పేర్కొన్నారు

# సిఎం చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు

## అభినందనలు తెలిపిన మంత్రులు, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు

**విజయవాడ, డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడుకు 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార అనుకూల విధానాల అమలు, పారిశ్రామిక సంస్కరణలు, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షిస్తున్నందుకు గానూ ఈ అవార్డును అందిస్తున్నట్లు ఎకనామిక్ టైమ్స్ పత్రిక వెల్లడించింది. మార్చిలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డును దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, న్యాయవేత్తలతో కూడిన అత్యున్నత స్థాయి జ్యూరీ ఎంపిక చేసింది. ఈసారి జ్యూరీలో భారతీ గ్రూప్ చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకులు ఉదయ్ కోటక్, నారాయణ హెల్త్ వ్యవస్థాపకులు డాక్టర్ దేవిశెట్టి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి, టాటా ట్రస్ట్ చైర్మన్ నోయెల్ టాటా వంటి ప్రముఖులు సభ్యులుగా ఉన్నారు. జ్యూరీకి డెలాయిట్ సంస్థ సలహాదారుగా వ్యవహరిస్తోంది.

ఈ అవార్డును 2024లో కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, 2023లో ఎస్. జైశంకర్, 2021లో నిర్మలా సీతారామన్, 2019లో మహారాష్ట్ర మాజీ సిఎం దేవేంద్ర ఫడణవీస్, 2017లో కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ, 2015లో పీయూష్ గోయల్ వంటి వారు అందుకున్నారు. ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడంపై ప్రముఖులు, మంత్రి వర్గ సహచరులు ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ఎకనామిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రీఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు వరించడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, తమ కుటుంబానికి ఇది ఎంతో ప్రతిష్టాత్మకమని ఆయన అన్నారు. దేశంలో సంస్కరణల ప్రయాణాన్ని స్పష్టత, ధైర్యం, స్థిరత్వంతో ముందుకు తీసుకెళ్లిన అరుదైన నాయకుల్లో చంద్రబాబు ఒకరని జ్యూరీ ప్రశంసించిందని తెలిపారు.

**ఇటువంటి అవార్డు ఎప్పుడు తీసుకోలేదు**

ఈతరహా అవార్డులు ఎప్పుడూ తానుతీసుకోలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. విదేశీ యూనివర్సిటీలు డాక్టరేట్ ఇస్తామన్నా సున్నితంగా తిరస్కరించానని గుర్తు చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విషయంలో గతంలో గుజరాత్ మొదటిస్థానంలో నిలిచిందని, ఆ తర్వాత ప్రతీ ఏడాదీ ఏపీనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఎన్నిసార్లు నిబంధనలు మార్చినా మనమే నెంబర్ వన్‌గా ఉన్నామని తెలిపారు. మనం ఇప్పుడు గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని వెల్లడించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి సహకారం అందిస్తున్నారని, ఇక కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మరువకూడదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించగలుగుతారా? అని చాలా మంది అనుమానాలు వ్యక్తం చేశారని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని చెప్పి చేసి చూపిస్తున్నామన్నారు.

**సిఎంకు పలువురి అభినందనలు**

ఏ విజనరీ లీడర్ చంద్రబాబు ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం తెలుగు వారందరికీ గర్వకారణమని మంత్రులు గొట్టిపాటి రవి, డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, అనిత, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, వాసంశెట్టి సుభాష్, గుమ్మడి సంధ్యారాణి, మండిపల్లి, బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక సంస్కరణలతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల హబ్ గా తీర్చిదిద్ది దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడు చంద్రబాబు అని మంత్రులు పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

19-12-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
● అమావాస్య పూర్తి
జ్యేష్ఠ రా.10.50, మూల కార్తె
వర్జ్యం : మ.12.21-2.07
దు.ఉ.8.45-9.30
2) మ.12.28-1.13
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు. వస్త్రలాభం.

**వృషభం:** నూతన వ్యాపారాలు పరిశ్రమలను ప్రారంభిస్తారు. మిత్రుల కలయికతో విందు, వినోదాలు పాల్గొంటారు.

**మిథునం:** ప్రముఖవ్యక్తి ద్వారా ఒక ముఖ్యమైన వ్యవహారాన్ని విజయవంతంగా పూర్తిచేస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం:** పనులు వాయిదా పడే సూచనలు ఉన్నాయి. మిత్రులు ఒత్తిడి వలన కొంత బాధకలుగుతుంది.

**సింహం:** కుటుంబంలో శుభకార్యాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మిత్రుల కలయిక.

**కన్య :** ఓర్పుతో, ధైర్యముతో చేయవలసిన పనిని సఫలము చేయగలుగుతారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**తుల :** విధి నిర్వహణలో గాని, వ్యాపారములో గాని మార్పులు జరుగవచ్చును. క్రయ విక్రయాలలో లాభాలు.

**వృశ్చికం:** రాజకీయాలు, సంఘములు, యూనియన్‌లు మొదలగు కార్యక్రమాలకు అనుకూలకాలము. క్రయ విక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** వైరి వర్గంలోని అనైక్యత మీకు లాభిస్తుంది. మొండి బాకీలు రాబట్టుకోవడానికి కొత్త విధానాలు అవలంభిస్తారు.

**మకరం:** ముఖ్యమైన విషయాలలో పెద్దల సలహాలు తీసుకుంటారు. కొన్ని అవకాశాలు అప్రయత్నంగా కలిసివస్తాయి.

**కుంభం:** కార్యాలయాలలో సహోద్యోగుల సహాయ సహకారాలు అందిస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మీనం:** స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఆరోగ్యం జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఐదు జిల్లాలకు డిస్ట్రిక్ ఇన్‌చార్జిలుగా సీనియర్ ఐఎఎస్ అధికారులు

**విజయవాడ, డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఐదు జిల్లాలకు సీనియర్ ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జిలుగా నియమించింది. సీనియర్ ఐఎఎస్ అధికారులు జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు పాటించాల్సిన విధానాలను అమలు చేయడం, ఇంటర్ డిపార్ట్‌మెంట్స్ కో ఆర్డినేషన్ కోసం పని చేయాల్సి ఉంటుంది. తూర్పుగోదావరి జిల్లాకు జి.వీరపాండియన్, కాకినాడ జిల్లాకు ప్రసన్న వెంకటేశ్, బాపట్ల జిల్లాకు మల్లికార్జున్, శ్రీసత్యసాయి జిల్లాకు గంధం చంద్రుడు, నంద్యాల జిల్లాకు సి.హెచ్.శ్రీధర్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారత్, ఒమన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

>> విజన్‌డాక్యుమెంట్‌పైనా ఇరుదేశాలు సంతకాలుచేశాయి. అలాగే వ్యవసాయరంగ ఆవిష్కరణలు, ఆహార పరిశ్రమల విభాగంలో పరస్పర సహకారానికి సంబంధించిన ఒప్పందాన్ని కూడా భారత్- ఒమన్ కుదుర్చుకున్నాయి.

సముద్ర మార్గ వారసత్వం, మ్యూజియంలు, శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణలు, నైపుణ్య వికాసం, వాణిజ్య సహకారం, వ్యవసాయ విభాగాల్లో ఒమన్‌కు చెందిన ఛాంబర్ ఆఫ్ కామర్స్, భారత్‌కు చెందిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నాలుగు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఇరుదేశాల మధ్య ఆర్థిక సంబంధాలు స్థిరంగా విస్తరిస్తున్న తరుణంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఒమన్‌కు 20 యేళ్లలో ఇది మొదటి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా భారతీయ వస్తువులకు ఒమన్ మార్కెట్‌లో పన్ను రాయితీలు లభించడంతో పాటు ఎగుమతులు పెరుగుతాయి. దీనివల్ల మన దేశంలోని రైతులు, వ్యాపారులు, ఎగుమతిదారులకు భారీ లాభాలు చేకూరుతాయి. అలాగే పెట్టుబడులు పెరగడం వల్ల కొత్త ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు మారుతున్న వేళ వస్తువుల సరఫరా ఆగిపోకుండా ఉండేందుకు ఈ స్నేహపూర్వక ఒప్పందం ఎంతో కీలకం. భారత్, ఒమన్ మధ్య 2024 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం 8.947 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2025 ఆర్థిక సంవత్సరంలో ఇది 10.613 బిలియన్ డాలర్లకు పెరిగింది. అదే సమయంలో ఒమన్‌లో 6,000 కంటే ఎక్కువ భారత్‌ఒమన్ సంయుక్త సంస్థలు పనిచేస్తుండటంతో పెట్టుబడి సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి. ప్రస్తుతం 80 శాతానికి పైగా భారతీయ వస్తువులు సగటున 5 శాతం సుంకంతో ఒమన్‌కు ఎగుమతి అవుతున్నాయి. అయితే కొన్ని రకాల మాంసాలు, మద్యం, పొగాకు వంటి ఎంపిక చేసిన ఉత్పత్తులపై సుంకాలు సున్నా నుంచి 100 శాతం వరకు ఉన్నాయి.

**వైవిధ్యమే భారతీయ సంస్కృతికి బలమైన పునాది**

"భారతీయులు ఎక్కడికి వెళ్లినా వైవిధ్యాన్ని గౌరవిస్తారు. ఆ వైవిధ్యమే భారతీయ సంస్కృతికి బలమైన పునాది" అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. గత 11 ఏళ్లలో భారత్ తన ఆర్థిక డిఎన్ఎను మార్చుకుందని అన్నారు. ఈ మార్పు వల్లే ప్రపంచంలోని అత్యంత పోటీతత్వ మార్కెట్లలో ఒకటిగా భారత్ ఎదిగిందన్నారు. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్యాన్ని పెంచేందుకు భారత్ కుదుర్చుకుంటున్న సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందాలు (సిఇపిఎ) భాగస్వామ్య దేశాల్లో కొత్త విశ్వాసాన్ని నింపాయని పేర్కొన్నారు. గురువారం ఒమన్ రాజధాని మస్కట్‌లో నిర్వహించిన భారత్- ఒమన్ బిజినెస్ ఫోరం సదస్సులో ప్రధాని మోడీ మాట్లాడుతూ, "ఈ సదస్సు భారత్-ఒమన్ భాగస్వామ్యానికి కొత్త దిశను, వేగాన్ని అందిస్తుందని విశ్వసిస్తున్నా. ఇరుదేశాల భాగస్వామ్యం కొత్త ఎత్తులను అందుకుంటుందని ఆశిస్తున్నా. గత 11 ఏళ్లలో భారత్ కేవలం విధానాలనే మార్చుకోలేదు. తన ఆర్థిక డిఎన్ఏను కూడా మార్చుకుంది. దివాలా బ్యాంక్ రప్సీ కోడ్(ఐబిసి), జీఎస్టీ వంటి విప్లవాత్మక చొరవల ద్వారా భారత్ వికాసం దిశగా అడుగులు వేసింది. జీఎస్టీ వ్యవస్థ వల్ల యావత్ భారత్‌లోని మార్కెట్ ఏకీకరణ జరిగింది. దివాలా బ్యాంక్ రప్సీ కోడ్ వల్ల సంస్థలకు ఆర్థిక క్రమశిక్షణ పెరిగింది. దీనివల్ల వాటి వ్యాపార కార్యకలాపాల్లో పారదర్శకత మెరుగుపడింది. దీనివల్ల భారత మార్కెట్‌పై పెట్టుబడిదారులకు విశ్వాసం పెరిగింది" అని వివరించారు.

ఒమన్‌లోని ప్రవాస భారతీయులతో మస్కట్ నగరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలోనూ ప్రధాని మోడీ ప్రసంగించారు. దీపావళి పండుగకు యునెస్కో 'సాంస్కృతిక వారసత్వ' ట్యాగ్ లభించడంపై ఆయన హర్షం వెలిబుచ్చారు. ఇప్పుడు భారతీయ దివ్వెలు కేవలం భారతీయుల ఇళ్లనే కాకుండా, యావత్ ప్రపంచానికి వెలుగులను పంచుతాయని మోడీ వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటన గురువారంతో ముగిసింది. ఒమన్‌తో వాణిజ్య ఒప్పందంపై చర్చలు, సంతకాలు అనంతరం ప్రధాని మోడీ భారత్‌కు తిరిగి వచ్చేశారు.

## తన తప్పులను కలెక్టర్లపైకి
# నెట్టేస్తున్న సిఎం చంద్రబాబు
## -మాజీ సిఎం జగన్ విమర్శ



**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు ప్రభుత్వంపై వైఎస్సార్సీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోటి సంతకాల ఉద్యమం చారిత్రక విజయం సాధించిందని, ఇంత పెద్ద సంతకాల ఉద్యమం దేశ చరిత్రలోనే జరగలేదని అన్నారు. ముఖ్యంగా, మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టడం అతిపెద్ద స్కాం అని ఆయన ఆరోపించారు. పార్టీ ముఖ్య నేతలతో గురువారం సమావేశమైన ఆయన మాట్లాడుతూ... "ప్రైవేటుకు కాలేజీలు ఇచ్చి, మళ్లీ రూ.120 కోట్ల ప్రజాధనాన్ని జీతాల కింద ఎలా ఇస్తారు? ఇంతకంటే పెద్ద స్కాం ఉంటుందా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉద్యమంలో భాగంగా కోటి 4 లక్షల 11 వేల 136 మంది సంతకాలు చేశారని, ఇది ఒక చరిత్ర అని పేర్కొన్నారు. ఉద్యమాన్ని విజయవంతం చేసిన గ్రామస్థాయి కార్యకర్త నుంచి ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు. చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోందని స్వయంగా ఆయనే చెప్పుకున్నారని జగన్ వ్యాఖ్యానించారు. కూటమి పాలనలో రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. తమ హయాంలో అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి పథకాలను రద్దు చేశారని ఆరోపించారు. ప్రైవేటీకరణ అంటే దోపిడీ అని, విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని జగన్ స్పష్టం చేశారు. తాము ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి బతికించామని, కానీ నేడు అన్ని వ్యవస్థలు తిరోగమనంలో ఉన్నాయని అన్నారు. చంద్రబాబు తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కలెక్టర్లపైకి నెట్టేస్తున్నారని ఆరోపించారు.

19-12Pg3exHMNWJQEKTR 3 OV_19-12Pg3exHMNWJQEKTR.qxd 18/Dec/25 11:54 PM Page 1



# వల్లభనేని వంశీపై విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్‌లో కొత్తగా మరో కేసు నమోదు



**విజయవాడ, డిసెంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** వైసీపీ నేతగన్నవరం మాజీ ఎమ్మెల్యే, వల్లభనేని వంశీపై విజయవాడలోని మాచవరం పోలీస్ స్టేషన్ లో కొత్తగా మరో కేసు నమోదైంది. గత ఏడాది జులై నెలలో తనపై వంశీ, ఆయన అనుచరులు దాడి చేశారంటూ సునీల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేసినట్లు కీలక సమాచారం. బాధితుడు సునీల్ ఇటీవల పోలీసులను ఆశ్రయించి తనపై జరిగిన దాడి గురించి ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా వల్లభనేని వంశీని ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ, ఆయనతో పాటు మరో ఎనిమిది మంది అనుచరులపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. కాగా, వల్లభనేని వంశీ ఇప్పటికే పలు కేసులను ఎదుర్కొంటున్నారు. గతంలో ఓ టీడీపీ కార్యకర్త కిడ్నాప్, బెదిరింపుల కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 16న అరెస్ట్ అయ్యారు. ఆ తర్వాత ఆయనపై వరుసగా కేసులు నమోదయ్యాయి. మొత్తం 11 కేసుల్లో నిందితుడిగా ఉన్న ఆయన, 140 రోజుల పాటు జైలులో గడిపి బెయిల్ పై విడుదలైన విషయం తెలిసిందే.

## కిడ్నీ రాకెట్ కేసులో డాక్టర్ శాశ్వతీని 24 దాకా అరెస్ట్ చేయొద్దు : హైకోర్టు

**మదనపల్లి క్రైమ్ డిసెంబర్ 18 ప్రభాతవార్త.** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కిడ్నీ రాకెట్ కేసులో ఎనిమిదవ నిందితురాలుగా ఉన్న డాక్టర్ శాశ్వతీని ఈనెల 24 వరకు అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇంటీరిమ్ రిలీఫ్ ఆర్డర్ ను జారీ చేసింది. కిడ్నీ రాకెట్ కేసులో డాక్టర్ శాశ్వతి నిందితురాలుగా పరారీలో ఉంది.

# 'ముస్తాబు' కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో అమలు చేయాలి

## సీఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యాశాఖ రూపొందించిన ముస్తాబు వంటి ఉత్తమ విధానాలను అన్ని జిల్లాల కలెక్టర్ లు అనుసరించాలని సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. అన్ని భూ రికార్డులు స్టోరేజ్ లేదా క్లౌడ్‌లో ఉంచటం ద్వారా అక్రమాలు అరికట్టవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఖర్చుపెట్టే ప్రతిపైసాకు చక్కని ఫలితం ఉండాలని పాలనాయంత్రాంగానికి సూచించారు. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో కలెక్టర్లు అమలు చేస్తున్న కొన్ని విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.సచివాలయంలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సు 2వ రోజూ సీఎం చంద్రబాబు నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. వివిధ జిల్లాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఆయా జిల్లాల కలెక్టర్లతోనే ప్రజెంటేషన్ ఇప్పించారు. 6 జిల్లాల కలెక్టర్లు ప్రదర్శించిన విధానాలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ఆదేశించారు. రొటీన్‌గా కాకుండా ప్రజలకు ఉపయోగపడేలా కలెక్టర్ల కాన్ఫరెన్సులో చర్చ జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వివిధ అంశాలపై అల్లూరి, పార్వతీపురం మన్యం, ఏలూరు, నెల్లూరు, కడప, అనంతపురం జిల్లాల కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాల్లో అత్యుత్తమ విధానాల ద్వారా సేవలందిస్తున్న కలెక్టర్లను సీఎం అభినందించారు.

వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని వినూత్న ఆలో చనలు, కార్య క్ర మాలతో రావాలని పిలుపునిచ్చారు. సాంకేతికత ద్వారా వినూత్న ఆలోచనలతో ప్రజలకు ప్రయోజనం కలిగించాలని దిశానిర్దేశం చేశారు.

# ఆరోగ్య రంగంలో ఎఐ పాత్రను డబ్ల్యూహెచ్‌ఓ ప్రోత్సహిస్తోంది

## - ఎఐ స్ట్రాటజీ నిపుణుడు డాక్టర్ కార్తీక్ అడపా



**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:**ఏఐ వినియోగంలో భారత్ గేమ్ ఛేంజర్‌గా మారాలంటే మరింత శ్రమించాలని, వినూత్న ఆవిష్కరణలను అందుబాటులోకి తేవాలని ,పంజాబ్ రాష్ట్ర పూర్వ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి, డిజిటల్ హెల్త్ కేర్, ఏఐ స్ట్రాటజీ నిపుణుడు డాక్టర్ కార్తీక్ అడపా అన్నారు. ఆరోగ్య రంగంలో ఏఐ పాత్రను డబ్ల్యూహెచ్‌వో ఎలా ప్రోత్సహిస్తోందంన్నారు. విజయవాడలో నిర్వహించిన దక్షి ణ భారతదేశ బహుళ భాగస్వామ్య సమన్వయ ప్రాంతీయ కార్యశాలకు పంజాబ్ రాష్ట్ర పూర్వ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి, డిజిటల్ హెల్త్ కేర్, ఏఐ స్ట్రాటజీ నిపుణుడు డాక్టర్ కార్తీక్ అడపా హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంలో ప్రపంచంలో ప్రస్తుతం భారత్ టాప్10లో ఉందన్నారు. మనం టాప్ 1 2, 3ల్లోకి రావాలంటే చాలా కృషి చేయాలని తెలిపారు. అంతరాలు మొత్తం తొలగకపోయినా ఎక్కువ మందికి ఎదురయ్యే సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఏఐ సొల్యూషన్స్ తయారు చేస్తే సమస్యలు ఎక్కువగా ఎదుర్కొంటున్న పేదలకు న్యాయం జరుగుతుందని అడపా అభిప్రాయం వ్యక్తం చేశారు. సామాన్యులు ఎక్కువగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టమని ప్రభుత్వానికి సూచిస్తున్నట్లు వివరించారు. ఎయిమ్స్‌లో వైద్యం అందించే డాక్టర్ ఏ టూల్స్ వాడుతున్నారో క్షేత్ర స్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తకు కూడా అవే టూల్స్ అందుబాటులోకి తేగలగాలన్నారు. ఎక్కువ మందిని వేధిస్తున్న క్యాన్సర్ లాంటి సమస్యలకు ఏఐ సేవలు అందుబాటులోకి తేవాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. రోగుల డేటా గోప్యతను కాపాడడంలో సవాళ్లను ఎలా ఎదుర్కొంటారంటే? ఏఐ సొల్యూషన్స్‌ను విదేశాల నుంచి భారతదేశానికి రానీయకూడదని, మన దేశంలో అభివృద్ధి చేసినవి అదీ మన రాష్ట్రంలో అభివృద్ధి చేసినవి వాడాలని ఆయన వివరించారు. ఎక్కడికక్కడ సాంకేతికత వినియోగించే ప్రయత్నం చేయాలని కార్తీక్ అడపా సూచించారు. లోకల్ డేటాతో లోకల్ మోడల్స్ రూపొందించాలన్నారు. సమాచారానికి ఎలా భద్రత కల్పించాలి? సైబర్ సెక్యూరిటీ ద్వారా ఎలా రక్షణ కల్పించాలి? అనే అంశాలనూ ఏఐ స్ట్రాటజీ డాక్యుమెంట్‌లో పొందుపరిచినట్లు వివరించారు. ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగం, ఇతర అంశాలపై 300 పేజీల ఏఐ వ్యూహ పత్రాన్ని (ఏఐ స్ట్రాటజీ డాక్యుమెంట్) డబ్ల్యూహెచ్‌వో, భారత ప్రభుత్వం తరఫు నుంచి డబ్ల్యూహెచ్‌వో రూపొందించిందని ఆయన అన్నారు. ఈ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు అందించినట్లు పేర్కొన్నారు. వారిచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా ఈ డాక్యుమెంట్ ఇంకా అభివృద్ధి చేస్తామని ఆయన వివరించారు. ఫౌండేషనల్ డాక్యుమెంట్‌కు పూర్తి స్వరూపం తీసుకొచ్చే కసరత్తు ప్రస్తుతం జరుగుతోందని, ఆ పరిపూర్ణ ఏఐ డాక్యుమెంట్‌ను ఫిబ్రవరి 19న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవిష్కరిస్తారని కార్తీక్ అడపా స్పష్టం చేశారు. ఒక డాక్టర్ వినియోగించే ఏఐ టూల్ సురక్షి తమా? కాదా? అనేది తేల్చేందుకు క్లినికల్ ట్రయల్ ఉంటుందని కార్తీక్ వివరించారు. అలాగే ఏఐ ఆధారిత వైద్యసేవల్లోనూ రోగుల భద్రతకు ప్రాధాన్యం ఉంటుందన్నారు.

# రాజంపేట జిల్లా చేసే వరకు పోరాటం

## - జనసేన నాయకుడు ఎల్లటూరు శ్రీనివాసరాజు

## - నేడు జెఎసి ఆధ్వర్యంలో ప్రజాగర్జనకు పిలుపు

**కడప, డిసెంబర్ 18, ప్రభాతవార్త** రాజంపేటను జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదని రాజంపేట జనసేన పార్లమెంట్ సమన్వయకర్త ఎల్లటూరు శ్రినవాసరాజు పేర్కొన్నారు. రాజంపేటను జిల్లాగా ఏర్పాటు చేయాలని జెఎసి ఆధ్వర్యంలో నేడు ప్రజాగర్జనకు పిలుపునిచ్చారు. శుక్రవారం రాజంపేట పట్టణంలో వ్యాపార దుకాణాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు, వివిధ ప్రజా సంఘాలు, కులసంఘాలతోపాటు నేడు జరగబోయే ప్రజాగర్జనకు మద్దతు ఇవ్వడం జరిగిందని, భారీ ఎత్తున రాజంపేట పాత బస్టాండులో ప్రజాగర్జనను నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసరాజు తెలిపారు. ఈ ప్రజాగర్జనకు రాజంపేట నియోజకవర్గంలోని మండలాలతో పాటు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మండలాల నాయకులతోపాటు కూటమి నాయకులు, ప్రజలు భారీ ఎత్తున తరలిరానున్నారు. పాతబస్టాండు కూడలిలో భారీ ఎత్తున ర్యాలీ చేపడుతున్నట్లు జెఎసి నాయకులు తెలిపారు. రెండు నియోజకవర్గాలలోని ప్రజలు రాజంపేటను జిల్లా చేయాలని డిమాండు చేస్తూ నేడు భారీ ఎత్తున ప్రజలు చేపడుతున్నట్లు, అన్ని మౌలిక వసతులు కలిగిన రాజంపేటను జిల్లా చేయాలని కోరనున్నారు.

# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం అవాస్తవం

## - కృష్ణా2 ట్రిబ్యునల్ ఎదుట ఎపి వాదనలు వినిపించిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి :** కృష్ణా జలాల కేటాయింపుల్లో తెలంగాణకు చారిత్రక అన్యాయం జరిగిందన్నది అబద్ధమని కృష్ణా ట్రిబ్యునల్ ఎదుట ఏపీ వాదనలు వినిపించింది. నీటి కేటాయింపులకు నిర్దిష్ట విధానాలు ఉన్నాయని ఏపీ తరఫున న్యాయవాది జయదీప్ గుప్తా వాదించారు. .రాజకీయ కారణాలతో నీళ్లు కేటాయిస్తే జలయుద్ధాలు జరుగుతాయని స్పష్టం చేసారు. ఎస్ఎల్‌బీసీ పూర్తికానందుకే ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మించారని స్పష్టం చేశారు. నీటి కేటాయింపులపై దిల్లీలో బ్రిజేష్ ట్రైబ్యునల్ ఛైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామమోహన్‌రెడ్డి, జస్టిస్ తాలపత్రల ఎదుట ఏపీ వాదనలు వినిపించింది. గతంలో తెలంగాణ వినిపించిన వాదనలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ అవి ఏరకంగా సహేతుకం కాదో వివరిస్తూ ఏపీ తరపున సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా వాదించారు. రాజకీయ ఉద్దేశాలతో రాష్ట్రాల విభజన జరిగినప్పుడు అదే ప్రాతిపదికన నీటి కేటాయింపులు చేస్తే నీటి యుద్ధాలు వస్తాయని తెలిపారు. అంతర్రాష్ట్ర నదుల్లో రాజకీయ కారణాలతో నీళ్లివ్వడం సాధ్యం కాదని ఏ రాష్ట్రానికి కేటాయించాలన్నా నదీజల వివాద చట్టాలు, ట్రైబ్యునల్ కేటాయింపులు, అందుకు తగ్గ సూత్రాలు, అప్పటికే ఉన్న వినియోగం వంటి అంశాలు కీలకమవుతాయనన్నారు కృష్ణా నీటి కేటాయింపులకు సంబంధించి తెలంగాణ వాదన అర్థరహితమన్నారు. ఉమ్మడి ఏపీలో పదేళ్ల కాలంలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పూర్తికాలేదని ఆ తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 ఏళ్లయినా ఆ ప్రాజెక్టును పూర్తి చేసుకోలేకపోయారని వివరించారు. అందుకు సాంకేతిక కారణాలున్నాయే తప్ప ఆ రాష్ట్రానికి అన్యాయం చేయడమన్న ఉద్దేశం లేదన్నారు. ఎస్ ఎల్ బీసీ పూర్తి చేయనందువల్లే ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల ఏర్పాటు చేసి అవే ప్రయోజనాలు అందించారని ఇందులో అన్యాయం ఎక్కడ జరిగిందని ప్రశ్నించారు. తెలంగాణలో 6.60 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలని భావించారు. ప్రారంభంలో 6.02 లక్షల ఎకరాలకే నీళ్లు అందినా, ఆ తర్వాత కాలంలో వైరా ఆయకట్టు, ఇతర అనధికారిక ఆయకట్టు క్రమబద్ధీకరణ ద్వారా మొత్తం నీరు అందుతోంది.

సాగర్ ఎడమ కాలువ కింద తెలంగాణలో ఆయకట్టు తగ్గిందన్న వాదన తప్పని వాదనలు వినిపించారు. ఒక పరీవాహక ప్రాంతం నుంచి మరో పరీవాహక ప్రాంతానికి నీళ్లు తీసుకువెళ్లడానికి వీల్లేదు అని తెలంగాణ వాదించింది. కృష్ణా నుంచి పెన్నాకు నీళ్లు తీసుకు వెళ్లేందుకు వీల్లేదని పేర్కొంది. అదే తెలంగాణ గోదావరి నుంచి పెన్నాకు నీళ్లు తీసుకువెళ్లండి అని చెబుతోందని అని అన్నారు. ఇదేం తీరు గోదావరి నుంచి పెన్నాకు తీసుకువెళ్లండి అని చెబుతూనే పోలవరం బనకచర్ల, పోలవరంనల్లమలసాగర్ అనుసంధానానికి అనుమతించ వద్దంటూ సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేస్తోందని పేర్కొన్నారు.

# జీవితాలను అంధకారంలోకి నెట్టిన 'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ '

## - విసన్న పేటలో అధిక వడ్డీల పేరిట పెట్టుబడులు సేకరించి పరారైన మహిళ

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట కేంద్రంగా సాగిన 'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ గుట్టురట్టయింది. ఈ వ్యవహారంలో కొందరు పోలీసుల అధికారుల పాత్రపైన అనుమానాలున్నాయి. అధిక వడ్డీలు ఇస్తామని ఆశచూపి, అందినకాడికి దండుకుని చడీచప్పుడు కాకుండా చెక్ చేసారు. డిపాజిటర్ల ఒత్తిడి తట్టుకోలేక సంస్థ సీఈవో శివాని రాత్రికి రాత్రే పరారయ్యారు. ఆమె ప్రస్తుతం హైదరాబాద్‌లో ఆశ్రయం పొందినట్లు సమాచారం. ఈ సంస్థ ఎంత మేర వసూళ్లు చేసిందన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు దాదాపు 1,200 మంది నుంచి ఈ సంస్థ డిపాజిట్లు సేకరించింది. ఇందులో ఎంత మందికి తిరిగి చెల్లించారు? ఇంకా ఎంత బాకీ ఉంది? అనే లెక్కలు తీస్తున్నారు. సంస్థలో పనిచేసిన కొందరు ఉద్యోగులను స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. వారి నుంచి ప్రాథమికంగా కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది. విస్సన్నపేటలోని లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి మూసివేసిన యజమానులపై స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన బాధితుడు అట్టదేవర రాజేశ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తరువాత వాస్తవాలు ఒక్కొక్కటిగా బయటకు వచ్చాయి.. ఆ సంస్థ నిర్వాహకులైన దుర్గాప్రసాద్, శివాని దంపతులకు రాజేశ్ రూ.5,00,000లు పెట్టుబడి నిమిత్తం ఇచ్చారని దానికి సంబంధించి లాభాలు ఇవ్వకుండా ఉండటంతో రాజేశ్ పోలీసులను ఆశ్రయించారని తెలిపారు. మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు. విస్సన్నపేట పోలీస్ స్టేషన్‌కు బాధితులు పోటెత్తుతున్నారు. కేవలం విస్సన్నపేట నుంచే కాకుండా విజయవాడ, ఏలూరు,

నంద్యాల వంటి దూర ప్రాంతాల నుంచి కూడా బాధితులు తరలివస్తున్నారు. బుధవారం కూడా పలువురు బాధితులు స్టేషన్‌కు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 20 మందికి పైగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు చేస్తే కేసులు పెడతాం: మరోవైపు ఈ కేసులో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది.

# స్పోర్ట్స్ మీట్‌లో పూర్తయిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

## ఉత్కంఠ భరితంగా చదరంగం పోటీలు: క్వార్టర్ ఫైనల్స్‌కు టెన్నిస్



క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న టెన్నిస్ పోటీలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 18 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో ఈ నెల 14నుంచి జరుగుతున్న స్పోర్ట్ మీట్‌లో గురువారం సాయంత్రం అందిన సమాచారం మేరకు టెన్నిస్ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకుంది. కాగా వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పూర్తి కాగా చదరంగం పోటీలు ఉత్కంఠంగా సాగుతున్నాయి. వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పలు ఐఐటి విద్యార్థులు పోటీలు పడ్డారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పూర్తి అయ్యాయి. ఈ నెల 21న ఫైనల్ పోటీలు నిర్వహించుటకు నిర్వాహాకులు సన్నాహాలు చేస్తున్నారు. ఉత్కంఠ భరితంగా జరుగుతున్న పోటీల్లో చదరంగం పోటీల్లో ఎవరు గెలుపొందుతారన్నది ప్రశ్నార్థకంగా మారింది. అయితే వెయిట్ లిఫ్టింగ్‌లో 71,79 + 79కిలోల పోటీలకు సంబంధించి నిర్వాహకులు ప్రకటించారు. డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ ఈ పోటీలకు హాజరైన క్రీడాకారులకు సదుపాయాల కల్పనలో ఎంతో చొరవ చూపుతున్నారు. అలాగే క్రీడాకారులకు బస సదుపాయాల కల్పనలో రాజీ లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. పూర్తి అయిన వెయిట్ లిఫ్టింగ్: నాలుగు రోజుల పాటు నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులుగా రూర్కెలకు చెందిన అభిషేక్ కుమార్ కాన్పుర్‌కు చెందిన ధారువ్‌షెట్టి రూర్కెలాకు చెందిన దాస్ అనుప్ కుమార్, నౌలాక్‌లు ఉత్తమ వెయిట్ లిఫ్టర్‌గా ఎంపికయ్యారు. కాగా 71కిలోల్లో రూర్కెలకు చెందిన దాస్ అనుప్ బిహెచ్‌యుకు చెందిన పరమేష్ రాణా, ముంబాయికు చెందిన అనిష్‌కుమార్ సాను రోపార్‌కు చెందిన సాహిల్ భరద్వాజ మెన్స్ పోటీలు 79కిలోల పోటీల్లో కాన్పుర్‌కు ధరూవ్ షెట్టి, ముంబాయికి చెందిన ప్రతీక్ కుమార్ బిహెచ్‌యుకు చెందిన అనురాగ్ సింగ్ రూర్కెలాకు చెందిన వీరు సింగ్ మెన్స్ +79 కిలోల పోటీల్లో రూర్కెలకు చెందినఅమన్‌కుమార్‌జి, రోపార్‌కు చెందిన కార్తీకేయ్‌సాహు, నపేంద్ర సోలంకి గాంధీనగర్‌కు చెందిన అమర్‌తయ్యలు ఎంపిక చేసారు. చదరంగం పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతుండగా టెన్నిస్ పోటీలు క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకుంది.

# అశ్రునయనాల మధ్య సినీ దర్శకుడు కిరణ్‌కుమార్ అంత్యక్రియలు

## - ఇంద్రావతికి తరలివచ్చిన డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, నటులు



సినీ దర్శకుడు కిరణ్‌కుమార్ (ఫైల్)

**ఉరవకొండ, డిసెంబరు 18 ప్రభాతవార్త** తెలుగు సినిమా దర్శకుడు కిరణ్‌కుమార్ (కేకే) అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన ఉరవకొండ మండలంలోని ఇంద్రావతి గ్రామంలో గురువారం బంధుమిత్రులు, తోటి సినీ కళాకారుల అశ్రునయనాల మధ్య జరిగాయి. దర్శకుడు కిరణ్‌కుమార్ బుధవారం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన భౌతిక కాయాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. కిరణ్‌కుమార్ తండ్రి డాక్టర్ శ్రీరాములు ఉరవకొండ ప్రాంతంలో అందరికీ సుపరిచితులు. ఆయనకు ముగ్గురు కుమారులు సంతానంకాగా రెండవ సంతానమైన కిరణ్‌కుమార్ అవివాహితుడని తెలిసింది. కిరణ్‌కుమార్ ప్రముఖ హీరో అక్కినేని నాగార్జున నటించిన 'కేడి' సినిమాకు దర్శకత్వం వహించగా ఆ సినిమా 2010లో విడుదలైంది. నాగార్జున హీరోగా నటించిన 'కింగ్' సినిమాకు సైతం ఆయన అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారని సమాచారం. ప్రస్తుతం ఆయన 'కేజేక్యూ' కింగ్..జాకీ..క్వీన్ సినిమాకు దర్శకత్వం వహించగా సినిమా షూటింగ్ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో ఆయన హఠాన్మరణం టాలీవుడ్‌లో విషాదాన్ని నింపింది. కిరణ్‌కుమార్ పలు టీవీ సీరియల్స్‌కు కూడా దర్శకత్వం వహించి మంచి దర్శకుడని పేరు తెచ్చుకున్నారని సినీ వర్గాలు తెలిపాయి. తోటి కళాకారుడికి కడసారి వీడ్కోలు పలకడానికిగాను సినీ హీరో నాని, అర్జున్‌రెడ్డి సినిమా దర్శకుడు సందీప్, హీరో, యాంకర్ శశికుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ మహేందర్ ఇతర కళాకారులు ఇంద్రావతికు తరలివచ్చి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# తిరుమల సమాచారం

## 23న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### 22న విఐపి బ్రేక్ సిఫార్సులు రద్దు



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగవైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి చేపట్టే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం 23వతేదీ మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమం చేపట్టడం సంప్రదాయం. ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేస్తారు. ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడుగుతారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంద ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేస్తారు. 23న ఆలయంలో జరగాల్సి న అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఏడాదిలో వైకుంఠ ఏకాదశి,ఉగాది ఆస్థానం, వార్షిక బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం ముందువచ్చే మంగళవారాల్లో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ. 22వతేదీ విఐపి బ్రేక్ సిఫార్సు లేఖలు రద్దుచేశారు.

## 'ఆధార్'తోనే శ్రీవారి సేవలు !

### - మధ్యవర్తులు, దళారుల నియంత్రణకు చర్యలు

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి కల్పిస్తున్న దర్శనం, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టిటిడి కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా భక్తులకు ఆఫ్‌లైన్(కౌంటర్‌సేవలు), ఆన్‌లైన్ (వెబ్‌పోర్టల్)రెండింటిల అందించే సేవలు అనేకమంది వ్యక్తులు భక్తులను మోసంచేసి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేస్తున్నారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా టిటిడి అందిస్తున్న సేవలలో పారదర్శకతను పెంచేందుకు అధికారులు ఆధార్ ఆధారంగా సేవలందించేందుకు చూడాల్సి ఉంది. ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టిటిడి చర్యలు చేపట్టింది. బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్‌నంబర్లు, మెయిల్ ఐడి ప్రూఫ్‌లు రద్దుచేశారు. ఫేక్ మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడిలు ,ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి ఇప్పటికే బుక్‌చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతింపబడవని తెలిపారు. నిజమైన భక్తులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టిటిడి కార్యాచరణ రూపొందించింది, సరైన ధృవీకరణ కోసం ఆదార్‌సేవలను ఉపయోగించేలా టిటిడి చర్యలు తీసుకుంటోంది.

## 29నుండి కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 29వతేదీ నుండి 2026 జనవరి 2వతేదీ వరకు కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఐదురోజులపాటు జరిగే ఈ తెప్పోత్సవాల్లో మొదటిరోజు డిసెంబర్ 29వతేదీ వినాయక స్వామి, చంద్రశేఖర్‌స్వామి పుష్కరిణిలో తొమ్మిదిచుట్లు విహరిస్తారు. రెండవరోజు 30న వళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి తొమ్మిదిచుట్లు, 31న సోమస్కంధస్వామి తొమ్మిదిచుట్లు, జనవరి 1వతేదీ కామాక్షిఅమ్మవారు , 2న చండికేశ్వరస్వామి, చంద్రశేఖరస్వామి తెప్పలపై తొమ్మిదిచుట్లు విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఇందుకు కపిలేశ్వరస్వామి ఆలయంలోని పుష్కరిణిని ముస్తాబుచేస్తున్నారు.

## 21న తిరుమలలో పల్స్‌పోలియో చుక్కలు



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** దేశంనుండి పోలియో మహ్మరిని శాశ్వతంగా తరిమి కొట్టేందుకు ఈ ఏడాది చివరగా 21వ తేదీ ఆదివారం పల్స్‌పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపడుతున్నారు. పుణ్యక్షేత్రం తిరుమలలో యాత్రికులకు చెందిన 0-5ఏళ్ళలోపు చిన్నారులకు పోలియోచుక్కలు వేయించేందుకు టిటిడి వైద్యఆరోగ్యవిభాగం చర్యలు చేపడుతోంది. తిరుమల ఆలయం ముందుభాగంతోబాటు పరిసరాల్లో, సిఆర్ఒ, జిఎన్‌సి టోల్‌గేట్, వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, కల్యాణకట్ట,మేదరమిట్ట,పాపవినాశనం, సుపథం ,ఆలయం లోపల ఇలా ఆరోజు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయించనున్నారు.

## ప్రజలందరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలి: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి ఆలయంలో భక్తులందరికీ టిటిడి అదికారులు చక్కటి దర్శనం చేయిస్తున్నారని, కూటమిప్రభుత్వంలో భక్తులు సంతృప్తిగా శ్రీవారిని దర్శించుకుంటున్నారని ప్రముఖులు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు. అందరూ సంతోషంగా ఉండాలని తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్రమంత్రి పి,నారాయణ, ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు, సినీ దర్శకుడు ఏఎం రత్నం ,నిర్మాత దిల్‌రాజు, నటుడు రవితేజ అనుచరులు. కుటుంబంతో కలసి వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎన్‌టిఆర్ జిల్లాలో పల్స్‌పోలియో విజయవంతానికి కృషి : వైద్య ఆరోగ్య అధికారి సుహాసిని

**విజయవాడ (గన్నవరం), డిసెంబర్ 18, ప్రభాతవార్త :** ఈనెల 21వతేదీ నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎన్‌టిఆర్‌జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సుహాసిని సిబ్బందికి పిలుపునిచ్చారు. పల్స్ పోలియో ఏర్పాట్లపై గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విజయవాడలోని పిహెచ్‌సిల వైద్యులు, సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌యంలు, బూత్ వాలంటీర్లకు శిక్షణా సదస్సు నిర్వహించారు.

ఈసందర్బంగా సుహాసిని మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి 5ఏళ్ళలోపు పిల్లలందరికీ అదనపు రెండు చుక్కలు పోలియో డోస్ వేయించాలని సూచించారు. తీవ్రమైన జలుబు, దగ్గు, జ్వరం ఉన్న చిన్నారులకు వైద్యుల సూచనల మేరకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 966 పోలియో బూత్‌ల పరిధిలో మొత్తం 2,48,900 మంది చిన్నారులకు పోలియో డోస్‌లు వేయాలని లక్ష్యంగా నిర్ధేశించినట్లు సుహాసిని వివరించారు.


వార్త

విద్యలేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్దఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించేవాడు మూర్ఖుడు.

-లావోసు

# పేరుమారిన 'గ్రామీణ ఉపాధి'

ఇప్పుడు గ్రామీణ ఉపాధి పథకం పేరు మారింది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫుడ్ రోజ్‌గార్ అండ్ అజీవకా మిషన్ గ్రామీణ్ (విబిజి రామ్ జి)గా గురువారం లోక్‌సభలో విపక్షాల నిరసనల హోరు మధ్య బిల్లుకు ఆమోదం లభించింది. పేరొక్కటే మార్చుకుంటే ప్రభుత్వాలు మారినప్పుడల్లా పథకాల పేర్లు మార్చడం మామూలేగా అని సరిపెట్టుకునే వీలుంది. కానీ ఆపథకంలోని విధివిధానాలు మారిపోనుండటమే ప్రస్తావించుకోవాల్సి ఉంది. ఎంతో మంది గ్రామీణ పేదలు ఉపాధి కూలీలుగా తమ జీవన విధానాన్ని విజయవంతంగా మార్పు చేసుకోగలిగారు. అంటే కొంతలో కొంత వద్దికగా ఐదువేళ్లూ వారి కుటుంబానికి నోట్లోకి చేరాయి. చాలా మంది పొలం పనులకు వెళ్లేవారు కూడా ఉపాధి కూలీకి వెళ్లి పొట్టపోసుకున్నారు. ఉపాధి కల్పన పథకం కొన్ని చిన్న చిన్న అంశాల్లో కాస్త వెసులుబాటు ఉన్నా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయనే అంచనాఉంది. గత 20ఏళ్లలోనూ గ్రామీణ మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన మార్పులను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు, అంచనాల మేరకు నిధుల కేటాయింపు వేగంగా జరిగి గ్రామాల అభివృద్ధి బాగా జరిగిందన్న అభిప్రాయం సర్వత్ర వ్యక్తమైంది. కొత్తగామహాత్మా గాంధీ పేరు స్థానే 'వీబి– జీరామ్‌జీ' పేరిట మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త విధి విధానాలు రూపొందించింది. అవన్నీ గతంకన్నా భిన్నంగా ఉండడంతోనే అసలు చిక్కొచ్చిపడింది. ఉపాధి దినాలను 100నుంచి 125కి పెంచడం బాగానే ఉంది. కానీ మిగిలిన షరతులన్నీ ఏమాత్రం మెరుగైన ఉపాధి కల్పించే స్థాయిలో లేవు. గతంలో మొత్తమంతా కేంద్రమే భరించేది. ఇప్పుడైతే రాష్ట్రాల వారీకొంత మేరకు కేంద్రం నిధులు సమకూరుస్తుంది. ఆ నిధులున్నంతవరకే ఎలాంటి ఉపాధి పనులైనా జరిపించుకోవచ్చు. రాష్ట్రాలకు నిధుల కేటాయింపు మేరకే పనులు జరిపించుకోవాలి. తప్పితే అంతకన్నా నిధులు ఎక్కువ అవసరమైతే ఆ సొమ్మును రాష్ట్ర ఖజానా నుంచే ఖర్చు పెట్టుకోవాల్సి ఉంటుంది. ఇవన్నీ పంచాయతీ అవసరాలకేఖర్చు చేయాలి. ఏమాత్రం తేడా ఉన్నా నిధులు ఆగిపోతాయి. వ్యవసాయ సీజన్‌లో 'ఉపాధి హామీ'కి హాలిడే ప్రకటించాలన్న నిబంధన కొత్తగా చేర్చాయి. గతంలో ఇలాంటి హామీలేనందున వ్యవసాయ కూలీలు ఎవరూఅందుబాటులో ఉండేవారు కాదు. కొత్త విధానాన్ని బట్టి వ్యవసాయ కూలి పనులకు అవసరమైనంత మేరకు కూలీలు దొరకుతారు. ఇదొక్కటే మంచి మార్పు. గతంలో వ్యవసాయ కూలీలు దొరక్క కొత్తగా వచ్చేవారికి కూలిరేట్లు పెంచి తీసుకోవడంలో రైతులకు ఎక్కువ సాగు ఖర్చయ్యేది. అంతేకాదు కూలీలు దొరకని సందర్భంలో యాంత్రీక వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించారు. అంతకు ముందు ఈ ఉపాధి పథకం ఉనికిలోలేని సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోకి యాంత్రాలొస్తేనే పేదలు ఉద్యమించేవారు. కొన్ని అధికార గణాంకాలుతీసుకుంటే పేదరికం తగ్గిందన్నమాటకు ప్రత్యామ్నాయంగా గ్రామీణ ఉపాధి పథకాన్నే గుర్తుచేసుకోవాల్సి వస్తుంది. అలాంటిది ఆ పథకానికి తూట్లు పొడవడానికి ఏ విపక్ష నాయకుడు కానీ రైతులు కానీ అంగీకరించరు. సర్పంచ్‌లనడిగినాఇదే చెబుతారు. కానీ కేంద్ర పాలకులు రూపురేఖావిలాసాలతో సహా 'నరేగా'ను మార్చాల్సిందేననే ధోరణి వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకంలో అమలు క్రమంలో బయటపడిన డొల్లతనం కానీ, లోపాలు కానీ లేవని అనుకోలేం. అలా అని ఉపాధిపథకానికి 90శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలే సమకూర్చుకోవాలని ప్రతిపాదించడమంటే ఒక కాలు విరగ్గొట్టడమే అవుతుంది. నిధులుంటే సరే సరి. లేకుంటే ఆ పథకమూ, పథకం వల్ల కలిగే ప్రయోజనాల పరిస్థితి కుంటినడకే! తాజాగా ఉపాధి హామీ పథకం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆ జీవికా మిషన్–గ్రామీణ్ (వి.బి జీరామ్‌జీ)గా మారుతుంది. ఈ పథకానికి మంగళం పాడేందుకే పేరు మార్పు పథక విధివిధానాల మార్పు అని అధికార పక్షం అంటుందని కాంగ్రెస్‌తదితర విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. పేదల సంక్షేమం, ఉపాధి పెంపు కోసమే బిల్లును తాజాగా ప్రవేశపెట్టినట్లుప్రభుత్వం చెబుతోంది. అధికార పక్షం చేసే అంశాలపై తనదైన శైలిలో కొన్నిటిని ప్రశంసిస్తూ, కొన్నిటికి ఆమోదముద్ర వేస్తూ వచ్చిన కాంగ్రెస్, ఎంపీ శశిథరూర్ మాత్రం ఆ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడం, పథకానికిదాదాపు స్వస్తి చెప్పే ఆలోచనతో చేస్తున్న మార్పులని వ్యతిరేకించారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత, వలసల తగ్గింపు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి సాధన అనే మూలసూత్రాలతో అమలవుతున్న 'ఉపాధి'ని ఏకమొత్తంగా మార్పు చేయడం తగదని కాంగ్రెస్ ఎంపీలు ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని కోరారు. కొత్తబిల్లు ప్రకారం కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు 60:40 దామాషాలో ఖర్చులుభరించుకోవాలి. ఉత్తరాఖండ్ హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌తో సహా ఈశాన్య, హిమాలయన్ రాష్ట్రాలు మాత్రం 10 శాతం నిధులు సమకూర్చుకోవాలి. ఈపథకం అమలు పర్యవేక్షణ కేంద్ర గ్రామీణ ఉపాధి హామీ కౌన్సిల్, రాష్ట్ర గ్రామీణ ఉపాధి హామీ కౌన్సిల్‌లు పర్యవేక్షిస్తాయి. సాగు సీజన్‌లలో పరిస్థితులను బట్టి వాటిని రాష్ట్ర ప్రభుత్వాలే తాత్కాలికంగా నిలిపివేసుకోవచ్చు. మహిళలు, వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక కూలీ రేట్లు ప్రభుత్వమే ప్రతిపాదిస్తోంది. దరఖాస్తు చేసుకున్న 15 రోజులోపల ఉపాధిని కల్పించలేని పరిస్థి తులలో వారికి రోజువారీ నిరుద్యోగభృతిని చెల్లించాల్సి ఉంటుంది. ఇలా కొన్ని కొత్త విధానాలను, అవకాశాలను వెలుసుబాటు చూపింది. ఏమయితేనేం కేంద్రం నిర్దేశించిన ప్రాధాన్యతలు ఈ పథకం స్వరూపం మారిపోయే అవకాశం ఉంటుందని పలువురు చేస్తున్న విమర్శల గూర్చి కేంద్రం పునరాలోచన చేయాల్సి ఉంటుంది.



మన మంచి గుణాలను మనం మరచిపోవచ్చు. కాని దేవుడు మాత్రం మరవడు.

షేక్స్పియర్



అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

శ్రీరమణ మహర్షి

# ఆర్థిక సమానత్వంతోనే సామాజికాభివృద్ధి

**అసమానతలను పట్టించుకోని అభివృద్ధి చివరకు ప్రజాస్వా మ్యానికే ప్రమాదం. ఇది కేవలం ఆర్థిక నివేదిక కాదు, ఇది పాలకులకు ఒక హెచ్చరిక లాంటిది, ప్రజలకు ఒక అద్దం లాంటిది, రాజ్యాంగానికి ఒక స్మరణ లాంటిది. భారతదేశం ఈ హెచ్చరికను గమనిస్తే సమా నత్వం ఉన్న దేశంగా మారే అవకాశం ఉంది. అంబేద్కర్ హెచ్చరికలు నేటికీ నిజమవుతు న్నాయి. అసమానతలపై పోరాటం లేకుండా భారత ప్రజా స్వామ్యం నిలబడదని, భారతదేశం ఒకసమానత్వప్రయోగం. ఆ ప్రయోగం విజయం సాధించాలంటే రాజకీయ పార్టీలు రాజ్యాంగానికి విధేయులవ్వాలి, ప్రజలు సమానత్వానికికాప లాదారులవ్వాలని వక్కాణించారు. అసమానతలను పట్టించు కోని అభివృద్ధిచివరకు ప్రజాస్వామ్యానికే ప్రమాదం, అందుకే రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ప్రభుత్వం, వ్యవస్థలు చేసే తప్పులను ప్రజలే పోరాటాల రూపంలో ఎత్తిచూపిస్తూ అన్నింటిలోనూ సమానత్వాన్ని సాధించుకోవాలి.**

డా. ఎ . భాగ్యరాజ్

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా గుర్తింపు పొందిన దేశం. కానీ అదే సమయంలో ప్రపంచంలో అత్యధిక ఆర్థిక, సామాజిక, లింగ, ప్రాంతీయ అసమానతలు ఉన్న దేశాలలో ఒకటిగా కూడామారుతోంది. ప్రపంచం అభివృద్ధి, వృద్ధి రేటు, జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) అనే పదాలతో మత్తెక్కిపోతున్న ఈ కాలంలో, ఈ ప్రశ్నకు నిర్దాక్షిణ్యమైన సమాధానం చెప్పే రీతిలో ఉన్నదే ప్రపంచ అసమానతల నివేదిక (వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్). అభివృద్ధి అనే పదం గణాంకాల్లో మెరుస్తున్నా, ఆ అభివృద్ధి ఫలాలు సమానంగా ప్రజలందరికీ అందుతున్నాయా? అభివృద్ధి ఫలాలు ఎవరి చేతుల్లోకి వెళ్తున్నాయి? అనే ప్రశ్న మరింత కీలకంగా మారింది. ఈ రోజు భారత సమాజం ముందు నిలిచిన కఠిన సత్యం. వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్ తాజా నివేదిక, గత కొన్నేళ్ల గణాంకాలు ఒక స్పష్టమైన సంకేతం ఇస్తున్నాయి. ప్రపంచ సంపద పెరుగుతోంది, కానీ సమానత్వం తగ్గుతోంది. ఈ ప్రపంచ ధోరణిలో భారతదేశం ఒక ప్రధాన ఉదాహరణగా నిలుస్తోంది. వేగవంతమైన ఆర్థిక వృద్ధి, డిజిటలైజేషన్, మౌలిక సదుపాయాలనిర్మాణం ఇవన్నీ ఒకవైపు కనిపిస్తే, మరోవైపు పెరుగుతున్న అసమానతలు భారత ప్రజాస్వామ్యానికి సవాలుగా మారుతున్నాయి. అసమానతలు సంఖ్యల సమస్య కాదు, సమాజ నిర్మాణ సమస్య. అసమానత అనగానే చాలామంది దానిని పేద, ధనిక మధ్య తేడాగా మాత్రమే చూస్తారు. కానీ ప్రపంచ అసమానతల నివేదిక (వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్) చెబుతున్నది వేరే విషయం. అసమానతలంటే ఆదాయంలో తేడా, సంపదలో కేంద్రీకరణ, అవకాశాలలో లోపం, విద్య, ఆరోగ్యం, ఉపాధిలో అసమాన పంపిణీ, కుల, లింగ, ప్రాంతీయ వివక్షలు. ఇవన్నీ కలిసినప్పుడు ఒక దేశం నిజంగా అభివృద్ధి చెందిందా లేదా అన్నది తెలుస్తుంది. భారతదేశం స్వాతంత్రం పొందిన తరువాత ప్రజలందరికి ఒక గొప్ప హామీ ఇచ్చింది. ఆ హామీ పేరు సమానత్వం. కులం, మతం, లింగం, ఆర్థిక స్థితి ఆధారంగా ఎవ్వరూ వెనుకబడకూడదు అన్నది డా. బి.ఆర్. అంబేద్కర్ దృష్టిలో అసమానత ఒక ఆర్థిక సమస్య కాదు. ఆయన అసమానతను కేవలం ఆదాయం లేదా పేదరిక సమస్యగా చూడలేదు. ఆయనదృష్టిలో అసమానత అనేది సామాజిక నిర్మాణం, కుల వ్యవస్థ ఫలితం, ఆర్థిక దోపిడీకి పునాది, రాజకీయ ప్రజాస్వామ్యానికి ప్రధాన అడ్డంకి అని స్పష్టంగా చెప్పారు. సామాజిక సమానత్వం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం నిలబడదు అని స్పష్టంగా చెప్పారు. అంటే రాజకీయంగా సమానత్వం, సామాజికంగా అసమానత ఈ విరుద్ధత కొనసాగితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన హెచ్చరించారు. నేడు అదే జరుగుతోంది. డా.బి.ఆర్. అంబేద్కర్ దృష్టిలో సమానత్వంభారత రాజ్యాంగం ఆర్టికల్ 14 ( సమానత్వం), ఆర్టికల్ 15 (వివక్ష నిషేధం), ఆర్టికల్ 17 (అంటరానితనం రద్దు) చేసింది. కానీ వాస్తవంలో కుల వివక్ష కొనసాగుతోంది, ఆర్థిక అసమానత పెరుగుతోంది, అవకాశాలు సమానంగా లేవు అంబేద్కర్ భయపడిన పరిస్థితి ఇదే. ఆర్థిక అసమానతలపై అంబేద్కర్ ఆలోచన ఒక అపోహని తీవ్రంగా ఖండించారు. ముందు ఆర్థిక సమానత్వం వస్తే, సామాజిక సమానత్వం వస్తుంది అన్న వాదనను ముందుచారు. కానీఆయన చెప్పింది సామాజిక అసమానత ఉన్నంత కాలం, ఆర్థిక సమానత్వం అసాధ్యం. భూమి, వనరులు, పరిశ్రమలు కొద్దిమంది చేతుల్లో ఉంటే, పేద వర్గాలు ఎప్పటికీ విముక్తి పొందలేరని ఆయనవెల్లడించారు. అంబేద్కర్ రాజకీయ పార్టీలను ప్రజాస్వామ్యానికి అవసరమైన సాధనంగా చూశారు. కానీ ఆయన ఒక విషయాన్ని



స్పష్టంగా చెప్పారు. నేడు రాజకీయ పార్టీలు అధికార సాధనకే పరిమితమవుతున్నాయి కానీ, కులం, మతం, భావోద్వేగాల మీద రాజకీయాలు చేస్తున్నాయి. అసమానతలమూలాలపై మాట్లాడటం లేదు. ఇది అంబేద్కర్ ఆశించినరాజకీయ సంస్కృతి కాదు. భారతదేశంలోని అసమానతల మూలం కుల వ్యవస్థ. కులం జన్మతో నిర్ణయించబడుతుంది, వృత్తి జన్మతోనే బంధించబడుతుంది. గౌరవం కూడా కులంతోనే కొలవబడుతుంది. ఇది ఆర్థిక అసమానతకు మాత్రమేకాదు, మనుషుల మధ్య మానవత్వం లేని విభజనకు కారణమవుతుంది. అంబేద్కర్ కుల వ్యవస్థను ఒకరు పైగా, మరొకరు కిందగా ఉండే వ్యవస్థ అని వెలిబుచ్చారు. ప్రపంచంలో, భారతదేశంలోని అత్యంత ధనిక ఒక శాతం వర్గం అపూర్వమైన సంపదను సొంతం చేసుకుంటోంది, మధ్యతరగతి వర్గం క్రమంగా క్షీణిస్తోంది. కోవిడ్ అనంతరం పేదరికం తగ్గినట్టు కనిపించినా, అసమానత మరింత పెరిగింది. ప్రభుత్వాలు పన్ను విధానాల ద్వారా సంపదను పునర్విభజించడంలో విఫలమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో భారతదేశం ఎమర్జింగ్ ఎకానమీగా ప్రశంసలు పొందుతున్నప్పటికీ, అసమానతల విషయంలో ప్రపంచంలోనే ముందంజలో ఉన్న దేశాల జాబితాలోకి చేరుతోంది. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పెరుగుతోందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. కానీ వరల్డ్ ఇనీక్వాలిటీ నివేదిగాక వెల్లడించేది ఈ వృద్ధి ఎవరి జీవితాలను మార్చింది అని. భారతదేశంలో సంపద కేంద్రీకరణ అత్యంత ధనిక ప్రజలు దేశ సంపదలో భారీ భాగాన్ని నియంత్రిస్తున్నారు, మరోవైపు, దేశంలోని క్రింది 50 శాతం ప్రజలకు కలిపి ఉన్న సంపద అత్యంతస్వల్పం. ఇది స్వాతంత్ర్యానంతరం ఎప్పుడూ లేని స్థాయిలో సంపద కేంద్రీకరణ పెరిగిందని నివేదికల ధోరణులు సూచిస్తున్నాయి. ఆదాయంకంటే సంపదలోనే తీవ్ర అసమానత, భారత దేశంలో ఆదాయ అసమానత కంటే సంపద అస మానత చాలా ప్రమాదకరంగా మారింది. సంపద అంటే భూమి, ఇళ్లు, పరిశ్రమలు, షేర్లు, వారసత్వ ఆస్తులు, ప్రభుత్వ భూములు, ఖనిజ సంపదలు, ఈ ఆస్తులు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయి. దీని ఫలితంగా పేద కుటుంబాలు తరతరాలుగా పేదలుగానే మిగిలిపోతున్నాయి, ధనిక కుటుంబాలు మరింత ధనికులవుతున్నాయి, ఇది సామాజిక చలనశీలతను పూర్తిగా దెబ్బతీస్తోంది. భారత దేశంలో విద్య, ఆరోగ్యం ఖర్చులు క్రమంగా పెరుగుతున్నాయి. ఉద్యోగ భద్రత తగ్గుతోంది, ఆదాయం స్థిరంగా పెరగడం లేదు, సామాజిక అసంతృప్తి పెరుగుతోంది. ఇది దీర్ఘకాలంలో దేశస్థిరత్వానికే ముప్పుగా మారే ప్రమాదముంది. ఉపాధి లేని వృద్ధితో అసమానతలకు ప్రధాన కారణం, భారతదేశ ఆర్థిక వృద్ధి ఒక ప్రధాన లోపంతో ముందుకెళ్తోంది. యువతలో నిరుద్యోగం పెరుగుతోంది, అనధికార రంగం విస్తరిస్తోంది, కాంట్రాక్ట్, గిగ్ ఉద్యోగాలు పెరిగి భద్రత తగ్గుతోంది. వరల్డ్ ఇనీక్వాలిటీ రిపోర్ట్ సూచన ఏమిటంటే ఉద్యోగాలు సృష్టించని అభివృద్ధి అసమానతలను తప్పనిసరిగా పెంచుతుందని. కులం, లింగం, ప్రాంతం ఇలా బహుముఖ అసమానతలు, భారత అసమానత కేవలం ఆర్థికమేకాదు, అది సామాజికంగా కూడా ఉంది. మహిళల శ్రామికంగా పాల్గొనే రేటు తక్కువ. మహిళల ఆదాయం పురుషులతో పోలిస్తే గణనీయంగా తక్కువ, కుల అసమానత, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఇంకా భూమి, విద్య, ఉపాధిలో వెనుకబడి ఉన్నాయి. ప్రాంతీయ అసమానతలు కొన్ని రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతుంటే, మరికొన్ని రాష్ట్రాలు మౌలిక సదుపాయాలకే నోచుకోలేకపోతున్నాయి. ఇవన్నీ కలిపి భారతదేశాన్ని బహుముఖ అసమానతల దేశంగా మారుస్తున్నాయి. ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం భారతదేశానికి ఇచ్చే సందేశం సుస్పష్టంగా తెలియజేసింది, అసమానతలను పట్టించుకోని అభివృద్ధి చివరకు ప్రజాస్వామ్యానికే ప్రమాదం. ఇది కేవలం ఆర్థిక నివేదిక కాదు, ఇది పాలకులకు ఒక హెచ్చరిక లాంటిది, ప్రజలకు ఒక అద్దం లాంటిది, రాజ్యాంగానికి ఒక స్మరణ లాంటిది. భారతదేశం ఈ హెచ్చరికను గమనిస్తే సమానత్వం ఉన్న దేశంగా మారే అవకాశం ఉంది. అంబేద్కర్ హెచ్చరికలు నేటికీ నిజమవుతున్నాయి. అసమానతలపై పోరాటం లేకుండా భారత ప్రజాస్వామ్యం నిలబడదని, భారతదేశం ఒకసమానత్వప్రయోగం. ఆ ప్రయోగం విజయం సాధించాలంటే రాజకీయ పార్టీలు రాజ్యాంగానికి విధేయులవ్వాలి, ప్రజలు సమానత్వానికికాపలాదారులవ్వాలని వక్కాణించారు. అసమానతలను పట్టించుకోని అభివృద్ధిచివరకు ప్రజాస్వామ్యానికే ప్రమాదం, అందుకే రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ ప్రభుత్వం, వ్యవస్థలు చేసే తప్పులను ప్రజలే పోరాటాల రూపంలో ఎత్తిచూపిస్తూ అన్నింటిలోనూ సమానత్వాన్ని సాధించుకోవాలి. •

# వ్యవసాయంలోనూ సంస్కరణలు అవసరం

బుగ్గన మధుసూదనరెడ్డి

ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి కొద్దో గొప్పో ప్రాముఖ్యత ఇచ్చే పనిలో భాగంగా పీఎం కిసాన్ నిధి, రైతు భరోసా, కొన్ని పంటలకు మాత్రమే ఇస్తున్న నష్ట పరిహారం, రైతు పండించే పంటలకు అతి కొద్దిశాతం మాత్రమే ఇచ్చే సబ్సిడీ విత్తనాలు, ట్రాక్టర్, వ్యవసాయ పరికరాల కొనుగోలు వంటి వాటిపై అరకొరగా మాత్రమే రైతులకు సబ్సిడీగా అందజేస్తున్నారు అనే మాట సత్య దూరం కాదు. అయితే దేశ వ్యాప్తంగా 60 శాతానికి పైగా ప్రజానీకం ఇప్పటికి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపథ్యంలో అయా రంగ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా శ్రద్ధ కనబరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది. ఎందుకంటే దేశవ్యాప్తంగా వున్న రైతులలో చాలా మటుకు ఎక్కువ భాగం చిన్న, సన్నకారు రైతులు వున్న నేపథ్యంలో వారికున్న అరకొర ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పెన్షన్ సౌకర్యం కలిగించడంతో పాటు ఏదేని కుటుంబాన్ని పోషించే రైతు అనుకోని పరిస్థితుల్లో ఏదేని ప్రమాదం వల్లనో లేక అన్యూహమైన రీతిలో ఆ రైతుకు మరణం సంభవించినప్పుడో ఆ రైతు తరపున ఆ కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు లభించేలా ఆ రైతు తరపున లైఫ్ ఇన్సూరెన్సు సౌకర్యం మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడితే వారి జీవితాలకు ఎనలేని భరోసాను కల్పించిన వారవుతారు. అదేవిధంగా ఒక చిన్న, పెద్ద కుటుంబాన్ని పోషించే రైతు దురదృష్టవశాత్తు అనారోగ్యం పాలు అయితే ఆయనపై ఆధారపడిన కుటుంబం ఆ రైతుకు వచ్చిన జబ్బును నయం చేసేందుకు తగినంత ఆర్థిక వనరులు వారి దగ్గర లేకపోవొచ్చు. అలాంటి సందర్భాలలో హెల్త్ ఇన్సూరెన్సు అత్యంత అవశ్యకం. ఈ స్కీమ్ సైతం అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వాలు ఆలోచించాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. ఇంకా చెప్పుకుంటూపోతే రాత్రనక, పగలనక, వాననక, ఎండనక ఆరుగాలాలు శ్రమించి పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర కృషి సల్పాల్సిన గురుతర బాధ్యత వారి



భుజస్కంధాలపై ఎంతైనా వుంది. అదేవిధంగా రైతు సోదరులు పంటలు విత్తే విషయంలో వారు తీసుకునే విత్తనాలపై సబ్సిడీ సౌకర్యం, అలాగే పంటవేసిన తరువాత వాటిని కాపాడే నిమిత్తమై వాడే బయో ఫర్టిలైజర్, బయో ఫెస్టిసైడ్స్ మందులపై సబ్సిడీ సౌకర్యాన్ని ప్రవేశపెడితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సోదరులకు ఎంతో మేలు చేసిన వారవుతారు. ఇలాంటి సౌకర్యాలు అన్ని ప్రతి రైతు పొందేలా వారికి ఒక ప్రత్యేక కార్డును అందజేస్తే ఎలాంటిపొరపాట్లకు తావు లేకుండా ప్రతిఒక్క రైతు వీటివల్ల లబ్ది పొందగలడు. అన్నింటికి మించి ఇప్పటి కాలంలో వ్యవసాయరంగం అనేది మోయలేని భారం వంటిది అని ప్రతి ఒక్కరూ భావిస్తూ ఆయా రంగం వైపు వెళ్లాలంటేనే జంకే పరిస్థితులుప్రస్తుతం నెలకొన్న నేపథ్యంలో, ప్రస్తుత యువతరం సైతం ఈ రంగంపైఅనాసక్తి కనబరుస్తున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ఒకటికి, రెండు సార్లు ఆలోచించి ఎలాంటి స్ఫూర్తిదాయకమైన సంస్కరణలు వ్యవసాయరంగంలో చేపడితే యువత వ్యవసాయరంగంపై మొగ్గు చూపుతారో, ఆయా వ్యవసాయ నిపుణులతోచర్చించి మరీ కసరత్తు చేయాల్సిన తక్షణ కర్తవ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలపై ఎంతైనా వుంది. ఏదిఏమైన అనాదిగా భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలలో ఒక భాగంగా వుంటూ రావడమే కాదు నిన్న, మొన్నటి వరకు ఒక వెలుగువెలిగిన వ్యవసాయ రంగం అనేక కారణాలరీత్యా, ప్రస్తుతం తీవ్ర గడ్డుపరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వ్యవసాయరంగం తిరిగి పూర్వపు వైభవం దిశగా పయనించేలా, అది ప్రస్తుత, రాబోయే తరం యువతకు మంచి లాభదా యకమైన వృత్తిగా మారేలా చేయాల్సిన గురుతర బాధ్యత మాత్రం ముమ్మాటికీ మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలదే అనడంలో ఇసుమంతైనను సందేహంలేదు. ఏమైనాయావత్ దేశానికి పట్టెడు అన్నం పెట్టే అన్నదాతలు తమ వ్యవసాయ రంగంలో ఎలాంటి ఇబ్బందులు, ఒడిదుడుగులు, ఆటుపోట్లు, ప్రతికూల, దయనీయ పరిస్థితులు ఎదుర్కొనకుండా వచ్చగా, సుభిక్షంగా ఉంటేనే మనదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోయేది అనేమాట అక్షరసత్యం. ఇప్పటికీ దేశావ్యాప్తంగా కూడా మెజారిటీ ప్రజలు ఎక్కువగా ఆధారపడేది వ్యవసాయ మీదే. కాబట్టి మన దేశ పాలకులు ఎక్కువగా వ్యవసాయరంగం మీద ఫోకస్ చేసి, యుద్ధ ప్రాతిపదికన ఆ రంగ అభివృద్ధికి పెద్దపీట వేయాలి. •

# విద్యార్థుల వైఫల్యానికి బాధ్యులు ఎవరు?

తిప్పర్తి శ్రీనివాస్

సమాజంలో తరచుగా వినిపించే ప్రశ్నవిద్యార్థి ఎందుకు విఫలమయ్యాడు? పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినా, ఆశించిన ఫలితాలు రాకపోయినా, భవిష్యత్తుపై నమ్మకం కోల్పోయినా వెంటనే ఆ విద్యార్థినే తప్పుపట్టే ధోరణి మనలో ఎక్కువగా కనిపిస్తుంది. కానీ నిజంగా విద్యార్థి వైఫల్యానికి విద్యార్థి ఒక్కడేబాధ్యుడా? లేక కుటుంబం, ఉపాధ్యాయులు, విద్యావ్యవస్థ, సమాజం అన్నీకలిసి ఈ వైఫల్యానికి కారణమవుతున్నాయా? ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన అవసరం ఉంది. చదువుపై ఆసక్తి లేకపోవడం, క్రమశిక్షణ లోపించడం, సమయాన్ని వృథా చేయడం, మొబైల్ ఫోన్లు–సోషల్ మీడియాకు బానిసకావడం వంటి కారణాలు కొంతవరకు విద్యార్థి వైఫల్యానికి దారితీస్తాయి. లక్ష్యనిర్దేశం లేకుండా చదవడం, కష్టపడాలనే తపన లేకపోవడం కూడా ఫలితాలపై ప్రభావం చూపుతాయి. అయితే ఇవన్నీ విద్యార్థి స్వయంగా ఏర్పరుచుకున్న లోపాలా? లేక అతడిని చుట్టుముట్టిన పరిస్థితుల ఫలితమా అన్నది ఆలోచించాలి. విద్యార్థి ఎదుగుదలలో కుటుంబం కీలకపాత్ర పోషిస్తుంది. తల్లిదండ్రుల ప్రోత్సాహం, అవగాహన, మార్గనిర్దేశం విద్యార్థి భవిష్యత్తును నిర్దేశిస్తాయి. అయితే కొంత మంది తల్లిదండ్రులు తమ ఆశలను పిల్లలపై బలవంతంగా మోపుతారు. పిల్లల అభిరుచులు, సామర్థ్యాలు గమనించకుండా ఒకే రకమైన కోర్సులు, ఒకే లక్ష్యాలను విధిస్తారు. మరికొందరు చదువుపై శ్రద్ధ చూపకుండా పూర్తిగా ఉపాధ్యాయులపై బాధ్యత నెట్టేస్తారు. ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ కలహాలు, తల్లిదండ్రుల నిర్లక్ష్యం కూడా విద్యార్థి మనసుపై తీవ్ర ప్రభావం చూపి వైఫల్యానికి దారి తీస్తాయి. కాబట్టి విద్యార్థి వైఫల్యానికి కుటుంబం బాధ్యత కూడా గణనీయమే ఉపాధ్యాయుల పాత్రను విస్మరించలేం. ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పే వ్యక్తిమాత్రమే కాదు, విద్యార్థి జీవితానికి మార్గదర్శి. అయితే నేటి విద్యావ్యవస్థలో కొంతమంది ఉపాధ్యాయులు బోధనను కేవలం ఉద్యోగంగా మాత్రమే భావిస్తున్నారు. విద్యార్థుల మనోస్థితిని అర్థం చేసుకోకుండా, వ్యక్తిగత శ్రద్ధ చూపకుండా యాంత్రికంగా పాఠాలు పూర్తిచేస్తున్నారు. పరీ



క్షల మార్కులకే పరిమితమై, సృజనాత్మకతను, ఆలోచనాశక్తిని పెంపొందించడంలో విఫలమవుతున్నారు. ఉపాధ్యాయుడు విద్యార్థిని ప్రోత్సహించాల్సినచోట, నిరుత్సాహపరిస్తే అది విద్యార్థి వైఫల్యానికి కారణమవుతుంది. విద్యావ్యవస్థ కూడా విద్యార్థి వైఫల్యంలో ప్రధానపాత్రపోషిస్తుంది. మన విద్యావిధానం ఇప్పటికీ మార్కుల కేంద్రంగా కొనసాగుతోంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడమే విజయంగా భావించే పరిస్థితినెలకొంది. విద్యార్థి ప్రతిభను, నైపుణ్యాలను, ఆసక్తులను గుర్తించడంలో వ్యవస్థ విఫలమవుతోంది. రాటుదేల్చే పద్ధతి, భారం మోపే పాఠ్యాంశాలు, ఒత్తిడిని పెంచే పరీక్షా విధానం విద్యార్థులను మానసికంగా బలహీనులను చేస్తోంది. కొంతమంది విద్యార్థులు ఈ ఒత్తిడిని తట్టుకోలేక పూర్తిగా వెనుకబడిపోతున్నారు. ఇది విద్యార్థి తప్పుకంటే వ్యవస్థ వైఫల్యంగా భావించాలి. సమాజ ప్రభావం కూడా విద్యార్థి జీవితాన్ని ప్రభావితంచేస్తుంది. సమాజం విజయాన్ని ఒకే కొలమానంతో కొలుస్తోంది. డాక్టర్, ఇంజనీర్, ప్రభుత్వ ఉద్యోగం. ఈ పరిమిత దృక్పథం విద్యార్థుల్లో అనవసరమైన పోటీని, ఒత్తిడిని పెంచుతోంది. వృత్తివిద్య, కళలు, క్రీడలు వంటి రంగాలను తక్కువగా చూడటం వల్ల అనేక మంది విద్యార్థులు తమ సహజ ప్రతిభను వెలికితీయలేకపోతున్నారు. సమాజం అంగీకారం లేకపోవడం వల్ల వారు విఫలులుగా ముద్ర వేయబడుతున్నారు. ఇక సాంకేతిక పరిజ్ఞానం విషయానికి వస్తే, అది విద్యార్థికి వరమా శాపమా అన్నది వినియోగంపై ఆధారపడి ఉంటుంది. సరైన మార్గనిర్దేశం లేకపోతే ఇంటర్నెట్, సోషల్ మీడియా విద్యార్థిని చదువు నుంచి దూరం చేస్తాయి. ఈ విషయంలో కూడా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. అంతిమంగా చెప్పాలంటే, విద్యార్థివైఫల్యానికి ఒకరిని మాత్రమే బాధ్యుడిగా చూపడం సరికాదు. విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యావ్యవస్థ, సమాజం అందరూ కలిసి బాధ్యత వహించాలి. విద్యార్థిని అర్థంచేసుకొని, అతని సామర్థ్యాలకు అనుగుణంగా మార్గనిర్దేశం చేయగలిగితే వైఫల్యం తగ్గుతుంది. తప్పులను చూపించడమే కాకుండా, సరిదిద్దే అవకాశాలు కల్పించాలి. అప్పుడు మాత్రమే విద్యార్థి నిజమైన విజయాన్ని సాధించగలడు. వైఫల్యం అంతిమం కాదు. అది ఒక పాఠం. ఆ పాఠాన్ని సమాజం మొత్తం కలిసి నేర్చుకున్నప్పుడే విద్యార్థి విజయవంతమైన పౌరుడిగా ఎదుగుతాడు. •

# ప్రజావాక్కు



## ఆర్థిక వెసులుబాటు అవసరం

ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి యువ ఇండియా పాఠశాలల కోసం రుణ పరిమితిని మాఫీచేయాలని కోరడం విద్యారంగంలో ప్రాధాన్యత కలిగిన అంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణల వివరాలను కేంద్రానికి తెలియజేస్తూ, ఈ పాఠశాలలు రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణంలో ఎంతకీలకమో ముఖ్యమంత్రి స్పష్టంగా వివరించారు. యువ ఇండియాపాఠశాలలు ఆధునిక మౌలిక వసతులు, నాణ్యమైన బోధన, డిజిటల్ సాంకేతికతతో కూడిన తరగతులద్వారా విద్యార్థులను ప్రపంచస్థాయి పోటీలకు సిద్ధం చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు అవుతున్నాయి. గ్రామీణ–పట్టణ ప్రాంతాల మధ్య ఉన్నవిద్యా అంతరాన్ని తగ్గించి, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను పెంచడంలో ఇవి కీలక పాత్ర పోషించనున్నాయి.

- టి. శ్రీనివాస్, చొప్పదండి

## రాష్ట్రాలకు నిధులు పెంచాలి

ఉపాధిపైన తీవ్ర గందరగోళంనెలకొన్న పరిస్థితి కనబడుతుంది. ఒకవేళ ప్రభుత్వం చెపుతున్నట్టుగా ఆస్తుల సృష్టికి తగ్గట్టు ఖర్చు ఎక్కువ అవుతుంది అనుకుందాం. అప్పుడు నేషనల్ లెవల్ మానిటరింగ్ కమిటీలు ఏమి చేస్తున్నట్టు. అసలు చిక్కుఏమిటి కేంద్రం తమబాధ్యతల నుండి తప్పుకోవడమే కదా రాష్ట్రాల ఆదాయాలను లెక్కలోకి తీసుకొనే కొత్త బిల్ తీసుకోస్తాం అని మొత్తుకుంటున్నా అది ఎంత వరకునిజం అనేది అసలుప్రశ్న. రాష్ట్రాలకు తమ అవసరాలకు తగ్గట్టుపనులు చేసుకునే స్వేచ్ఛఇస్తారా లేక ఆర్థిక భారం మాత్రమే మోపుతారా అనేది కూడా అసలు ప్రశ్నే.

- భారత అవినాష్, జనగామ

## పోస్టులను భర్తీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ జూనియర్ కళాశాలలో పూర్వకాలంలో లైబ్రేరియన్ పోస్టు జూనియర్ లెక్చరర్ ఇన్ లైబ్రరీ సైన్స్‌గా మార్చారు. శాశ్వత ప్రాతిపదికన ఖాళీలు నింపడానికి సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చారు. అందులో జోన్ రెండు జోన్ మూడులలో షెడ్యూల్డ్ ట్రైబ్ కేటగిరీలో రెండు పోస్టులు నింపడానికి నోటిఫికేషన్ ఇచ్చారు. క్యారీ ఫార్వర్డ్ పోస్టులను ఓపెన్ క్యాటగిరిగా మార్చమని అర్హత గల నిరుద్యోగులు అందరికీ అవకాశం కల్పించాలి.

- కె.హరికృష్ణ, విజయవాడ

## ఆధార్ సురక్షితమేనా?

దేశంలో ప్రభుత్వ, ప్రైవేటుసేవలకు ఆధార్ తప్పనిసరి గుర్తింపు పత్రంగామారడంతో, దీని వినియోగం విశిష్టస్థాయికి చేరుకుంది. ఈ విస్తృత వినియోగమే ఆధార్‌ను అత్యంత శక్తిమంతమైన సాధనంగా మార్చింది. అదే సమయంలో, ఇది కోట్ల మంది భారతీయుల సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని కలిగి ఉన్న అతిపెద్దడేటాబేస్‌గామారింది. దీంతో, ఈడేట ఎంత సురక్షితం? అనే ప్రశ్నబలంగా వినిపిస్తోంది. ఆన్‌లైన్ ధృవీకరణలో యూఐడీఏఐ సర్వర్ల వద్ద భద్రత ఉన్నప్పటికీ, ప్రధాన సమస్య ఆఫ్‌లైన్ వినియోగంలోనే ఉంది. హోటళ్లు, ప్రైవేటు సంస్థలు ఫోటోకాపీలు, స్కానింగ్‌ల రూపంలో ఆధార్‌ను నిర్లక్ష్యంగా సేకరించి నిల్వ చేయడం డేటా భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతోంది. ఇది చట్టబద్ధమైన అవసరమా, దుర్వినియోగమా అన్నదానిపై స్పష్టత కొరవడింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రైవేట్ పాఠశాలలపై నియంత్రణ అవసరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖలోవినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. బ్లాక్ బోర్డ్ స్థానంలో గ్రీన్ బోర్డులు వాటికి అనుసంధానంగా ఎలక్ట్రానిక్ పానెల్ బోర్డ్స్ అమర్చారు. ఇంటర్నెట్ కనెక్షన్‌తో ఎంతో ఉపయోగకరమైన సమాచారాన్ని విస్తృతంగా అందరికీ అందించగలుగుతున్నారు. ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు మెరుగైన జీతాలు మంచి సౌకర్యాలు కల్పించినప్పటికీ వారుచక్కగా బోధిస్తూ ఉన్నప్పటికీ విద్యార్థిని విద్యార్థులకు కనీసం నైపుణ్యాలైన చదవడం రాయడం చతుర్విధ ప్రక్రియలుసరిగారావడం లేదు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల బాటను అధికారులు అనుసరిస్తూ రిజల్ట్స్ పరీక్షల్లో పాస్ మార్కులు శత శాతం రావాలని తీవ్రమైన ఒత్తిడి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కల్పిస్తున్నారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## కుటుంబ నిర్వహణ ఒక కళ

కుటుంబ నిర్వహణ ఒక కళ. అది అందరికీ లేకపోవడం వల్ల కుటుంబ వ్యవస్థ అతలాకుతలం కావడానికి కారణమౌతుంది. సాటి మానవ ప్రవర్తనపై కనీస అవగాహనలేని దుస్థితి వచ్చింది. మొరటు ప్రవర్తన, సుఖలాలసత్వం, సుఖాలకు అడ్డు పడే రక్తసంబంధీకులనైనా చంపడానికి వెనుకాడకపోవడం. అంత్య నిష్ఠూరంకంటే ఆది నిష్ఠూరమే మంచిదని పిల్లలకు పెళ్లి కాగానే ఇంట్లో వేరుపడేయటం ఆచారమైనది..

-డా. దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## బంగారం ఆన్‌లైన్ కొనుగోలు అమ్మకాలు నియంత్రణపై మాగుంట ప్రశ్న

**ఒంగోలు, ప్రభాతవార్త**




డిజిటల్ బంగారం ఆన్ లైన్‌లో దేశం మరియు విదేశాల్లో కొనుగోలు, అమ్మకాలు జరుపుటకు నమోదైన సంస్థలు, గత 5 సంవత్సరాలలో భారతీయులు కొన్న బంగారం విలువ, మొత్తం పిర్యాదులు, అవగాహన కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. కేంద్రఆర్థిక శాఖ సహాయక మంత్రి పంకజ్‌చౌదరి సమాదానమిస్తూ దేశం మరియు విదేశాలలో డిజిటల్ బంగారం ఆన్‌లైన్‌లో కొనుగోలు, అమ్మకాలు జరిపి సంస్థలను నమోదు చేయబడలేదన్నారు. 2020 నుండి 2025 వరకు జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్ (టెలిఫోన్ సేవ) ద్వారా వచ్చిన డిజిటల్ బంగారానికి సంబంధించి దేశం మొత్తంలో వినియోగదారుల నుండి 371 పిర్యాదులు రాగా, ఆంధ్రప్రదేశ్ నుండి 17 వచ్చాయని తెలిపారు. ఆన్ లైన్ డిజిటల్ బంగారం కొనుగోలు మరియు అమ్మకాలపై అవగాహన కల్పనకు ఎలాంటి కార్యక్రమాలు ప్రారంభించలేదన్నారు. అయితే, భారత సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజి బోర్డు వారు 8-11-2025 తేదీన బంగారం సంబంధిత ఆర్థిక ఉత్పత్తుల సమాచారం గురించి పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు హెచ్చరిక చేసిందన్నారు.

## క్విస్ కళాశాలలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

*- పోటీలో పాల్గొన్న 14 కాలేజీలు..హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లు*

*- మొదటిబహుమతి సెంటాన్స్ చీరాల, రెండో బహుమతి సాధించిన క్విస్ కళాశాల*

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలకు చెందిన 14 జట్లు పోటీల్లో పాల్గొన్నాయని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి తెలియజేశారు. విద్యతో పాటు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ పోటీలు నిర్వహించినట్లు తెలియజేశారు. కాగా 14 జట్ల మధ్య మొదటి నుంచి పోటీ హోరా హోరీగా సాగింది. ఫైనల్స్ లో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు, చీరాల సెయింటాన్స్ ఇంజనీరింగ్ కళాశాల జట్లు పోటీ పడ్డాయి. హోరాహోరీగా గట్టిపోటీ నెలకొన్న ఫైనల్స్ లో సెయింటాన్స్ జట్టు విజయం సాధించింది. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు రెండో బహుమతి సాధించగా పేస్ ఇంజనీరింగ్ కళాశాల జట్టు మూడో బహుమతి సాధించినట్లు క్రీడావిభాగం తెలియజేసింది. గెలుపొందిన జట్లకి క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు ట్రోఫీ, నగదుబహుమతి, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గెలుపొందిన టీమ్ లకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్, క్రీడావిభాగాధిపతి డాక్టర్ కోటేశ్వరరావు, వివిధ విభాగాల హెచ్ వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల స్పోర్ట్స్ డీన్ డాక్టర్ నవనీతకృష్ణన్ పర్యవేక్షించారు.

## డిసెంబర్ 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జె. పంగులూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త**



చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని లక్ష్యంతోనే పోలియో డ్రాప్స్ కార్యక్రమాన్ని చేపట్టారని తాసిల్దార్ పి.సింగారావు అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివ చెన్నయ్య అధ్యక్షతన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ పి. సింగారావు, ఎంపీడీవో కె. స్వరూప రాణి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పి. సింగారావు మాట్లాడుతూ పల్స్ పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి ఉచితంగా రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు గతంలో అన్ని టీకాలు వేయించుకున్నా కూడా, ఆ రోజున పోలియో డ్రాప్స్ తప్పనిసరిగా వేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఎం.పీ.డీ.వో.కె. స్వరూప రాణి మాట్లాడుతూ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా జె. పంగులూరు మండలంలో మొత్తం 25 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక మండల కార్యాలయంలో పల్స్ పోలియో పోస్టర్లను అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి.వై ఎం.పీ.డీ.వో కె.సుమంత్ పి. శ్రీనివాసరెడ్డి డివైహెచ్ ఈవో ఈవో అనురాధ ఆరోగ్య సందర్శకులు సి.హెచ్ భానుమతి, ఏ.ఎన్.ఎం.ఎస్, మరియు ఆశా వర్కర్లు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూదవాడ, చిన్న మల్లవరం గ్రామాలలో స్వామిత్ర సభలు

**జె.పంగులూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త**




మండలంలోని బూదవాడ, చిన్న మల్లవరం గ్రామాల పంచాయితీ కార్యాలయాలలో ఎం.పీ.డీ.వో. కె.స్వరూపరాణి, డి.వై ఎం.పీ.డీ.వో. కె.సుమంత్ స్వామిత్వ గ్రామ సభలలో గురువారం పాల్గొన్నారు. ఈ స్వామిత్వ గ్రామ సభలలో లబ్ధిదారులకు వారి యొక్క సరిహద్దులు, విస్తీర్ణంకు సంబంధించి పి.పి. ఎం. ఎస్ లు అందచేసి స్వామిత్వ యొక్క ప్రాముఖ్యత ఆయా గ్రామాల ప్రజలకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమములో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ అన్నదానం

**ఒంగోలు, ప్రభాతవార్త**



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఒంగోలు శాఖ ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా పేద మహిళలకు చీరలు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించడం జరిగింది. మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, శాంతి, సేవా వంటి మహోన్నత విలువలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సేవ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ ప్రతినిధులు నారాయణస్వామి రాజ్యలక్ష్మి, ఉప్పలపాటి నాగేంద్రమ్మ. మోటుపల్లి వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి. శారద. సుజాత. విజయలక్ష్మి, చంద్రిక. రమణ. సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**కొండపి, ప్రభాతవార్త**



పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని కొండపి ఎంపీడీవో రామాంజనేయులు సూచించారు. గురువారం కొండపిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాలలో వసతులు పారిశుధ్యంపై ఆయన ప్రత్యేకంగా పరిశీలించి విద్యార్థుల ఉపయోగించే టాయిలెట్స్ ను పరిసర పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యాబోధన ఏ విధంగా జరుగుతుందని నేరుగా విద్యార్థులను అడిగే తెలుసుకున్నారు. సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్య అనేది మనిషి జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైనది అని చదువుకున్న వ్యక్తి సమాజంలో గౌరవంతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి చదివే ప్రధాన మార్గమని విద్యార్థులు, ఆ దిశగా చదువు కొనసాగించాలని ఆయన సూచించారు.

# ప్రకాశం




## సిఎం చంద్రబాబు మీటింగ్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో రెండోరోజు జరుగుతున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్లో ప్రకాశం జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు పాల్గొన్నారు.



# మన్నే రవీంద్ర వర్సెస్ ఎరిక్షన్‌బాబు..!

*- టీడీపీలో అంతర్గత పోరు..*

*- స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారపార్టీకి భారీ మూల్యం తప్పదా..!*

*- అధికారపార్టీలోని వర్గపోరును ప్రతిపక్షం సొమ్ము చేసుకునేనా..!*

**యర్రగొండపాలెం రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం నియోజకవర్గంలో అధికారపార్టీలో అంతర్గత విభేదాలు భగ్గుమంటున్నాయి. సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్, రాష్ట్ర టెక్నాలజీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మన్నే. రవీంద్ర, టీడీపీ ఇంచార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు వర్గీయుల మధ్య పచ్చ గడ్డివేస్తే భగ్గుమనేలా విభేదాలు పొడ చూపుతున్నాయి. ఈ విభేదాలు, వర్గ పోరు ఏకంగా జిల్లాలోనే అధికారపక్షానికి తలనొప్పిగా మారాయని చెప్పక తప్పని పరిస్థితి ఉంది. ఇక్కడ టీడీపీలో గత 40 సంవత్సరాలనుండి ఇక్కడ పార్టీకోసం పనిచేస్తూ సీనియర్ నాయకునిగా టీడీపీ అధినేత చంద్రబాబుకు అత్యంత విశ్వాసపాత్రునిగా డాక్టర్ మన్నే. రవీంద్రకు మంచి పేరుంది. అంతకంటే ఎక్కువగా నియోజకవర్గంలోని 5 మండలాల్లో పేద బడుగు బలహీన వర్గాల్లో డాక్టర్ రవీంద్ర అంటే చెరగని అభిమానం ఉంది. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో యర్రగొండపాలెం నియోజకవర్గం ఏర్పడగా జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వ్ అయింది. గత ఎన్నికల్లో కనిగిరి ప్రాంతం నుండి ఇక్కడకు వచ్చిన ఎరిక్షన్ ాబు మన్నే. రవీంద్ర సూచనలతోనే ఇంచార్జిగా కొనసాగుతున్నారు. అయితే గత ఎన్నికల్లో ఇక్కడ వైసీపీ అభ్యర్థి గెలుపు సాధించినా రాష్ట్ర వ్యాప్తంగా కూటమి తిరుగులేని గెలుపు సాధించింది. అప్పటి నుండి ఇక్కడ ఇంచార్జిగా ఉన్న ఎరిక్షన్ బాబుకు, డాక్టర్ రవీంద్ర వర్గాల మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ప్రతీ పనిలో తల దూర్చుతూ ఎరిక్షన్‌బాబు నియోజకవర్గంలో అవినీతి చేస్తున్నాడంటూ రవీంద్ర వర్గం ఫైర్ అవుతోంది. ఆధారాలతో సహ ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి అక్రమాల చిట్టా రట్టు చేస్తోంది. అదే అదనుగా ఎరి క్షన్ బాబు చేస్తున్న అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడుతుండడంతో ఆ తప్పుల తడకలను రాష్ట్ర కార్యాలయానికి తెలియకుండా ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులుగా ఉన్న ఓ ముఖ్య వ్యక్తికి ముడుపులు చెల్లిస్తు దాటవేసుకుంటున్నాడని ఆ పార్టీవర్గాల్లో బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా ఓ వర్గం తన అవినీతి చిట్టాను బయట పెడుతున్న సమయంలో వెంటనే ఆ చిట్టాను అదిష్టానానికి చేరకుండా యాంటీ కంప్లైంటలు పక్కన పెట్టి సానుకూలంగా ఉన్న పిర్యాదులు చేర్చేవిదంగా ఆ వ్యక్తి అడ్డు పడుతున్నాడని సంచలనం సృష్టించి ఆ పార్టీ నాయకులే ఆరోపణలు మెండుగా వినపడుతున్నాయి. ఇసుక, మద్యం, రేషన్ మాఫియా అన్ని ఎరిక్షన్ బాబు కనుసన్నల్లోనే జరుగుతున్నాయని రవీంద్ర వర్గం రాష్ట్ర టీడీపీ నాయకత్వానికి గతంలోనే పిర్యాదు చేసింది.



ఇది ఇలా ఉంటే ఎరిక్షన్ బాబు వర్గీయులు మాత్రం తమపై వారు చేసిన ఆరోపణలు ఉట్టివే నని గట్టిగా ఖండిస్తున్నారు. డాక్టర్ రవీంద్ర వర్గీయులు వైసీపీ నాయకులతో కుమ్మక్కయి ఇదంతా కావాలని బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇస్తున్నారు. ఏదేమైనా అధికారపార్టీలోని ఈ వర్గ పోరు రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టి ప్రభావం చూపే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మెప్మా ఆర్.పిలకు సామర్థ్యాల పెంపుపై శిక్షణ

**ఒంగోలు, ప్రభాతవార్త**

స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వారి ఆదేశల మేరకు గురువారం ఒంగోలు నగర పాలకసంస్థ కౌన్సిల్ హాల్ నందు ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మెప్మా ఆర్.పిలకు ఒకరోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమము నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారిచే నిర్వహించారరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ జి. సుజాత మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘం నందు ఎంతో కీలకమైనదని, వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు నిబద్ధతతో అభ్యసించాలని కోరారు. నగర కమీషనర్ డా కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఘనవ్యర్థాల నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ వేస్ట్, ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాలును తెలిపారు. యం.యస్.డబ్ల్యూ బల్క్ వేస్ట్ జనరేటర్స్ వేస్ట్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, యం.యస్.డబ్ల్యూ రూల్స్ 2016 తదితర విషయాల పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నుండి రిసోర్స్ పర్సన్స్‌గా డా కె. శ్రీనివాస్, హరీష్ ఇందులో పాల్గొని శిక్షణ ఇచ్చారు. అనంతరం ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా నగర మేయర్ ప్రకటిస్తూ గోడ పత్రికలు విడుదల చేశారు. ప్రజలలో మార్పు రావాలంటే ముందుగా మన ప్రవర్తనలో మార్పు రావాలని నగర కార్పొరేషన్ సిబ్బందికి అల్ ఇండియా ఇనిట్యూట్ అఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారి సహకారంతో స్టీల్ వాటర్ బాటిల్స్ మేయర్, కమీషనర్ చేతులు మీదగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మెప్మా సిఎమ్.ఎమ్ సంతోష్, సి.ఓలు, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.




## నేడు మహిళా కమిషన్ చైర్పర్సన్ ఒంగోలు నగరంలో పర్యటన

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్పర్సన్ అయినటువంటి రాయపాటి శైలజ ప్రకాశం జిల్లాలో పర్యటించున్నారు ఈ సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న సఖి వన్ స్టాప్ సెంటర్‌ను ఉదయం 11 గంటలకు విజిట్ చేసేదరు. తధానంతరం 12.15 గంటలకు రాంనగర్ నందలి బాలసదనము మరియు శిశు గృహాలను విజిట్ చేసి అక్కడ సెమీ క్రిస్మస్ వేడుకలు యందు పాల్గొంటారు. అనంతరం డిఆర్డిఏ ట్రైనింగ్ సెంటర్ నందు మహిళా పారిశ్రామికవేత్తలతో ఇంట్రాక్ట్ అవుతారు. సాయంత్రం 4 గంటలకు జేడీ శీలం భవన్ నందు కాలేజీ వసతి గృహ బాలికలతో సమావేశం లో పాల్గొంటారు. 4.45కు అక్కడే ప్రెస్ మీట్ లో పాల్గొంటారని పీడీ యస్ సువర్ణ ఒక ప్రటకనలో తెలిపారు.

# కొండలు కరిగించి.. గ్రావెల్ దోచేసి..!

*- అనుమతులు లేకుండా తవ్వకాలు*

*- ప్రమాదకర స్థాయిలో భారీ గోతులు*

*- కోట్లు మింగుతున్న నేతలు*

*- పశువులకు మేత లేకుండా పోతుందని రైతుల ఆవేదన*

*- చెరువులు, ప్రభుత్వ, ప్రైవేటు, అటవీశాఖ భూముల్లో తవ్వకాలు*

**ఒంగోలు, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండి పచ్చమాఫియా బరితెగించింది. బకాసురుల పంచభూతాల నుంచి సహజ వనరులను దోచుకుంటున్నారు. ప్రజాప్రతినిధుల అండతో చెరువులు, ప్రభుత్వ, ప్రైవేటు అటవీశాఖ భూముల్లో విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు చేస్తూ కోట్లు దోచుకుంటున్నారు. ఇందులో అత్యధికంగా ప్రజా ప్రతినిధులు అండదండలతో చోటామోటా నాయకులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తమ్ముళ్ల దనదాహానికి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు దన్నుగా నిలబడటంతో అధికార యంత్రాంగాలు అక్రమ దందాకు మోకరిల్లి వారిచ్చే మామూళ్లతో కళ్లకు గంతలు కట్టుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు, కొండపి, కందుకూరు, అద్దంకి, సంతనూతలపాడు, దర్శి, చీరాల, కనిగిరి, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, నియోజకవర్గాల్లో తమ్ముళ్లు ఏది వదిలిపెట్టడం లేదు. చెరువులు, కుంటలు తిప్పలపై గద్దల్లా వాలిపోతున్నారు. గ్రావెల్, మట్టిని తవ్వకాలు చేసి విక్రయించుకుంటున్నారు. సహజ వనరుల సంపద దోపిడి చేసే పచ్చ మాఫియాలకు జిల్లా అడ్డాగా మారింది. ఏడాదిన్నర కాలంగా విరామం లేకుండా మట్టి, గ్రావెల్ తవ్వకాల్లో రాష్ట్రంలోనే జిల్లా నేతలు చరిత్ర సృష్టిస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు, అటవీశాఖ భూముల్లో భారీ యంత్రాలు పెట్టి గ్రావెల్‌ను అక్రమంగా రవాణా సాగిస్తున్నారు. మైనింగ్ అధికారుల లెక్కల ప్రకారం చేస్తే ఎకరా భూమిలో మీటర్ లోతున తవ్వకాలు జరిపితే 4వేల ఘ.మీ ఖనిజం(గ్రావెల్) లభిస్తుంది. టిప్పర్‌కు నిండుగా నింపితే 12క్యూబిక్ మీటర్లు పడుతుంది. అంటే ఎకరాకు 400 టిప్పర్ల గ్రావెల్ వస్తుంది. ఈ లెక్కన ఎకరాకు 4,800 క్యూబిక్ మీటర్లు రవాణా సాగుతుంది. టిప్పర్‌కు పది వేల వంతున లెక్కపెడితే ఎకరాలకు రూ.4లక్షల వరకు వస్తుంది. ఇది ఎకరా భూమిలో మీటరు లోతు తవ్వకాలు చేస్తే మరి 15మీటర్ల లోతు తీస్తే కోట్లలో లావాదేవీలు జరుగుతున్నాయి. ఒంగోలు నియోజకవర్గంలో ఎర్రజెర్ల కొండని ఆక్రమించుకుని కేజీఎఫ్ తరహాలో గ్రావెల్ దందా జరుగుతుంది. గ్రావెల్ మాఫియాకు కాసులు కురిపిస్తుంది. నిత్యం 500 టిప్పర్ల వరకు నగరంలోని ఒక వెంచర్‌కు తోలుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఎర్రజర్ల గ్రామస్తులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు విన్నవించుకున్నారు. అయినా కూడా వారిలో మార్పు రాలేదని ఆరోపణలు ఉన్నాయి. గ్రామస్తులు దీనిని ఉధృతం చేసే విధంగా అన్ని పార్టీల వారిని కలుస్తున్నట్లు సమాచారం. కొండపి నియోజకవర్గంలో జరుగుమల్లి మండలంలోని పలు గ్రామాలతో పాటు సింగరాయకొండ మండలంలోని శానంపూడి, సోమరాజుపల్లి, పాతసింగరాయకొండ, కనుమళ్ల, చెరువులలో గ్రావెల్ దందా యధేచ్ఛగా కొనసాగుతుంది. టంగుటూరు, మర్రిపూడి మండలాల్లో కూడా యధేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు కొనసాగుతున్నాయి. కందుకూరు నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా చెలరేగిపోతుంది. సాగు నీటి చెరువులను లక్ష్యంగా చేసుకుని భారీ దోపిడికి పాల్పడుతుంది. కొండికందుకూరు చెరువు నుంచి పెద్ద ఎత్తున మట్టి కొవ్వూరు, కొండమురుసుపాలెం చెరువు నుంచి భారీగా గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. గుడ్లూరు మండలం ఏల్లూరుపాడు చెరువు నుంచి రైల్వే లైను అభివృద్ధి పనుల కోసం 7వేల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకం చేసుకునేందుకు అనుమతిస్తున్న తీసుకున్న కాంట్రాక్టర్లు సుమారు 14వేల క్యూబిక్ మీటర్ల వరకు మట్టి తవ్వకాలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేవలం 90సెం.మీ లోతులోనే మట్టి తవ్వకాలు చేయాలని నిబంధనలు ఉన్నా 3మీటర్ల లోతు వరకు ఈచెరువులో మట్టి తవ్వకాలు చేసినా ఇరిగేషన్ శాఖ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని ఆరోపణలు ఉన్నాయి. రాళ్లపాడు ప్రాజెక్టును సైతం గ్రావెల్ మాఫియా వదలడం లేదు. సంతనూతలపాడు నియోజకవర్గంలోని పేర్నమిట్ట, పేర్నమిట్ట కొండ, మద్దిపాడులోని మల్లవరం కొండలలో యధేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్నట్లు సమాచారం. గతంలో వైసీపీ వారు చేసేవారు. ప్రస్తుతం తెలుగుతమ్ముళ్లు గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్నట్లు సమాచారం. అద్దంకి నియోజకవర్గంలోని మేదరమెట్ల కొండలతో పాటు జే.పంగులూరు, అద్దంకి మండలంలోని పలు గ్రామాల్లో మట్టి తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. వెంచర్లు వందలాది ఎకరాల్లో వేస్తుండడంతో గ్రావెల్‌కు మంచి డిమాండ్ పెరిగింది. చీరాల నియోజకవర్గంలో కూడా ఇదే తంతు కొనసాగుతుంది. పర్చూరులో కూడా పలు మండలాల్లో మట్టి తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయి. దర్శి నియోజకవర్గంలోని దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు మండలాల్లో యధేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నా అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఫిర్యాదులు వస్తే ఒకటి రెండు కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కనిగిరి నియోజకవర్గంలో అయితే పీసీపల్లి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, పామూరు, కనిగిరిలో యధేచ్ఛగా గ్రావెల్, మట్టి తవ్వకాలు సాగుతున్నా అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రజాప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉండడంతో ఏమి చేయలేని స్థితిలో అధికారులు ఉన్నట్లు సమాచారం. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పలు మండలాల్లో అయితే ఒక ప్రజా ప్రతినిధి అండదండలతో గ్రావెల్ తవ్వకాలు యధేచ్ఛగా సాగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. మార్కాపురం జిల్లా ఏర్పాటు కనున్న నేపథ్యంలో భారీగా వెంచర్లు వేస్తున్నారు. వాటికి మట్టి, గ్రావెల్ తవ్వకాలు యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి మార్కాపురం నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి గ్రావెల్ మట్టి వస్తున్నట్లు సమాచారం. గిద్దలూరు నియోజకవర్గంలోని అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు మండలాల్లో గ్రావెల్ అక్రమాలకు ప్రజాప్రతినిధుల అండ ఉండడంతో యధేచ్ఛగా సాగుతుంది. జిల్లాలో పలు గ్రామాల పరిధిలో నుంచి గ్రావెల్ మట్టి టిప్పర్ల ద్వారా పోవడంతో వారికి రాత్రులు నిద్ర ఉండడం లేదని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. జేసీబీలు ఏర్పాటు చేసి టిప్పర్లలో రాత్రి వేళ తరలిస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రాత్రి 8గంటల నుండి ఉదయం 6గంటల వరకు గ్రావెల్ తరలింపు జరుగుతూనే ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు. కొంత మంది గ్రామస్తులు గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్లను నిలిపివేస్తున్నా వారు వారిపై దాడులు చేసిన సంఘటనలు జిల్లాలో ఉన్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా తమ గ్రామాల నుంచి అక్రమంగా గ్రావెల్ తరలించడమే కాక గ్రామస్తులపైనే కేసులు పెట్టించి బెదిరించడం ఎంత వరకు సబబు అని పలువురు గ్రామ ప్రజలు చర్చించికుంటున్నట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు మైనింగ్ అధికారులు స్పందించి కొండల విధ్వంసాన్ని, చెరువులను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మోటార్‌బైక్ కారు ఢీ - ఇరువురికి తీవ్ర గాయాలు

**- క్షతగాత్రులు పల్నాడు జిల్లా వేల్పూరు వాసులుగా గుర్తింపు**



**సంతమాగులూరు డిసెంబర్ 18 ప్రభాతవార్త,**
కర్నూలు గుంటూరు రహదారిలో సంతమాగులూరు మండలం కామేపల్లి వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం వేల్పూరు గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ఘటనలో క్షతగాత్రులను వేల్పూరు గ్రామానికి చెందిన రామకృష్ణ దావీదుగా గుర్తించినట్లు సంతమాగులూరు ఎస్సై మేదరమెట్ల పట్టాభిరామయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే వేల్పూర్ గ్రామానికి చెందిన ఇరువురు దావీదు రామకృష్ణలు మోటార్ బైక్‌పై మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పుట్ట వారి పాలెం వచ్చి సాయంత్రం 6 గంటల వరకు పుట్ట వారి పాలెం లో గడిపి తిరిగి వేల్పూరు వెళుతుండగా ఎదురుగా వచ్చే కారును ఢీకొట్టారు. బైక్ పై ప్రయాణిస్తున్న రామకృష్ణ దావీదులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సొంతమాగులూరు ఎస్సై పట్టాభి రామయ్య తన సిబ్బందితో హుటాహుటిన ఘటనాస్థలికి వెళ్లి క్షతగాత్రులను 108 వాహనంలో నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## స్వామిత్ర సర్వే ద్వారా ఆస్తులపై వ్యక్తిగత హక్కులు

**- ఈ ఓ పి ఆర్ డి శివరాంప్రసాద్**



**సంతమాగులూరు, డిసెంబర్ 18,ప్రభాతవార్త**
ప్రజలు స్వామిత్ర సర్వేని సద్వినియోగం చేసుకొని వారి వారి వ్యక్తిగత ఆస్తులపై సంపూర్ణ హక్కులు పొందవచ్చని సంతమాగులూరు మండల పంచాయతీల విస్తరణాధికారి శివరాంప్రసాద్ అన్నారు. సంతమాగులూరు మండలం పాతమాగులూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం గ్రామ సర్పంచ్ జీర్రా విజయబాబు అధ్యక్షతన స్వామిత్ర గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఈవో పీఆర్ డి.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని నివాస ప్రాంతాలు ఖాళీస్థలాలు అన్నిరకాల ఆస్తులు,వాటి విస్తీర్ణాలు వాటి యజమానులకు ప్రత్యేక యూనికోడ్ ద్వారా నమోద్ చేసి అంతర్జాలంలో ఉంచడం జరుగుతుందన్నారు. తద్వారా ఆస్తులపై సంపూర్ణ హక్కుల కలిగి ఇతరులకు ఆస్తులు బదిలీచే విషయంలో ఎవరి సిఫార్సు పత్రాలు అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఈ గ్రామసభలో సర్పంచ్ విజయబాబుతో పాటు, పంచాయతీ కార్యదర్శి భాషా, ఊహల సర్పంచ్ బండి ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుమ్మ జ్యోతి, జనసేన జిల్లా నాయకులు చల్ల వెంకటకృష్ణ, టిడిపి నాయకులు చల్ల బ్రహ్మ రావు తదితరులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం - మల్లీనీడి గోవిందరావు



**బల్లికురవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
సర్వ మానవాళి క్రీస్తు బోధనలను అనుసరించాలని, ప్రేమ క్షమ దయ దేవుని బోధన సారాంశం అని క్లస్టర్ ఇన్‌చార్జి మల్లీనీడి గోవిందరావు అన్నారు. గురువారం స్థానికవెలుగు కార్యాలయంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రిస్మస్ కేక్‌ను కోసి మండల ప్రజానీకానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరోపకారం, పశ్చాత్తాపం, దేవునికి లోబడటం, ప్రజల పట్ల సంపూర్ణ ప్రేమను కలిగి పరస్పరం సోదరభావంతో మెలగాలన్నారు. అప్పుడే క్రీస్తు బోధనలకు సార్థకత ఏర్పడుతుందన్నారు. సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య మాట్లాడుతూ ఇతరుల పట్ల ప్రేమ, కరుణ చూపించటం, శత్రువులను కూడా ప్రేమించడం క్రీస్తు బోధనల సారాంశం అన్నారు. ప్రజలంతా క్రీస్తు బోధనలను అనుసరిస్తూ నీతిమంతులుగా మెలగాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పావులూరి ఏడుకొండలు, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ మేనేజర్ సీనా నాయక్, సర్పంచ్ పందిరి అంజిబాబు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, సీసీలు పేరయ్య, డేవిడ్, ప్రమీల, దమ్ము అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**బల్లికురవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
స్థానిక విద్యా వనరుల భవనంలో గురువారం మండల స్థాయిలో విద్యార్థులకు లెవల్-2 విభాగంలో 6,7,8 తరగతుల విద్యార్థులకు జరిగిన వ్యాసరచన పోటీలో వి.కొప్పెరపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానాన్ని సొంతం చేసుకోగా,లెవల్-3లో 9,10 తరగతుల విద్యార్థుల విభాగంలో బల్లికురవ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థులు ఈనెల 22వ తేదీన బాపట్లలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందని ఎంఈఓలు కె.శ్రీనివాసరావు, కే.రమేష్‌బాబులు విద్యార్థులకు వివరించారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ పోటీలను ఆంగ్ల బోధకుడు ఇస్మాయిల్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వహణ



**మార్టూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ మార్టూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు నమూనాలతో పాల్గొనడం జరిగింది. ఈ ప్రదర్శనలో వ్యక్తిగత విభాగానికి వలపర్ల ఉన్నత పాఠశాల విద్యార్థి నమూనా, గ్రూపు విభాగానికి ద్రోణాదుల ఉన్నత పాఠశాల విద్యార్థుల నమూనా, ఉపాధ్యాయ విభాగానికి బొబ్బేపల్లి ఉన్నత పాఠశాల టీచర్ డి.అనూరాధ నమూనా మొదటి స్థానాలకు ఎంపిక కాగా,ద్వితీయ స్థానానికి మార్టూరు ఉన్నత పాఠశాల విద్యార్థులనమూనా ఎంపిక చేయబడింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎంపీహెచ్ వస్రామ్ నాయక్, నంబూరి, స్థానిక ఉపాధ్యాయులు, సీఆర్పీల పర్యవేక్షణలో నిర్వహించారు.

## మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని పరామర్శించిన వైసీపీ నాయకులు



**పుల్లలచెరువు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మార్కాపురంలోని జవహర్‌నగర్ కాలనీలో స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని గురువారం పుల్లలచెరువు మండల వైస్సార్‌సీపీ నాయకులు పరామర్శించారు. అస్వస్థతకు గురైన జంకె వెంకటరెడ్డి త్వరగా కోలుకోవాలని పుల్లలచెరువు మండల వైస్సార్‌సీపీ నాయకులు, జిల్లా అగ్రికల్చర్ సెక్రటరీ కొర్లకుంట జానకి రఘు, సీనియర్ నాయకులు అన్నపురెడ్డి శివారెడ్డి, కుందురు కోటిరెడ్డి, గోవవరపు గురునాథం ఆకాంక్షించారు. అనంతరం ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ శక్తి పెంపొందేలా సైన్స్ ఫెయిర్



**పుల్లలచెరువు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా శక్తిని పెంపొందించేందుకు మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను గురువారం పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం.వెంకట భాస్కర్, ఎంజే ఇందిరా ప్రసాద్ తెలిపారు. మండల స్థాయిలో మొత్తం ఏడు థీమ్స్‌పై రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులతో వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడ్డారు.విద్యార్థులు తమ సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథంతో రూపొందించిన ప్రాజెక్టులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన పాఠశాలల విద్యార్థులు శుక్రవారం జిల్లా స్థాయిలో నిర్వహించనున్న సైన్స్ ఫెయిర్ పోటీలలో మండలానికి ప్రాతినిధ్యం వహించనున్నారని అధికారులు వెల్లడించారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లైసెన్స్‌లో ఓ ఫారాలు పొందుపరచని ఎరువుల అమ్మకాలు నిలిపివేత





**పెద్దదోర్నాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
పెద్దదోర్నాలలో ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు కే.రాజశ్రీ నిలిపివేశారు. ఈ మేరకు గురువారం ఆమె పెద్దదోర్నాలలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్సులను, ఎరువుల నిల్వలను, స్టాక్ రిజిస్టర్లను, స్టాక్ బోర్డులను,బిల్లు బుక్స్‌లను పరిశీలించారు. లైసెన్స్‌లో ఓ ఫారమ్స్ పొందుపరచని ఎరువులను విక్రయిస్తున్నట్లు గుర్తించడంలో ఆ ఎరువుల అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలనిఆదేశించారు.లైసెన్స్ నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు నిల్వ చేయడం, అనుమతి లేని బ్రాండ్లను విక్రయించడం వంటి అంశాలపై దుకాణదారులను హెచ్చరించారు. రైతులను మోసం చేసే విధంగా అక్రమ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. నిబంధనల మేరకు రికార్డులను పరిశీలించి ఓ ఫారాలు లైసెన్స్ నందు పొందుపరచని 9 లక్షల 20 వేల 778 రూపాయల విలువ గల 38.950 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు నిలిపివేసినట్లు ఇంటర్నల్ స్క్వాడ్ అధికారి కే.రాజశ్రీ తెలిపారు. ఈ తనిఖీలో శ్రీశ్రీ గురు సాయి ట్రేడర్స్‌లో 6 లక్షల 65 వేల 50 రూపాయలు విలువ చేసే 22.400 మెట్రిక్ టన్నుల ఎరువులు, శ్రీ శ్రీనివాస ట్రేడర్స్‌లో 93 వేల 150 విలువ చేసే 8.100 మెట్రిక్ టన్నుల ఎరువులు, కోరమండల్ ఇంటర్నేషనల్ దుకాణం నందు ఒక లక్ష 62 వేల 600 రూపాయలు విలువ చేసు 8.450 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలు, నిలుపుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులు అమ్మకం చేయాలని రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, లైసెన్సు నిబంధనను పాటించకుండా ఎరువుల విక్రయాలు జరిపితే లైసెన్స్ రద్దుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమెహెచ్చరించారు.రైతులు కూడా తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని అనుమానస్పద విక్రయాలపై వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ తనిఖీల్లో స్థానిక మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్, గిద్దలూరు మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- పలు ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు**





**పుల్లలచెరువు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
విద్యారంగ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు అన్నారు.ఆయన గురువారం పుల్లల చెరువు మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. తరగతి గదులు, వంట శాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్‌లు పరిసరాలను ఆయన పరిశీలించారు. అదే విధంగా ఉపాధ్యాయులు మీకునాణ్యమైన విద్య అందిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో భోజనం అందించాలన్నారు. ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో విద్యపై మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని బాధ్యతగా చదువుకొని రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన బాలికల వసతి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో మండాది మరియదాసు, ఎంఈఓ ఎం.వెంకట భాస్కర్, ఎంఈఓ-2 ఎంజే ఇందిరాప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాశ్ వాణి, పంచాయతీ కార్యదర్శి ఆత్మానంద నాయుడు, స్థానిక సర్పంచ్ బడిపాటి ఓబులేస్, మాజీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, నాయుడుపాలెం ఎంపీటీసీ యంగయ్య, సీనియర్ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు మేడికొండ అనిల్, టీడీపీ నాయకులు గజ్వల్లి భాస్కర్, ఉప్పల హనుమంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కల నియంత్రణ చర్యలు



**మార్కాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలో వీధి కుక్కల బెడద పెరగడంతో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు తక్షణ చర్యలు చేపట్టారు. గురువారం మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో ప్రత్యేక వాహనాల ద్వారా వీధి కుక్కలను సురక్షితంగా పట్టించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టుకున్న కుక్కలను ఒంగోలులో ఉన్న ఆపరేషన్ థియేటర్‌కు తరలించి అక్కడ స్టెరిలైజేషన్ శస్త్రచికిత్సలు,వ్యాక్సినేషన్ నిర్వహించి తిరిగి మార్కాపురానికి తీసుకొచ్చి వదిలివేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు ఒక్క ఆపరేషన్ థియేటర్ మాత్రమే ఉండటంతో ప్రతి మున్సిపాలిటీకి వారంలో ఒక్కరోజు మాత్రమే 30కుక్కలను తీసుకెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నారు. కుక్కలను చంపడం లేదా హింసించడం నిషేధమని స్పష్టం చేశారు. గురువారం జవహర్‌నగర్ కాలనీ, మున్సిపల్ మార్కెట్, సాధన కాలేజీ ఏరియా, తూర్పు వీధి, నాయుడు బజారు, కందుల ఓబుల్ రెడ్డి ఆసుపత్రి ప్రాంతం, కంభం బస్టాండ్, ఎన్ఎస్ నగర్, కోర్టు ప్రాంగణం, బస్ డిపో, చెన్నరాయునిపల్లె తదితర ప్రాంతాల్లో మొత్తం 33వీధి కుక్కలను పట్టుకున్నట్లు తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం



**రాచర్ల, డిసెంబరు 18, ప్రభాతవార్త**
ఈనెల 21వ తేదీ ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై అనుమలవీడు పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ భానుకుమార్ రెడ్డి స్థానిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య,అంగన్వాడి సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకుఅందరం కలిసికట్టిగా కృషి చేద్దామన్నారు. పుట్టిన బిడ్డ నుండి 5సంవత్సరాల లోపుపిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయాలని, కేటాయించిన బూతుల్లో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. 21వ తేదీన ఎవరైనా చుక్కలు వేయించుకోకపోతే 22, 23 తేదీల్లో ప్రతి ఇంటికి సందర్శించి చుక్కలు వెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వై.రంగనాయకులు, ఎం ప్రసాద్, కె.వీరకుమారి, ఏఎన్ఎంలు,అంగన్వాడి కార్యకర్తలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



**మార్కాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త**
మార్కాపురం మండల విద్యాశాఖ అధికారిణి కె శార్వాణి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మార్కాపురం నందు మండల స్థాయి విద్యావైజ్ఞానిక సదస్సు ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లోని ప్రతిభా పాటవాలను వెలికితీయడం, సృజనాత్మక ఆలోచనా విధానాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించారు. ఏడు ప్రాధాన్యత అంశాలపై మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుండి మొత్తం 86 ప్రాజెక్టులు ప్రదర్శనకు ఉంచబడినవి.ప్రదర్శనలో ఉత్తమంగా ఎంపికైన ప్రాజెక్టులు సుస్థిర వ్యవసాయం అభివృద్ధి, వ్యర్థాల నిర్వహణ, గ్రీన్ ఎనర్జీ విభాగాలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మార్కాపురం, ఎమర్జింగ్ టెక్నాలజీ గణిత రీక్రియేషనల్ మోడల్ విభాగాలలో బాలుర ఉన్నత పాఠశాల, మార్కాపురం, ఆరోగ్యం పరిశుభ్రత విభాగంలో బూపతిపల్లి ఉన్నత పాఠశాల,నీటి పరిరక్షణ నిర్వహణ విభాగంలో మార్కాపురం బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయ విభాగంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మార్కాపురం కు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు బి.రాధారాణి తదితరులు ఉన్నారు. ఎంపికైనవారు ఒంగోలులో నిర్వహించనున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనాలని మండల విద్యాశాఖ అధికారిణి కె శర్వాణి తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మైనంపాడు డైట్ కళాశాల ప్రిన్సిపల్ సామ సుబ్బారావు హాజరయ్యారు. న్యాయనిర్ణేతలుగా శ్రీధర్ బాబు, శేషు కుమార్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీదేవి,బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, దరిమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి,గజ్జలకొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామ్‌సుభాకర్, జమ్మనపల్లి ప్రధానోపాధ్యాయులు జె నాగయ్యతో పాటు ఆయా పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ పంపిణీ



**తాళ్లూరు, డిసెంబర్ 18,ప్రభాతవార్త**
మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తెలుగు,ఇంగ్లిష్ మీడియం స్టడీ మెటీరియల్‌ను బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాలతో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియలను గురువారం అందజేశారు. 21 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. సుబ్బారెడ్డిమాట్లాడుతూ విద్యార్థులకు మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు,విద్యార్థులు బూచేపల్లి కుటుంబాన్ని అభినందించారు. కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు ఆవుల ఆదినారాయణ,పెరిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పద్మనాభం,ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

# శివాలయానికి విరాళాలు



**ఒంగోలు కల్చరల్ ,డిసెంబర్ 18,ప్రభాతవార్త**
ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర పునర్నిర్మాణంలో ఉన్న భువనేశ్వరి సహిత పశుపతేశ్వర శివాలయం గాలి గోపుర నిర్మాణానికి ఒంగోలు లాయర్‌పేట వీఐపీ రోడ్ లో పద్య సారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షులు చదలవాడ లక్ష్మీ నరసింహారావు వారి సతీమణి కామేశ్వరి జ్ఞాపకార్థం ఐదు లక్షల రూపాయలను గురువారం ఉదయం ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు సివియల్ సుబ్రహ్మణ్యంకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన దాతలను బ్రాహ్మణ సేవాసమితి అధ్యక్షులు సివియల్ సుబ్రహ్మణ్యం సన్మానించి అభినందించారు. అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒంగోలు పట్టణం నడిబొడ్డులో ఉన్న మహిమానితమైన శివాలయం భువనేశ్వరి సహిత పశుపతేశ్వరస్వామి ఆలయానికి దాతలు ముందుకొచ్చి వారి శక్తి కొలది విరాళాలు ఇచ్చి శివాలయం నిర్మాణానికి వారి వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి కోశాధికారి పింగళి పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శి భీమశంకర శాస్త్రి సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- బీజేపీ నేత డాక్టర్ ఏలూరి పిలుపు**



**మార్కాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు మూడు రోజులపాటు జరగనున్న అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 44వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, యువత, విద్యావేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయత, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఏబీవీపీ స్థాపన నాటి నుంచి విద్యార్థి సమస్యల పరిష్కారం, విలువలతో కూడిన విద్య, జాతీయ భావజాలం పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో విద్యా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ రాష్ట్ర మహాసభలు విద్యార్థుల భవిష్యత్ దిశను నిర్ణయించే వేదికగా నిలవనున్నాయని తెలిపారు. విద్యా విధానాలు, యువత పాత్ర, జాతీయ అభివృద్ధి, సమాజంలో విద్యార్థుల బాధ్యత వంటి అంశాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చలు జరగనున్నాయని తెలిపారు. ఒంగోలు నగరంలో ఈ మహాసభలు జరగడం గర్వకారణమని, జిల్లా ప్రజలు, విద్యాసంస్థలు, విద్యార్థులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పాల్గొననున్న ఈ మహాసభలు ప్రకాశం జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తాయని డాక్టర్ ఏలూరి తెలిపారు.

## మోడీ పిలుపుతో ఇంటింటా స్వదేశీ ప్రచారం



**మార్కాపురం, డిసెంబర్ 18 ,ప్రభాతవార్త**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం మున్సిపాలిటీ 9వ బ్లాక్, ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఇంటింటా స్వదేశీ - ప్రతి ఇంట స్వదేశీ" అనే నినాదంతో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువుల వినియోగంపై స్టిక్కర్లు అతికించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు స్వదేశీ వస్తువులనే వినియోగించాలని, అలా చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. స్వదేశీ వినియోగంతో దేశ సంపద దేశంలోనే నిలిచి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పీవీ కృష్ణారావు, శాసనాల సరోజిని, మద్దెల లక్ష్మి, ఎం చిన్నయ్య, ఎస్ ప్రవీణ్, పాదర్తి ఆంజనేయులు, గోళ్ళ సతీష్, మణి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని పెంపొందిస్తాయి

**- కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్**



**మార్కాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త**
మార్కాపురం డా. శామ్యూల్ జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విద్యార్థులు క్రీడలలో తమ ప్రతిభను చాటారు. కర్నూలు మైపర్ ఫార్మసీ కళాశాలలో డిసెంబరు 16,17 తేదీలలో నిర్వహించిన స్పోర్ట్స్ ఉద్భావ్ -2025 యాన్ అల్టిమేట్ డిస్ప్లే ఆఫ్ స్పిరిట్ అండ్‌స్కిల్ అంతర్‌కళాశాల క్రీడోత్సవాల్లో రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి దాదాపు 44 జట్లు పాల్గొన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న మార్కాపురం డా శామ్యూల్ జార్జ్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు కఠిన పోటీల మధ్య అద్భుత ప్రదర్శన కనబరిచి క్రికెట్,వాలీబాల్ విభాగాల్లో రన్నరప్ స్థానాల్లో నిలిచారు. జట్టు సమన్వయం, క్రమశిక్షణ,క్రీడాస్ఫూర్తితో విద్యార్థులు కళాశాలకు మంచిపేరు తీసుకొచ్చారని నిర్వాహకులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమన్నారు. ఈ విజయం విద్యార్థుల కృషి, పట్టుదల, జట్టు ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ క్రీడలు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ,ఒత్తిడిని ఎదుర్కొనే శక్తిని పెంపొందిస్తాయని,మా విద్యార్థులు రాష్ట్ర స్థాయి వేదికపై రన్నరప్‌గా నిలవడం గర్వకారణని అన్నారు. విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## మృతిచెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి రెండు లక్షలు చేయూత



**కొత్తపట్నం, డిసెంబర్ 18 ప్రభాతవార్త**
కొత్తపట్నం మండలం ఈతముక్కల జడ్.పి.హెచ్.ఎస్ ఈతముక్కల హైస్కూల్లో పిఎస్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఇటీవల రోడ్ యాక్సిడెంట్‌లో మరణించిన ముత్తుకుమల్లి సురేష్‌బాబు సంతాప సభ హై స్కూల్ హెడ్మాస్టర్ చెంచు పున్నయ్య అధ్యక్షతన జరిగినది. యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ పథకం 2,00,000/చెక్కును హైస్కూల్లో ఏర్పాటు చేసిన సంతాప సభలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై వీరాంజనేయులు, జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ రెడ్డి సంయుక్తంగా అందజేసినారు జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘంలో సభ్యత్వం తీసుకొని అందులోని కుటుంబ సంక్షేమ పథకం సభ్యుడు అయి ఉండి ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి యుటిఎఫ్ సంఘం తరఫున రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలియజేసినారు యుటిఎఫ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన దాచురి రామిరెడ్డి గారు ఉపాధ్యాయ వర్గంలో ఏదైనా ప్రమాదం సంభవించి ఉపాధ్యాయుడు మరణిస్తే వెంటనే కుటుంబ సంక్షేమ ఆ కుటుంబానికి అండగా ఎఫ్ డబ్ల్యూ ఎస్ సంఘం నుండి మట్టి ఖర్చులకు గాని ఆర్థికంగా ఆ కుటుంబానికి అండగా ఉండటానికి ఈ పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు మాట్లాడుతూ నేడు ఉపాధ్యాయుల వృత్తి నిత్యం ఉరుకులు పరుగులుతో మానసిక ఒత్తిడి గురి అవుతూ ప్రయాణంలో ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఉపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రాణాలు జాగ్రత్తలు తీసుకొని మంచి ఆహారం విశ్రాంతి తీసుకొని ఉద్యోగం చేయాలని అన్నారు. పై కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాత వెంకటేశ్వర్లు , రమణమూర్తి కె లక్ష్మీనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

7_7.qxd 12/19/2025 12:00 AM Page 1



## జిల్లా, రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబరచాలి

**- ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**



**రాచర్ల, డిసెంబరు 18,ప్రభాతవార్త**
డివిజన్ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని విజేతగా నిలవడం అభినందనీయమని అదే స్ఫూర్తితో జిల్లా, రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయులకు బుధవారం మార్కాపురం డివిజన్ స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీలో రాచర్ల మండలానికి చెందిన జక్కా సుధాకర్ జట్టు విజయం సాధించడం అభినందనీయమని ఈ సందర్భంగా జట్టును అభినందిస్తున్నానని ఆయన అన్నారు. మార్కాపురం ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి కూడా విజేత జట్టుకు మొమెంటో అందజేసి అభినందనలు తెలిపారు.

## సైన్స్ వైజ్ఞానిక సదస్సును ప్రారంభించిన ఎంఈఓ గిరిధర్ శర్మ



**రాచర్ల, డిసెంబరు 18, ప్రభాతవార్త**
రాచర్ల జడ్పీ హైస్కూల్లో గురువారం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ వైజ్ఞానిక సదస్సును మండల విద్యాశాఖ అధికారి వి గిరిధర శర్మ ప్రారంభించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి విద్యార్థులు తయారుచేసిన 30ప్రాజెక్టులు సదస్సులో ప్రదర్శించగా వాటిలో 5ప్రాజెక్టులను ఆయన జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వి గిరిధర శర్మ మాట్లాడుతూ అక్కడ కూడా విద్యార్థులు తమ ప్రతిభ చాటి మీ వైజ్ఞానాన్ని నిరూపించుకోవాలన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి బాలికల స్టడీ ఏ విధంగా ఉందో పరిశీలించారు. పది పరీక్షలకు బాలికలంతా సిద్ధం కావాలని అన్నారు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి ఎల్ రామా నాయక్, ఎస్ఓ డి మాలకొండమ్మ, సైన్స్ ఉపాధ్యాయులు ఎన్ చంద్రశేఖర్, బి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ పటిష్టతకు ఈఆరోఓ చర్యలు



**గిద్దలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త**
ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి (ఈఆరోఓ) అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రెజెన్సీ మ్యాపింగ్‌లో పురోగతి తక్కువగా ఉన్న బూత్ లెవల్ అధికారులతో (బిఎల్ఓలు) ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఓల పనితీరును సమీక్షించిన ఈఆర్ఓ పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని, ఎలాంటి తప్పులు లేకుండా ప్రెజెన్సీ మ్యాపింగ్ చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కూడా ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎన్నికల జాబితా సవరణ, ఓటరు నమోదు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు, రాజకీయ నాయకులు అందరూ సమన్వయంతో సహకరించాల్సిన అవసరం ఉందని ఈఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శివరామిరెడ్డి, ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు), వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గిద్దలూరు పట్టణంలో వీధి కుక్కల పట్టివేత

**- కమిషనర్ రమణబాబు చొరవతో సమస్యకు పరిష్కారం**



**గిద్దలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త**
గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల కాలంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా మారింది. పలువురు వీధి కుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని కోరడంతో స్పందించిన గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టారు. గురువారం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి మున్సిపాలిటీ సిబ్బంది సహకారంతో వీధి కుక్కలను సురక్షితంగా పట్టుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణబాబు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. పట్టణ పరిధిలో ఎక్కడైనా వీధి కుక్కల సమస్య ఉంటే సంబంధిత వార్డ్ సచివాలయాలకు లేదా నేరుగా గిద్దలూరు మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందిన వెంటనే కుక్కలను పట్టుకునే చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. మున్సిపాలిటీ కమిషనర్ తీసుకున్న ఈ చర్యలతో గిద్దలూరు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ అవార్డు ప్రధానం చేయడం గర్వకారణం

**- గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి**



**గిద్దలూరు, డిసెంబరు 18 ,ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ది ఎకనామిక్ టైమ్స్ ప్రకటించిన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డు ప్రదానం చేయడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి అన్నారు. గత 18 నెలల్లో రూ.10.7 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేశారని ఆయన తెలిపారు. ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి దక్కిన గుర్తింపుగా నిలుస్తుందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు.

### ఇంటింటా స్వదేశీ - ప్రతి ఇంటా స్వదేశీపై గిద్దలూరులో బీజేపీ చర్చా సమావేశం



**గిద్దలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌పై గురువారం ప్రత్యేక చర్చాసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ డా జెవి నారాయణ మాట్లాడుతూ దేశీయ ఉత్పత్తుల వినియోగంతో స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. వోకల్ ఫర్ లోకల్ భావనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇంటింటా ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అప్పిశెట్టి ఉదయ్ శంకర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు రుణపడి ఉంటాం : కందుల రామిరెడ్డి





**మార్కాపురం, డిసెంబరు 18, ప్రభాతవార్త**
మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తర్లుపాడు మండలం బుడ్డపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు, మహిళలు కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ పోల్ మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందులరామిరెడ్డి మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఈ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని ప్రజలు ఎన్నాళ్లుగానో కోరుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ మార్కాపురం ప్రాంతాన్ని వివక్షతో విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించిన చంద్రబాబు నాయుడుకు ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక

## ప్రదర్శనలో ఎంపికైన ఫౌజియా



**పామూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం కోటిరెడ్డి పర్యవేక్షణలో విద్య వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పామూరు మండల కేంద్రమైన వగ్గంపల్లి పంచాయతీలోని షేక్ మస్తాన్‌బి మనువరాలు షేక్ ఫౌజియా జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడంతో వగ్గంపల్లి గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసు స్టేషన్‌ను సందర్శించిన సీఐ



**హనుమంతునిపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు పోలీసు స్టేషన్‌ను గురువారం కనిగిరి సీఐ ఉప్పు శ్రీనివాసులు సందర్శించి పలు రికార్డులను, సీడీ ఫైల్స్‌లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే.మాధవరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### రోడ్డు సేఫ్టి వారియర్స్‌తో కలిసి ఎస్సై వాహనదారులతో ప్రతిజ్ఞ



**హనుమంతునిపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
జిల్లా ఎస్పీహర్షవర్ధన్‌రాజు, కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, కనిగిరిసీఐ యు.శ్రీనివాసులు ఆదేశాల మేరకు హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు పోలీసు సిబ్బందితో కలిసి జిల్లాలో ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ వారియర్స్‌తో కలిసి గురువారం మండలంలోని హాజీపురం క్రాస్ రోడ్డు నందు ద్విచక్ర వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులను ఆపి వారిని అభినందించి వారికి గులాబీలు అందించి ఇకపై ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఎటువంటి రోడ్డు ప్రమాదాలకు గురికావద్దని తెలిపారు. తదుపరి హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిట్టెంశెట్టి కృష్ణారావుకు అభినందన వెల్లువ



**కొనకనమిట్ల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
పొదిలి పట్టణంలోని పెన్షనర్స్ భవనం నందు జరిగిన పెన్షన్స్ దినోత్సవ కార్యక్రమంలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న విశ్రాంతి ఉద్యోగులందరిని ప్రేమాభిమానాలతో సత్కరించి అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విశ్రాంతఉద్యోగులందరూ ఆనందోత్సాహాలతో చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావుకు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. కృష్ణారావును శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆనంద భాష్పాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ నాకు తల్లిదండ్రులతో సమానమైన రిటైర్డ్ ఉద్యోగులను సత్కరించుకునే అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా ఉందని నాకు ఇదొక అదృష్టమని భావిస్తున్నానని, విశ్రాంత ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉండి నా వంతు సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏ.బాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి, అసోసియేటెడ్ అధ్యక్షులు ఏ.వీరారెడ్డి, కోశాధికారి చిట్టెంశెట్టి సుబ్బారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, కే.యల్లమందరెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డీఈఓ లక్ష్మయ్య, రిటైర్డ్ ఫారెస్టు రేజర్ ఆఫీసర్ ఆల్లచెరువు విక్రమార్క్, పంచాయతీ డిప్యూటీ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల విశ్రాంత ఉద్యోగులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**హనుమంతునిపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండల పరిధిలోని హాజీపురం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో రంగసుబ్బరాయుడు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల కోసం ప్రతి రోజు ఎన్ని అర్జీలు వస్తున్నాయని, ఎన్ని అర్జీలు పరిష్కరించారని అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సమయపాలన పాటించని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి సోయగాల ఆలవాలం భూరవేశ్వరుని దేవాలయం

**కొమరోలు,డిసెంబర్ 18, ప్రభాతవార్త**
కొమరోలు ముండలం ముత్రాసుపల్లె గ్రామానికి తూర్పు దిక్కున 2 కి.మీ దూరంలో ఉన్న బైరేనిస్వామి (భైరవేశ్వర) దేవాలయం నలువైపులా ఎత్తయిన పర్వత శిఖరాల నడుమ గంభీర ప్రశాంతతకు, ప్రకృతి రమణీయ సోయగాలకు ఆలవాలమై, అటవీ ప్రాంతంలో భక్తులపాలిట కొంగుబంగారంగా శోభిల్లుతుంది. జీవనదిగా సాముఖ్యతను సంతరించుకున్న శంఖానది ఈ ప్రాంతంలో ప్రవహిస్తుంది. కొండ కోనలు దాటి శ్రీ భైరవేశ్వరస్వామి ఆలయం చెంతన ఉన్న దేవుని గుండంలో దుముకుతూ సరికొత్త రూపాన్ని సంతరించుకొని ఆహ్లాద వాతావరణాన్ని సృష్టించింది. తూర్పు దిక్కున రెండు కొండల మధ్య జాలువారుతున్న శంఖానది జలధార హోరును, వేసవికాలం, శీతాకాలము తేడా లేకుండా ఆహ్లాదకరమైన ప్రకృతి సౌందర్యాన్ని చూసి తీరాల్సిందే.

**క్షేత్ర ప్రాశస్త్యం :**
పూర్వకాలంలో ఋషులు ఈ ప్రాంతంలో తపస్సు చేసి ఇచ్చటి నుండి ముక్తేశ్వరం వరకు సొరంగమార్గం ద్వారా వెళ్లినట్లు ప్రతీతి. భైరవేశ్వర స్వామి శంఖానదిలో ఉండుట వలన శంఖ భైరవేశ్వరుడని మరో పేరు కూడా వాడుకలో ఉంది. ఇక్కడి సెలకు దేవరసెల అని మరో పేరు.

**భైరవేశ్వర స్వామి చరిత్ర :**
దేవుని గుండంకు దక్షిణ భాగంలో 60అడుగుల ఎత్తు 120అడుగుల పొడవుతో చూడముచ్చటగా ఉండే రాతి క్రింద ఉన్న భైరవేశ్వర స్వామి (శంఖ భైరవేశ్వర సమేతంగా) భక్తుల పాలిట ఆరాధ్య దైవంగా వేలాది కుటుంబాల ఇలవేల్పుగా పూజలందుకుంటున్నాడు. రకరకాల పక్షులు, జంతువులతో పాటు తేనెటీగలు కూడా స్వామి సేవలో పాలువంచుకొని మనీతమవుతుంటాయి. ముకీశ్వర స్థల పురాణములో ఈ క్షేత్రము యొక్క ప్రస్తావన ఉన్నట్లు చెబుతారు. ముకీశ్వర క్షేత్రమునకు భైరశ్వేరస్వామి దక్షిణ ద్వారముగా పేర్కొనబడినందు వలన ఈ క్షేత్రం కూడా ముకీశ్వర క్షేత్రమంత ప్రాచీనమైనదిగా చెబుతారు. ముకీశ్వర క్షేత్ర కుడిభాగంలో నున్న శాసనము ప్రకారం ముక్తేశ్వర దేవాలయ నిర్మాణము శాలివాహనశకం 1691లో జరిగినట్లు పేర్కొనబడటంతో ఈ దేవాలయం కూడా 16వ శతాబ్ధంలో నిర్మాణం అయినట్లు భక్తులు భావిస్తారు. భైరవేశ్వర స్వామి ఆలయ ప్రాంతంలో మొత్తం 5గుండాలు ఉండగా వాటిలో ఒకటి ఆలయమునకు ముందు భాగములో ఉంది దేవుని గుండంగా పిలవబడుతుంది. పడమటి దిశలో ఉన్న మరో గుండాన్ని, క్రింది గుండం, చిన్న గుండంగా, తూర్పు దిశలో పై భాగంలో నీరు వచ్చే గుండాన్ని జోముగండంగా పిలుస్తారు. ఈశాన్య ప్రాంతంలో ఉండే బొక్కిగుండం, రాజుగుండాలు నీటితో కళకళలాడుతుంటాయి. వేసవికాలము, వర్షాకాలము అనే తేడా లేకుండా ఎల్లపుడు ఇక్కడ నీరు ప్రవహిస్తుంది. స్వామి వారికి తూర్పు దిశలో ఉన్న గుండం ప్రాంతంలో పూర్వం రాజులు యుద్ధం చేసినందున దీనికి రాజుల గుండమని ప్రజలు వ్యవహరిస్తారు. ఇక్కడ ఒక బండపై చెక్కబడి ఉన్న పద్మవ్యూహం చూపరులను ఆకర్శిస్తుంది.

**అరుదైన క్షేత్ర పవిత్రత :**
శంఖ భైరవేశ్వర క్షేత్రంలో అరుదైన పవిత్రత గొప్పదనం కనిపిస్తాయి. స్వామి దగ్గర ధాన్యము పోసి అంతే పరిమాణంతో స్వామి చెంత నుంచి ఇసుక తీసుకొని వెళ్లి తమ పొలంలో, గృహాల్లో చల్లుకుంటే చీడపీడలు విషపురుగులు దరిచేరవని ప్రజల విశ్వాసం, చెడు తలంపుతో ఆ ప్రాంతానికి వచ్చే వాళ్ళకు స్వామి వారు తగిన రీతిలో శిక్ష విధిస్తాడని ప్రజల విశ్వాసం. స్వామికి మొక్కబడి ఉన్నవారు తమ పిల్లలకు తలనీలాలుతీయిస్తారు. ఈ క్షేత్రంలో జరిగే కార్తీకపూజలు ఎంతో విశిష్టతను సంతరించుకున్నాయి. ప్రతి ఏటా కార్తీక మాస నుందు నిత్య పూజలు స్వామి వారికి అభిషేకాలు, కార్తీకపౌర్ణమి నాడు భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుపబడును. ఉగాది పండుగ రోజులలో సైతం భక్తులకు ఎక్కువ సంఖ్యలో ఈ దేవాలయాన్ని దర్శించుకుంటారు. నమ్మకాలకు, మొక్కులకు నిలయమైన ఈక్షేత్రం ఇటీవల కాలంలో బహుళ ప్రాచుర్యంలోకి వచ్చి, ఎంతోమంది భక్తుల మనసు దోచుకుంది.

## నేడు వైదనలో ప్రారంభోత్సవ వివరాలు

**బల్లికురవ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని వైదన గ్రామంలో నేడు పలుఅభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్టసాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నారు. ఉదయం 10.30గంటలకు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 11గంటలకు నూతనంగా ఆధునీకరించిన సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ప్రారంభోత్సవం, ఉదయగం 11.30గంటలకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన ప్రహారిగోడ, సీసీ రోడ్లు,ప్రారంభం, మధ్యాహ్నం 12గంటలకు నూతనంగా నిర్మించిన ముస్లిం షాధీఖాన ప్రారంభోత్సవం, కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

## గంగమ్మ జాతరలో పాల్గొన్న బిజేపీ నాయకులు



**గిద్దలూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త**
గిద్దలూరునియోజకవర్గంలోని కొమరోలు మండలము రాజుపాలెం గ్రామంలో టీడీపీ నాయకులు లకుమారపు శ్రీనివాసులు ఆహ్వానము మేరకు చెరువు కట్ట మీద ఎంతో పురాతన కాలం నుంచి పూజలు అందుకుంటున్న గంగమ్మ తల్లి జాతరలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ గంగమ్మ తల్లి దయతో సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడి పంటలుతో సుఖ సంతోషాలతో జీవించాలని అంతే కాకుండా ఈ సంవత్సరంలో గంగమ్మ తల్లి దయతో రాష్ట్ర, దేశ, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకోవడం జరిగింది.

## మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ పోటీలు



**సంతనూతలపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల నందు గురువారం నాడు మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్, ఉత్తమ ప్రాజెక్టుల ఎంపిక పోటీలు నిర్వహించారు. మండలంలో 11 పాఠశాలల నుండి విద్యార్థులు వారి వారి ప్రాజెక్టులతో పాల్గొన్నారు. మొత్తం ఏడు విభాగాలలో ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగింది. అన్ని పాఠశాలల ప్రాజెక్టులను పరిశీలించిన న్యాయనిర్ణేతలు వివిధ థీమ్స్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని, వీటికి న్యాయ నిర్ణేతలుగా శ్రీ ప్రతిభ జూనియర్ కాలేజీ లెక్చరర్లు సుధాకర్, శ్రీనివాసరెడ్డిలు వ్యవహరించారు. మండల విద్యాశాఖ అధికారి డి.వెంకారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే.అనంతయ్య, ఉపాధ్యాయులు నవీన్ విక్టర్, నాగేశ్వరరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మొదటి స్థానంలో స్కూల్స్ లిస్ట్ :**
స్థిరమైన వ్యవసాయం, ఏపీఆర్ఎస్, ఎస్ఎన్‌పాడు, వ్యర్థాల నిర్వహణ(ఎస్ఎస్‌కేసీఎం, జడ్పీహెచ్ఎస్, ఎస్ఎన్‌పాడు), గ్రీన్ ఎనర్జీ(ఎంపీయుపీఎస్, బొమ్మినేనివారిపాలెం), ఎమర్జింగ్ టెక్నాలజీ(జీహెచ్ఎస్, మైనంపాడు), వినోదగణితం(ఎస్ఎస్‌కేసీఎం, జడ్పీహెచ్ఎస్, ఎస్ఎన్‌పాడు), ఆరోగ్యం, పరిశుభ్రత (జడ్పీహెచ్ఎస్, మంగమూరు), నీటి సంరక్షణ(జడ్పీహెచ్ఎస్, మద్దులూరు).

### 24 మంది బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**సంతనూతలపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని 24 మంది బాధితులకు 19 లక్షల 19 వేల 085 రూపాయలు విలువ చేసే సీఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్



**సంతనూతలపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
సంతనూతలపాడు రెండవ సచివాలయాన్ని గురువారంనాడు డిప్యూటీ ఎంపీడీవో (జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్) పి.రవికుమార్ పరిశీలించారు. బయోమెట్రిక్, అటెండెన్స్‌ను ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కౌశలం, సిటిజన్, ఈకేవైసీ, మన మిత్ర డోర్ టూ డోర్ సర్వేలపై డిప్యూటీ ఎంపీడీవో రవికుమార్ సచివాలయ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. సర్వేలన్నింటిని స్పీడ్ అప్ చేయాలని ఆయన ఆదేశించారు.

## వ్యకాసం ఆధ్వర్యంలో మద్దులూరులో నిరసన



**సంతనూతలపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని మద్దులూరు గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం జీవో 197ను రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త చట్టం జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, నాయకులు అన్నవరపు శేషారావు, సుదర్శి నరసింహం, జంగాల వెంకటేశ్వర్లు, బుర్రి హరిబాబు, సామ్యేలు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

### వైఎస్ జగన్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దద్దాల



**కనిగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ తాడేపల్లిలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు, రాజకీయ పరిస్థితులు, పలు కీలక అంశాలను వైఎస్ జగన్ దృష్టికి దద్దాల నారాయణ యాదవ్ తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో కనిగిరి నియోజకవర్గం నుంచి రూ.60,230 సంతకాలు సేకరించినట్లు వివరించారు. దీనిపై స్పందించిన వైఎస్ జగన్ దద్దాల నారాయణ యాదవ్‌ను అభినందించి, ఇదే ఉత్సాహంతో ప్రజల్లో పని చేస్తూ పార్టీని బలోపేతం చేయాలని సూచించినట్లు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చినట్లు దద్దాల నారాయణ యాదవ్ వెల్లడించారు.

### హజరత్ అలిని ఘనంగా సన్మానం చేసిన పులి నాయబా, కావేరి రసూల్



**పామూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
పామూరు మండల కేంద్రంలోని నూతనంగా డిప్యూటీ ఎంపీడీవోగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన షేక్ హజరత్ అలీని పామూరు మాజీ ఎంపీటీసీ పులి నాయబా, కావేరి రసూల్ ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి వాళ్ళ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి మచ్చలేని ఉద్యోగిగా మంచి వ్యక్తిగా నిలవాలని వారు కోరారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ పులి నాయబా, మాజీ ఎంపీటీసీ షేక్ నాయబ్ రసూల్, పామూరు మండలం ముస్లిం మైనార్టీ నాయకులు కావేరి రసూల్, ప్రజా వైద్యశాల డైరక్టర్ మోబినా మౌలాలి, క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ గౌస్ భాషా, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా రహమతుల్లా, టీడీపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### గరిమెనపెంటలో సీఎం, ఎమ్మెల్యే కందుల ఫొటోలకు పాలాభిషేకం



**కొనకనమిట్ల, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలపటం పట్ల గరిమెనపెంటలో టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో గురువారం రాత్రి సంబరాలు నిర్వహించారు. ఎన్నికల్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు హామీని నెరవేర్చిన సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కృషిని కొనియాడారు. టీడీపీ మండల కన్వీనర్ మూరబోయిన బాబురావు మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు చేయటం వల్ల ఈ ప్రాంత వాసులకు వరమని, అన్ని విధాల అభివృద్ధికి జరుగుతుందన్నారు. జిల్లా ఏర్పాటు ఆమోదించడం పట్ల కృతజ్ఞతగా సీఎం, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను కొనియాడుతూ జేజేలు పలికారు. గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు, మహిళలు సీఎం, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ హర్షధ్వానాలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరికూటి రామిరెడ్డి, రేగడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కనకం నరసింహారావు, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు మువ్వా కాటంరాజు, నాయకులు పరిటాల సుబ్బయ్య, శ్రీనివాస్‌రెడ్డి, భవనం వెంకట్‌రెడ్డి, పెద్ద కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ అధ్యక్షతన తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ కీలక సమావేశం

**- ప్రకాశం జిల్లా నేతలతో కలిసి పాల్గొన్న దద్దాల**



**కనిగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన తాడేపల్లిపార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యచరణ, ప్రజా సమస్యలపై తీసుకోవాల్సిన వ్యూహాలపై చర్చ జరిగింది. పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేసి ప్రజల మధ్య మరింత బలంగా నిలవాలని వైఎస్ జగన్ దిశానిర్దేశం చేసినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకం ఏడుకొండలురెడ్డి, మార్తల శివకుమార్‌రెడ్డి, బోడే కొండారెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొని సమావేశానికి మరింత ప్రాధాన్యతనిచ్చారు.

## డైరెక్ట్ సెల్లింగ్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

**- కనిగిరిలో పార్ట్‌టైం, ఫుల్‌టైం వర్క్‌కు నేడు ఇంటర్వ్యూలు**



**కనిగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

కనిగిరి పట్టణంలోని ఐడియల్ కంప్యూటర్స్ నందు డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీలో పార్ట్‌టైం, ఫుల్ టైం ఉద్యోగాలకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరక్టర్ ప్రవీణ్ కుమార్ గురువారం తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఎటువంటి విద్యార్హత అవసరం లేదని, 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాలలోపు వారందరూ అర్హులని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగం చేయాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులకు శుక్రవారం ఉదయం 10గంటలకు ఆధార్ కార్డు జిరాక్స్, ఒక పాస్‌ఫోర్ట్‌సైజు ఫొటోతో ఇంటర్వ్యూకు హాజరు కావానలి సూచించారు. ఈ అవకాశంపై మరిన్ని వివరాలకు 9441126340 నంబర్‌ను సంప్రదించాలని సంస్థ నిర్వాహకులు తెలిపారు.

## తాడేపల్లిలో వైఎస్సార్‌సీపీ సమీక్ష సమావేశం

**- పాల్గొన్న కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్**



**కనిగిరి, డిసెంబర్18, ప్రభాతవార్త**

తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీఅధ్యక్షులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు .ఈ కీలక సమావేశంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రానున్న రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై తీసుకోవాల్సిన కార్యచరణపై వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్,మాజీ శాసనసభ్యులు కదిరిబాబురావు,ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితర పలువురు ముఖ్య నాయకులు పాల్గొని సమావేశానికి ప్రాధాన్యతనిచ్చారు.

## కోటి సంతకాల సముద్రంలో కనిగిరి నేత కదిరి



**కనిగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసే విధానానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా సేకరించిన కోటి నాలుగు లక్షల పదిహేడు వేల సంతకాల పత్రాలను రాష్ట్ర గవర్నర్‌కు సమర్పించేందుకు నిర్వహించిన ర్యాలీని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల సమన్వయకర్తలు, రీజనల్ కో- ఆర్డినేటర్లు, పార్లమెంట్ పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఆయనతో పాటు ప్రకాశం జిల్లా వైఎస్సా్ సీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ తదితరులు హాజరయ్యారు. మెడికల్ విద్యను సామాన్యులకు దూరం చేసే ప్రభుత్వ నిర్ణయాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, అందుకు నిదర్శనమే కోటి సంతకాలుగా ఈ ఉద్యమం నిలిచిందని వైఎస్సార్‌సీపీ నేతలు పేర్కొన్నారు.

## బాలికల వసతి గృహ ప్రాంగణంలో పాడైన ప్రభుత్వ గదులు

**- మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలని ఆదేశించిన చైర్మన్ అబ్దుల్ గఫార్**



**కనిగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ గురువారం సమస్య పరిష్కారంలో భాగంగా పట్టణంలోని శివనగర్ కాలనీలో పర్యటించి, అక్కడ ఉన్న వెనుకబడిన తరగతుల(బీసీ) బాలికల వసతి గృహ ప్రాంగణాన్ని పరిశీలించారు. వసతి గృహ ఆవరణలో ఉన్న నాలుగు ప్రభుత్వ గదులు ప్రస్తుతం పూర్తిగా నిరూపయోగంగా మారి, పాడై పోయి దుర్వాసన వెదజల్లుతున్నట్లు ఆయన గమనించారు. గతంలో ఈ గదులను షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల కార్యాలయాలుగా వినియోగించుకున్నప్పటికి, ప్రస్తుతం ఎలాంటి ఉపయోగంలో లేవని తెలిపారు. ఈ గదుల కారణంగా దుర్వాసన, దోమలు, క్రిమి కీటకాలు ఏర్పడి, వసతి గృహంలో నివసిస్తున్న బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్య అధికారుల దృష్టిలో ఉన్నప్పటికి ఇప్పటి వరకు తగిన చర్యలు తీసుకోకపోవడపై చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా బాలికల వసతి గృహ భవనం కూడా పురాతనంగా ఉండటంతో మరమ్మత్తులు, రంగులు అత్యవసరమని తెలిపారు. కావున నిరూపయోగంగా ఉన్న ప్రభుత్వ గదులను వెంటనే మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని, అలాగే బాలికల వసతి గృహ అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని సంబంధిత మంత్రి, స్థానిక శాసనసభ్యులు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చైర్మన్ సూచించారు.

## ఎరువులు దుకాణాలు తనిఖీ చేసిన ఏడీఏ బాలాజీ నాయక్



**ముండ్లమూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీనివాస ఫర్టిలైజర్స్, మన గ్రోమోర్ సెంటర్ ఎరువులు షాపు లను దర్శి సహాయ వ్యవసాయ సంచాలకులు కే.బాలాజీ నాయక్ గురువారం తనిఖీ చేశారు. ఎరువులు లైసెన్స్‌లో ఓ ఫారమ్ అనుమతి లేని 12.4 టన్నుల ఎరువులు 3,40,520 విలువ గల ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగింది. ఎరువులు డీలర్లు మీ దగ్గర ఉన్న ఎరువులు వివరాలు స్టాక్ రిజిస్టర్‌లో ఎంటర్ చేసి రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు ఇవ్వాలని అదే విధంగా ఈ పాస్ యంత్రంలో ఉన్న స్టాక్ భౌతికంగా ఉన్న స్టాకు సమానంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్ అప్డేట్‌లో ఉంచుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఎరువులు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే అట్టి డీలర్లపై ఎరువుల నియంత్రణ చట్టం 1985ప్రకారం తగుచర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన స్క్వాడ్ ఆఫీసర్



**కొరిశపాడు , డిసెంబరు 18,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొరిసపాడు గ్రామంలోని ఎరువుల దుకాణాన్ని ఇంటర్నల్ స్క్వాడ్ ఆఫీసర్ కే సుదర్శన్ రాజు గురువారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో డీలర్ లైసెన్స్ కాలపరిమితిని పరిశీలించారు. అదేవిధంగా ఈ పోస్ట్ డి బి టి మిషన్ లో ఉన్న ఎరువుల క్లోజింగ్ స్టాక్ ను ఫిజికల్ బ్యాలెన్స్ స్టాక్ ను వెరిఫై చేశారు. ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం ఓ ఫామ్ లు లైసెన్స్ చేర్చకుండా ఎరువుల అమ్మి నయెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా డీలర్స్ ఏ రోజు అమ్మిన విక్రయాలను ఆ రోజే డి బి టి మిషన్‌లో నమోదు చేయించాలన్నారు. గూడెం లో ఉన్న సరుకును మిషన్లో బ్యాలెన్స్ స్టాకు తేడా లేకుండా ఎప్పటికప్పుడు సరిచూచుకోవాలన్నారు ఎటువంటి తేడాలు గుర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి నిబంధనల ప్రకారం ఎరువుల దుకాణాలను నిర్వహించాలనిసూచించారు. ఈ పరిశీలనలో మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది గోడౌన్ నిర్వాహకుడు కేశవరావు లు ఉన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మొక్కలు నాటించే కార్యక్రమం



**అద్దంకి , డిసెంబరు 18, ప్రభాతవార్త**

మేదరమెట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రోటరీ క్లబ్ సింగరకొండ మొక్కలు నాటించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు బాచిన శివధర పూర్ణచంద్ర మాట్లాడుతూ రోటరీ క్లబ్ అంటే ఏమిటి అవగాహన కలగడానికి పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంట్రాక్ట్ క్లబ్ వల్ల వారిలో స్నేహభావం ,సేవ తత్వం, నాయకత్వం లక్షణాలు, అలవాడతాయని, వారిలో సహజంగా మంచి పౌరులు లక్షణాలు ఏర్పడతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు మిత్రులు, ఇంట్రాక్ట్ క్లబ్ సభ్యులు,హై స్కూల్ విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తోట్టెంపోడి ఆంజనీదేవి , ఎర్రిబోయిన శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, తమ్మన శ్రీనివాసరావు పాల్గొని, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు.

## ఈ పోస్ మిషన్‌లో వాస్తవ నిల్వలు సరి చూసుకోవాలి





**అద్దంకి, డిసెంబరు 18,ప్రభాతవార్త**

ఈ పోస్ మిషన్‌లో వాస్తవ నిల్వలు సరి చూసుకోవాలని మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె.సుదర్శన రాజు తెలిపారు. అద్దంకి, కొరిశపాడు మండలాలలో ఎరువుల దుకాణాలు పై ఆకస్మిక తనిఖీ లు నిర్వహించారు.రైతులకు అమ్మిన ప్రతి ఎరువులు ఈ పోస్ మిషన్ లో నమోదు చేయాలని, లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి ఎరువులు జిల్లాకు రావని తెలిపారు. రెండు మండలాల్లో ఈ పోస్ మిషన్‌కి,వాస్తవ నిల్వలుకి సరిపోయాయి అని తెలిపారు.తనిఖీలలో అద్దంకి మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ, కొరిశపాడు వ్యవసాయాధికారి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## మణికేశ్వరం గ్రామంలో పర్యటించిన గుండ్లకమ్మ ప్రాజెక్టు అధికారులు



**అద్దంకి, డిసెంబరు 18,ప్రభాతవార్త**

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో కందుల ఓబుల్‌రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామమైన మణికేశ్వరంలో గురువారం ప్రాజెక్టు అధికారులు రెవెన్యూ ఇన్స్పెక్టర్ అరుణ, సర్వేయర్ కోటంరాజు పర్యటించారు,నివేశ స్థలాలు ఎందరికి రావాలి,పునరావాస కాలనీలో మౌలిక వసతులు తదితర అంశాలపై నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా గ్రామంలోని ఎస్సీ సామాజిక వర్గం వారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కొంతమందికి నివేశస్థలాలు కేటాయింపు జరిగి ఇళ్ళ పట్టాల పంపిణీ చేయలేదని. భూసేకరణ పనులు వేగవంతం చేసి, ముంపు కు గురైన నిర్వాసితులు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బడావలి,మేకల ఆదినారాయణ,మాథ్యూస్, అబ్రహం, సుధా, ఫకీర్,కాలేషా, ప్రకాష్, విఆర్ఓ ధారవి తదితరులు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



**దర్శి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని రాజంపల్లి గ్రామంలోని ఎరువుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ అండ్ మార్కాపురం ఏడీఏ బాలాజీ నాయక్, దర్శి మండల వ్యవసాయాధికారి రాధాతో పాటు తనిఖీ చేయడం జరిగింది. షాపులకు సంబంధించిన లైసెన్స్ కాలపరిమితి,ఓ ఫారం పొందుపరచుట జరిగిందా లేదా,ఈ పాస్ మెషిన్‌లోని స్టాక్,స్టాక్‌రిజిస్టర్,గ్రౌండ్ బ్యాలెన్స్ నిల్వలను లెక్కించటం జరిగిది.ఓ ఫారం ఉండి,కాలపరిమితి చెల్లిపోయిన 17.3 మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వలు, రూ.6,12,250 విలువ గల స్టాక్‌కు స్టాప్ సేల్ ఇవ్వడం, డీబీటీ చేయని నిల్వలను వెంటనే క్రమబద్ధీకరించాలని తెలిపారు.

## నూతన ఇన్సూరెన్స్ బిల్లు ప్రజలను రక్షించేది కాదు భక్షించేది

**- ఎల్ఐసీ ఏవోఐ నెల్లూరు డివిజన్ కార్యదర్శి బి.వెంకటరావు**




**దర్శి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన సబ్ కా బీమా సబ్ కా రక్ష బిల్లు ఆచరణలో ప్రజలను భక్షిస్తుందని ఎల్ఐసీ ఏవోఐ నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటరావు విమర్శించారు. ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతిస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం దర్శి ఎల్ఐసీ శాటిలైట్ బ్రాంచ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు అమలులో ఉన్న ఇన్సూరెన్స్ చట్టాల వల్ల ప్రజలు ఎల్ఐసీలో పెట్టే డబ్బులకు భరోసా ఉందన్నారు. నూతన ఇన్సూరెన్స్ బిల్లు చట్టంగా మారితే ఇన్సూరెన్స్ కంపెనీలు ప్రజల నుండి సేకరించే డబ్బులకు ఎటువంటి భద్రత ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి వ్యతిరేకంగా అన్ని ప్రజా సంఘాలను కలుపుకుని పోరాటాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్లు డీవీ రెడ్డి, ఏడుకొండలు, గురుస్వామి, ఏవోఐ నాయకులు రాగిపిండి రామకోటిరెడ్డి, షేక్ కాలే భాష, కేవీ పిచ్చయ్య, సీఐటీయు నాయకులు ఉప్పు నారాయణ, చిట్ల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కేఎస్ఎస్ సభ్యుల సమావేశంలో పాల్గొన్న బొల్లా నరసింహారావు



**పామూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

పామూరు స్థానిక అనిల్ గార్డెన్స్ నందు నిర్వహించిన 276 బూత్ ఇన్‌చార్జి ఎం.మధు ఆధ్వర్యంలో నిర్వహించిన కేఎస్ఎస్ సభ్యుల సమావేశంలో పాల్గొన్న పామూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేఎస్ఎస్ సభ్యులే రథసారథులుగా పార్టీకి వెన్నుముకగా నిలబడాలని కేఎస్ఎస్ సభ్యులు కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రతి ఇంటికి తిరిగి తెలియజేయాలని, రేపు జరిగే సంస్థాగత ఎన్నికలకు కేఎస్ఎస్ సభ్యులే సైనికుల్లా పని చేయాలని ప్రతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ డీవీ మనోహర్, కనిగిరి నియోజకవర్గ మాజీ యువత అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు, ఉప్పలపాటి హరిబాబు, పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు, రాజకీయ విశ్లేషకులు సీనియర్ నాయకులు కోటి గుంపల నాయబ్ రసూల్, కేఎస్ఎస్ సభ్యులు పి.భాగ్యలక్ష్మి,యాదాల పద్మ,పి.మహాలక్ష్మి, మెంటా నాగేశ్వరి,దర్శి కన్యాకుమారి, మొగులూరి మధు, సోమిశెట్టి సత్యం,కృష్ణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సింగరకొండ స్వామివారి ప్రతిమ మంత్రికి బహుకరణ



**అద్దంకి, డిసెంబరు 18,ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆయన క్యాంపు కార్యాలయంలో కార్పెంటర్ వెంజెండ్ల ఆంజనేయులు తయారు చేసిన సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి ప్రతిమను మంత్రికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ ఆంజనేయులుతో పాటు టిడిపి నాయకులు సందిరెడ్డి రమేష్, కౌన్సిలర్ నాగరాజు, తదితరులు వున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**వేటపాలెం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

వేటపాలెం పోలీసుస్టేషన్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం ఎస్సై పెనుమాల జనార్ధన్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎవరికి తీసిపోరు,సమాజంలో వారికి సమాన హక్కులు, అవకాశాలు,గౌరవం లభించాలంటూ పిలుపునిచ్చారు. నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి ఆధ్వర్యంలో ఎస్సై జనార్ధన్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా కేక్ తినిపించి హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల సమస్యలు, వారి హక్కుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఇరుపని వెంకటేశ్వర్లు, సాలెహ్,రవితేజ,అనిల్‌నాయుడు, కృపారావు,మందారపు బసవమ్మ,కే.అవ్వమ్మ, భాస్కర్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

**- సీపీఎం డిమాండ్**



**నాగులుప్పలపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా నాయకులు జే.జయంతిబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అమ్మనబ్రోలులో గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాల కొరకు కొనుగోలు చేసిన భూముల వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జయంతిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సుమారు కోటి రూపాయలు వెచ్చించి 7 ఎకరాలు భూమిని కొనుగోలు చేసిందని, దాంతో పేదలకు పట్టాలు ఇచ్చేందుకు అర్హుల జాబితా తయారు చేశారు.ఆ జాబితాలో అవకతవకలు ఉన్నాయని, అప్పట్లో రాజకీయ కారణాలతో కోర్టును ఆశ్రయించారు. తద్వారా పట్టాలు పంపిణీ ఆగిపోయింది. అప్పటి నుండి అవకతవకలను సరి చేసి పేదలకు పట్టాలు ఇవ్వవలసి ఉండగా గత ప్రభుత్వం మూడు సంవత్సఆలు కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలవుతున్నా వాటి ఊసే పట్టించుకోలేదని విమర్శించారు. దాంతో పేదలు ఇళ్ల స్థలాలు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్క ప్లాంటు కొనుగోలు చేయాలన్నా 3 నుండి 4 లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల్లో సుమారు 300 మంది పేదలకు పట్టాలు ఇచ్చేందుకు అవకాశం ఉన్నా ప్రభుత్వం ఆ వైపుగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. దాంతో కోటి రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని లేనిచో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పేదలందరిని ఐక్యం చేసి ఇళ్ల పట్టాలు ఇచ్చే వరకు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్, స్టాలిన్, సుందరయ్య, ప్రభుదాసు, ప్రసన్న, గురిజాల సుబ్బయ్య, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ మ్యాపింగ్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

**సీఎస్‌పురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

స్వామిత్వ మ్యాపింగ్‌ను సచివాలయ సిబ్బంది త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. స్వామిత్వ మ్యాపింగ్, ఆస్తుల రికార్డులు, ఇంటి పన్నుల వసూళ్లు, నాన్ టాక్స్ ఎంట్రీ, శానిటేషన్, చెత్త సేకరణ, క్లాప్ మిత్ర రెమ్యూనరేషన్, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రతి గ్రామంలో రోజు వారి శానిటేషన్ పనులు చేపట్టాలని, స్వామిత్వ మ్యాపింగ్ డేటా ఆప్డేట్‌లు ఖచ్చితంగా పూర్తి చేయాలని చెత్త కుప్పలు రోడ్లపై ఉండకూడదని, స్వర్ణ పంచాయతీ వెబ్ పోర్టల్ ద్వారా ఇంటి పన్నులు 100 శాతం వసూళ్లు చేయాలని, క్లాప్ మిత్రలకి జీతాలు ఎప్పటికప్పుడు చెల్లించాలని గ్రామాలలో శుభ్రతను మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఎం.వెంకట రమణయ్య, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## కొట్టే మల్లిఖార్జున తండ్రి దశదినకర్మలో పాల్గొన్న టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్



**దర్శి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

దర్శి పట్టణంలోని టీడీపీ నాయకులు కొట్టే మల్లిఖార్జున(మల్లి) తండ్రి కొట్టే తిరుపతయ్య ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందగా గురువారం పెద్ద కర్మ కార్యక్రమం సందర్భంగా దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులో గల శ్రీనివాస పద్మావతి కళ్యాణ మండపం నందు కి.శే కొట్టే తిరుపతయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత్‌తో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్నా, కాట్రాజు నాగరాజు, కౌన్సిలర్లు, దర్శి నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి శ్రేణులు ఉన్నారు.

## ఉగ్రకి శుభాకాంక్షలు తెలిపిన అంబటి వెంకటేశ్వర్లురెడ్డి



**దర్శి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన దర్శి టీడీపీ నాయకులు అంబటి చిన్న వెంకటేశ్వర్లురెడ్డి.ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో పదవుల్ని అధిరోహించాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కృతిఫౌండేషన్ నిత్యవసర సరుకులు అందజేత



**దర్శి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

పట్టణంలోని ఎరుకల కాలనీ ఆటో నగర్ కు చెందిన డయాలసిస్ పేషెంట్ వారి ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో కృతి ఫౌండేషన్‌ను సహాయం కోరగా ఫౌండేషన్ సభ్యులు ఒక నెలకు సరిపడా బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయాలు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు కోఆర్డినేటర్ నండూరి సైదులు, ముండ్లమూరు కో ఆర్డినేటర్ డేవిడ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా టీడీపీ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన కూరాకు వెంకట్



**హనుమంతునిపాడు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని టీడీపీ మండల నాయకులు కూరాకు ఫైనాన్షియల్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ కూరాకు వెంకట్ ఆకాంక్షించారు. ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో కూరాకు వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చారిత్రక ఆనవాల నిలయం ఇడమకల్లు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం

**కొమరోలు, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఇడమకల్లులోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అనేక చారిత్రక ఆనవాళ్లకు నిలయంగా నిలుస్తుంది. కొమరోలు మండలంలోని ఇడమకల్లు కొండపైన ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని 15వ శతాబ్దంలో శ్రీ విద్యారణ్య స్వాములవారి ప్రోద్భలంతో హరిహరరాయలు, బుక్కరాయలు నిర్మించారని ప్రతీతి.ఈ దేవాలయం మండలంలోని అతి పురాతన ఆలయంగా గ్రామస్తులు చెబుతారు. దేవాలయంలో కొండపై ఉన్న 15వశాతాబ్దవు శిలాశాసనం శిల్పాలు, శాసనాలు చూపరులను ఇట్టే ఆకర్శిస్తాయి.దేవాలయం కొండపై సహజసిద్ధంగా ఏర్పడ్డ ఏకశిల రాయి ఏదోసందేశాన్ని తనలో ఇమర్చుకున్నట్లు కనిపిస్తుందని ఆధ్యాత్మివేత్తలు చెబుతారు. గతంలో ఇక్కడ కొన్ని శాసనాలను పురావస్తుశాఖ ద్వారా పరిశీలించేందుకు కర్నూలుకు తరలించారు. ప్రతి శనివారం ప్రజలు దేవాలయంలో పూజలు నిర్వహిస్తారు.

# విబి జి రామ్‌జి బిల్లుకు లోక్‌సభ సై



● ఉపాధి హామీ చట్టం రద్దు పట్ల సభ్యుల తీవ్ర ఆందోళన ●ప్రతులను చించేసిన విపక్షాలు ● స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం ● సభాసంప్రదాయాలు పాటించాలని వినతి ● విపక్షాల ఆరోపణలను తిప్పికొట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ● సభ నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్‌గ్రామీణ్ (విబి జి రామ్ జి) పేరుతో రూపొందించిన ఈ బిల్లుపై గురువారం సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డిఎంకే నాయకులు టిఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జి రామ్‌జి బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడంఅంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు.

మరోవైపు జి రామ్‌జి బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీచేసిన వ్యాఖ్యలనుసైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారాయన. ఎంజిఎన్‌ఆర్ ఇజిఎ అవినీతి సాధనం తప్ప మరొకటి కాదని, అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓంబిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది'. అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని చెప్పారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించిపడేశారు. వీరిఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. అనంతరం సభను వాయిదా వేశారు.

సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జి రామ్‌జి బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. "బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశంఉంది. ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ పథకం పేదలకు అండగాఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది"అంటూ కేంద్రప్రభుత్వం తీరుపై ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.

కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. మీకు వ్యతిరేకించే హక్కుఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తనసరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారుచేయడం, స్పీకర్‌పై విసరడంసరికాదు. దేశంలోనేఅతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్‌పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ హే రామ్ అనే అన్నారు అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.



## యుట్యూబర్ ఇంట్లో ఇడి సోదాలు

### కోట్ల విలువైన కార్లు సీజ్

### పిఎంఎల్‌ఎ కింద కేసు నమోదు

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ యూట్యూబర్ ఇంట్లో సోదాలు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ యాప్‌ల ద్వారా కోట్ల రూపాయలు సంపాదించినట్లు అందిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేసినట్లు తెలిపింది. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌కు చెందిన అనురాగ్ ద్వివేది అనే యూట్యూబర్ ఇంట్లో సోదాలు నిర్వహించి లంబోర్ఘిని ఉరుస్, బీఎండబ్ల్యూ జెడ్4, మెర్సిడెస్ బెంజ్ వంటి తొమ్మిది ఖరీదైన స్పోర్ట్స్ కార్లను స్వాధీనం చేసుకుంది.

అనురాగ్ తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా 'స్కై ఎక్స్ఛేంజ్' వంటి పలు నిషేధిత బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసేవాడని ఇడి అధికారులు తెలిపారు. దేశంలో ఆన్‌లైన్ బెట్టింగ్ చట్టవిరుద్ధమైనప్పటికీ, అతని ప్రచార వీడియోలు చూసి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ యాప్‌లలో చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ యాప్‌ల ద్వారా వచ్చిన అక్రమ సంపాదనను మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) కింద దర్యాప్తు చేస్తున్నారు. హవాలా ఆపరేటర్లు, బినామీ బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్స్), మధ్యవర్తుల ద్వారా నగదు రూపంలో చెల్లింపులు స్వీకరించినట్లు అధికారులు గుర్తించారు.

ఈ డబ్బును చట్టబద్ధమైనదిగా చూపించేందుకు ప్రయత్నిస్తూ లగ్జరీ కార్లు, ఇతర ఖరీదైన వస్తువులు కొనుగోలు చేసినట్లు తేలింది. అంతేకాకుండా, ఈ అక్రమ సంపాదనతో దుబాయ్‌లో స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు కూడా ఇడి దర్యాప్తులో వెల్లడైంది. ఈ నెట్‌వర్క్‌పై పశ్చిమ బెంగాల్ పోలీసులు కూడా సిలిగురిలో సోదాలు నిర్వహించారు. సోను కుమార్ ఠాకూర్, విశాల్ భరద్వాజ్ అనే మరో ఇద్దరు నిందితులను గుర్తించారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరు ఉన్నారు, ఎంత మొత్తం అక్రమంగా సంపాదించారనే కోణంలో ఇడి దర్యాప్తు ముమ్మరం చేసింది.



## ఎఐ రాక... అందరికీ మంచిదే

### - ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 18:** టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న వేళ... ఎఐ రాకతో అందరికీ మంచే జరుగుతుందని ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ప్రజలు డబ్బు ఆదా చేసుకోవాల్సిన అవసరమే ఉండదని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో "యూనివర్సల్ హై ఇన్‌కమ్" (అందరికీ అధిక ఆదాయం) అందుబాటులోకి వస్తుందని మస్క్ జోస్యం చెప్పారు. ఎఐ, రోబోటిక్స్ రంగాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పుల వల్ల పేదరికం పూర్తిగా తొలగిపోతుందని, సంప్రదాయ ఉద్యోగాల అవసరం కూడా తగ్గుతుందని పునరుద్ఘాటించారు. ఉత్పాదకత విపరీతంగా పెరిగితే, గాలి మాదిరిగానే డబ్బే అసంబద్ధంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

అయితే, మస్క్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన వ్యక్తి, ఇతరులకు డబ్బు దాచుకోవద్దని సలహా ఇవ్వడం విడ్డూరంగా ఉందని పలువురు నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. "అన్నీ ఉచితంగా లభిస్తే, వస్తువులను ఉత్పత్తి చేయడానికి ఎవరికి ప్రోత్సాహం ఉంటుంది?" అని ఒకరు ప్రశ్నించగా, "అందరికీ ఆదాయం వచ్చినా, అధిక ఆదాయం అనే నిర్వచనం ఎప్పటికప్పుడు మారుతూనే ఉంటుంది" అని మరొకరు అభిప్రాయపడ్డారు.

## బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు భారత్‌కు

● అధికారికంగా జనవరి 1న స్వీకరణ ● బదలీ చిహ్నం అందించిన బ్రెజిల్




**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** బ్రిక్స్ అధ్యక్ష పదవి తాజాగా భారత్‌కు దక్కింది. బ్రెజిల్ నుండి భారత్‌కు ఈ బాధ్యత బదలీ అయ్యింది. 2026 జనవరి 1న భారత్ అధికారికంగా బ్రిక్స్ అధ్యక్షపదవిని చేపట్టనుంది. బ్రిక్స్ అధ్యక్ష పదవి బదిలీచిహ్నాల ద్వారా బ్రెజిల్ బలమైన సందేశాన్ని అందించింది. 2024లో రష్యా నుండి అందుకున్న ఉక్కు సుత్తి తర్వాత, బ్రెజిల్ అమెజాన్ రెయిన్‌ఫారెస్ట్ నుండి రీసైకిల్‌చేసిన కలపతో తయారు చేసిన సుత్తిని భారత దేశానికి బహూకరించింది. బ్రెజిల్‌కు చెందిన బ్రిక్స్ ప్రతినిధి మౌరిసియో లిరియో మాట్లాడుతూ, ఈచిహ్నం స్థిరమైన అభివృద్ధి, భాగస్వామ్యాల బలం, భారతదేశ నాయకత్వంపై విశ్వాసాన్ని సూచిస్తుందని అన్నారు. డిసెంబర్ 11-12 తేదీలలో బ్రెసిలియాలో నిర్వహించిన బ్రిక్స్ షెర్పాస్ సమావేశం, కేవలం ప్రతీకాత్మక అంశాలపై కాకుండా, నిర్దిష్ట పురోగతిని సమీక్షించడంపై దృష్టి సారించింది. 2025 వరకు బ్రెజిల్ అధ్యక్ష పదవిలో సాధించిన విజయాలను 11సభ్యదేశాల ప్రతినిధులు సమీక్ష నిర్వహిం చారు. బ్రెజిల్ విదేశాంగమంత్రి మౌరో వియెరామాట్లాడుతూ, బ్రిక్స్ ఔచిత్యాన్ని ఇకపై కేవలం దౌత్య ప్రకటనలద్వారా కొలవలేమని, సాధారణ ప్రజల జీవితాలపై దానినిజమైన ప్రభావంద్వారా ఆధారపడి ఉంటుందని అన్నారు.

## నాకిష్టమైన పదం టారిఫ్స్

### 10 నెలల్లో 8 యుద్ధాలు ఆపా: అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**వాషింగ్టన్, డిసెంబరు 18:** ఇంగ్లీష్ భాషలో నాకు అత్యంత ఇష్టమైన పదం 'టారిఫ్స్' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఆ టారిఫ్‌లతోనే తాను అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఎనిమిది యుద్ధాలను ఆపానని పేర్కొన్నారు. సుంకాల వల్లే ఇది సాధ్యమైందని ట్రంప్ పునరుద్ఘాటించారు. తన ముందు అధ్యక్షుడిగా ఉన్న జో బైడెన్ దేశాన్ని గందరగోళ పరిస్థితుల్లోకి నెట్టి తన చేతుల్లో పెట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు.దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన 79 ఏళ్ల ట్రంప్ తన ప్రభుత్వ 2026 అజెండాను ఆవిష్కరించారు. కెనడా, మెక్సికో, భారత్ వంటి దేశాలపై విధించిన టారిఫ్‌ల వల్లే అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందని సమర్థించుకున్నారు. "టారిఫ్‌ల వల్ల మేం అనుకున్నదానికంటే చాలా ఎక్కువ డబ్బు సంపాదించాం" అని తెలిపారు. వలసలు, ద్రవ్యోల్బణం వంటి సమస్యలకు బైడెన్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. తాను అధికారం చేపట్టే నాటికి దేశం గందరగోళంలో ఉంది. ఇప్పుడు దాన్ని నేను సరిదిద్దుతున్నాని ట్రంప్ పేర్కొన్నారు.

## వివాహ వివాదం.. తల్లిదండ్రులను చంపి, ముక్కలుగా నరికిన కిరాతకుడు

### ఉత్తర ప్రదేశ్‌లో దారుణం



**లక్నో, డిసెంబరు 18:** ముస్లిం భార్య వల్ల వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తి అత్యంత దారుణా నికి పాల్పడ్డాడు. గ్రైండింగ్ రాయితో తల్లిదండ్రు లను కొట్టిచంపాడు. మృతదేహాలను ముక్కలుగా నరికాడు. ఆభాగాలను సిమెంట్ సంచుల్లో పట్టు కెళ్లినదిలోపడేశాడు. వృద్ధదంపతుల మిస్సింగ్‌పై దర్యాప్తుచేసిన పోలీసులు చివరకు నిందితుడిని అరెస్టుచేశారు. యుపిలోని జౌన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 62 యేళ్ల శ్యామ్ బహదూర్ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి. 60 యేళ్ల భార్య బబితతో కలిసి అహ్మద్‌పూర్‌లో నివసిస్తున్నాడు. వారికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా, ఐదేళ్లకిందట ఇంజినీర్ అయినకొడుకు అంబేష్ కోల్‌కతాకు చెందిన ముస్లిం మహిళను పెళ్లిచేసుకున్నాడు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. అయితే కొడుకు మతాంతర వివాహాన్ని తల్లి దండ్రులు అంగీకరించలేదు. ముస్లిం భార్యను విడిచిపెట్టాలని కొడుకుఅంబేష్‌కు తండ్రి తెగేసి చెప్పాడు. దీంతో ఈ విషయమై చాలాకాలంగా ఆ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. మరోవైపు ముస్లిం భార్యను వదిలేయాలని అంబేష్ నిర్ణయించాడు దీనికి ఆమెకూడా అంగీకరించింది. భరణం కింద రూ. 5లక్షలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో అంబేష్ మూడు నెలల కిందట కోల్‌కతానుంచి సొంత గ్రామానికి చేరుకున్నాడు. తల్లిదండ్రుల ఇంట్లో ఉంటున్నాడు. భార్యకు భరణంఇచ్చేందుకు రూ.5లక్షలు ఇవ్వాలని తల్లిదండ్రులతో గొడవ పడుతున్నాడు. ఈనెల 8న డబ్బువిషయమై తల్లిదండ్రులు, అంబేష్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన అతడు గ్రైండింగ్ రాయిలో తల్లి బబితతలపై కొట్టడంతో ఆమె కుప్పకూలిపోయింది. ఇదిచూసి తండ్రి శ్యామ్ ఆందోళన చెందాడు అరిచి స్థానికులను అప్రమత్తం చేశాడు. అయితే అదే గ్రైండింగ్‌రాయితో తండ్రితలపై పలు మార్లు కొట్టిచంపాడు. తర్వాత మృతదేహాలను రంపంతోనరికాడు. సిమెంట్ సంచుల్లో శరీరభాగాలను మూటకట్టి కారులో తీసుకెళ్లి సమీపంలోని నదిలో పడేశాడు.



## సూపర్ పవర్ అంత ఈజీ కాదు

### ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** భారతదేశం సూపర్ పవర్ హోదా వైపు దూసుకుపోతున్నప్పటికీ, ఇంకా చేయాల్సిన పని చాలా ఉందని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ, రాబోయే 30 సంవత్సరాల కాలంలో దేశ ప్రజలందరూ ఎంతో కష్టపడినప్పుడే ఆ లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని అన్నారు. ప్రస్తుతం మనంసాధిస్తున్న వృద్ధిని చూసి అలసత్వం ప్రదర్శించరాదంటూ ఉద్యోగ, నైపుణ్య కల్పనలోను, నాణ్యమైన విద్య, ఉత్పాదకత వంటి విషయాల్లోను ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. ప్రస్తుత వృద్ధి గణాంకాలు చూసి మనం ఆర్థిక బలంగా ఉన్నట్టు భావించకూడదని వ్యాఖ్యానించారు. భారతదేశం సూపర్ పవర్‌కాదని, అలా అనుకోవడం పరిణతి లేనితనానికి నిదర్శనమని రాజన్ అన్నారు.

## బెల్జియం కోర్టులో మెహుల్ చోక్సీకి పెద్ద షాక్

### త్వరలోనే భారత్‌కు అప్పగింత



**బ్రస్సెల్స్, డిసెంబరు 18:** పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.13 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు, వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి బెల్జియంలో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. భారతదేశానికి తనను అప్పగించకుండా నిలువరించాలంటూ దాఖలు చేసిన అప్పీల్‌ను బెల్జియంలోని అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ కసేషన్ తిరస్కరించింది. భారత్‌లో తనకు న్యాయం దక్కదని, తీవ్రంగా హింసకు గురి చేస్తారని చోక్సీ చేసిన వాదనలకు ఎలాంటి ఆధారాలు లేవని న్యాయస్థానంస్పష్టంచేసింది. చోక్సీపై భారత్‌లో కోర్టులు సక్రమంగా పనిచేస్తున్నాయి. అతడికి అన్యాయం జరిగే అవకాశంలేదని పేర్కొంది. అలాగే, అతడు ప్రస్తావించిన 'ఫ్లాగ్రంట్ డినైల్ ఆఫ్ జస్టిస్', హింస, అవమానకరమైన ప్రవర్తనకు సంబంధించిన ఆరోపణలు నమ్మదగినవిగా లేవని స్పష్టం చేసింది. అప్పీల్‌ను తిరస్కరించడమేకాకుండా, చోక్సీకి 104 యూరోల జరిమానా కూడా విధించింది. అయితే, అంతకుముందు అంట్వెర్ప్ కోర్ట్ ఆఫ్ అప్పీల్‌లోని ఇండిక్ట్‌మెంట్ ఛాంబర్ ఇచ్చిన తీర్పును కోర్ట్ ఆఫ్ కసేషన్ సమర్థించింది. మెహుల్ చోక్సీ సమర్పించిన పత్రాలు, భారత్‌లో అతడికి వాస్తవంగా తీవ్రమైన ప్రమాదం ఉందని నిరూపించేందుకు సరిపోవని ఇప్పటికే దిగువ కోర్టు తేల్చింది. కోర్టు ఆఫ్ కసేషన్ పాత్ర చట్టం సరిగ్గా అమలైందా? న్యాయపరమైన ప్రక్రియలు పాటించబడ్డాయా?అన్నదాన్ని మాత్రమే పరిశీలించడమేనని స్పష్టంచేస్తూ, ఈకేసులో ఎలాంటి చట్టపరమైన లోపాలు లేవని వెల్లడించింది.

ఇక, మెహుల్ చోక్సీ తన అప్పీల్‌లో ఆంటిగ్వా నుంచి తనను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారన్న ఆరోపణలు, ఇంటర్‌పోల్ రెడ్ నోటీసు తొలగింపు, మీడియా కథనాలు, భారత్‌లో న్యాయమైన విచారణ జరగదన్న వాదనలను ప్రస్తావించాడు. అయితే, 2022 నవంబరులో ఇంటర్‌పోల్‌కు చెందిన సిసిఎఫ్ అతడి పేరును రెడ్ నోటీసు జాబితా నుంచి తొలగించి నప్పటికీ, అది ఈ కేసుపై ప్రభావం చూపదని బెల్జియం కోర్టు స్పష్టంచేసింది. మొదటిసారి అన్ని వివరాలు సమర్పించక పోయినా, అప్పీల్ దశలో పూర్తి వాదనలు వినిపించే అవకాశం లభించినందున చోక్సీ హక్కును ఉల్లంఘించబడలేదని తెలిపింది. కాగా, ముంబై ప్రత్యేక కోర్టు 2018 మే, 2021జూన్‌లో జారీచేసిన అరెస్టువారెంట్లు చెల్లుబాటవుతాయని ఇప్పటికే బెల్జియంలోని దిగువ కోర్టులు తేల్చిన విషయాన్ని కోర్ట్ ఆఫ్ కసేషన్ మరోసారి ధ్రువీకరించింది.

కాగా, బెల్జియం కోర్టు ఇచ్చిన తీర్పుతో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని భారత్‌కు అప్పగించే ప్రక్రియకు మార్గంసుగమమైంది. అయితే, చోక్సీ 2018 జనవరిలో, పిఎన్‌బి కుంభకోణం వెలుగులోకి రావడానికి కొద్ది రోజుల ముందే భారత్‌ను విడిచిపెట్టాడు. ఈ కేసులో సిబిఐ ఆరోపణల ప్రకారం.. మొత్తం రూ. 13 వేల కోట్ల స్కాం కేసులో చోక్సీ ఒక్కరే రూ.6,400 కోట్లను కాజేశాడు. భారత్ అభ్యర్థనమేరకు 2018 డిసెంబరులో ఇంటర్‌పోల్ అతడి పేరును రెడ్ నోటీసులో చేర్చింది. 2024 ఆగస్టు 27న భారత్ బెల్జియంకు అధికారికంగా చోక్సీ అప్పగింత అభ్యర్థన పంపింది. విచారణ సమయంలో అతడి భద్రత, మానవ హక్కులు, వైద్య అవసరాలు, జైలు సదుపాయాలపై బెల్జియంకు ఇండియా హామీలు కూడా ఇచ్చింది. తాజా తీర్పుతో చోక్సీ భారత్‌కు రప్పించే ప్రయత్నాలకు మరింత బలం చేకూరినట్టయింది.

## సంక్షిప్తంగా..

### బంగ్లాదేశ్‌లో మరో రెండు భారత వీసా కేంద్రాలు మూసివేత

**ఢాకా, డిసెంబరు 18:** పొరుగు దేశమైన బంగ్లాదేశ్‌లో మరో రెండు భారత వీసా కేంద్రాలు మూతపడ్డాయి. రాజ్‌షాహి, ఖుల్నాలోని వీసా కేంద్రాలను భారత్ మూసేసింది. రాజధాని ఢాకాలోని వీసా కేంద్రాన్ని ఇప్పటికే భారత్ మూసివేసిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ నాయకులు, అసాంఘిక శక్తుల నుంచి బెదరింపులు నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా వీసా కేంద్రాలను భారత్ మూసివేసింది. భద్రతా పరిస్థితుల దృష్ట్యా రాజ్‌షాహి, ఖుల్నాలోని వీసా కేంద్రాలను మూసివేస్తున్నాం. వీసా దరఖాస్తు కోసం గురువారం బుక్ అయిన అపాయింట్‌మెంట్ స్లాట్‌లను మరో తేదీకి మారుస్తాం' అని భారత్ ప్రకటించింది. మరోవైపు ఢాకాలోని జమున ఫ్యూచర్ పార్క్‌లో భారత వీసా అప్లికేషన్ సెంటర్ భారత్ బుధవారం మూసివేసిన విషయం తెలిసిందే.

### బంగ్లాలో రాజకీయ సంక్షోభం భారత్‌కు ముప్పే: వాజిద్

**ఢాకా, డిసెంబరు 18:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్‌వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో రాజకీయ సంక్షోభం భారత్‌కు పెద్ద ముప్పు అని పేర్కొన్నారు. ఆ దేశంలో ఇప్పటికే ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నెలకొన్నాయని ఆరోపించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సాజిబ్‌వాజేద్ ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే యేడాది ఫిబ్రవరిలో బంగ్లాలో ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. దీనిపై స్పందిస్తూ.. ప్రజాస్వామ్యాలను అణగదొక్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ మార్పు భారత భద్రతపై ప్రత్యక్షమైన ప్రభావం చూపనుందన్నారు.

### క్షమాపణ చెప్పకపోతే చంపేస్తానని సిఎం నితీష్‌కు వార్నింగ్

**పాట్నా, డిసెంబరు18:** బీహార్‌లో హిజాబ్ వ్యవహారం ముదురుతోంది. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ వ్యవహారశైలిని ఇప్పటికే విపక్ష పార్టీలు దుమ్మెత్తిపోస్తుంటే ఇప్పుడు దాయాది దేశానికి చెందిన ఓ గ్యాంగ్‌స్టర్ బెదిరింపులకు దిగాడు. పాకిస్థాన్‌కు చెందిన ఒక గ్యాంగ్‌స్టర్ షాజాద్ భట్టి వీడియో సందేశం ద్వారా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ను హెచ్చరించారు. వైద్యురాలి హిజాబ్‌ను తొలగించినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాడు. లేదంటే చంపేస్తానంటూ బెదిరించాడు రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తిస్తాడా? అని ప్రశ్నించాడు. తక్షణమే క్షమాపణ చెప్పాలని కోరాడు. చెప్పకపోతే పరిణామాలు తీవ్రంగా ఉండవచ్చని వార్నింగ్ ఇచ్చాడు. గ్యాంగ్‌స్టర్ వీడియోను పరిశీలిస్తున్నట్లు బీహార్ డిజిపి వినయ్‌కుమార్ అన్నారు. వీడియోపై పాట్నా డిజి స్థాయిలో విచారణ జరుగుతోందని మిగతా విషయాలు తర్వాత పంచుకుంటామని చెప్పారు.

### ఓల్డ్ కార్లకు ఢిల్లీలో నో ఎంట్రీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 18**: ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. ముఖ్యంగా పాత వాహనాల విషయంలో ఎలాంటి మినహాయింపులకు తావివ్వడం లేదు. ఢిల్లీ సరిహద్దులతో పాటు నగరంలోనూ వివిధ ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. బీఎస్ 4, ఆపై ప్రమాణాలు ఉన్న వాహనాలకు తప్ప మిగతా వాహనాలను ఢిల్లీలోకి అనుమతించడం లేదు. పాత వాహనాలతో వచ్చే వారికి భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తున్నారు. బిఎస్ 3 కార్లలో వచ్చే వారికి రూ.20 వేలు ఫైన్ వేస్తామని హెచ్చరిస్తున్నారు. జరిమానా తప్పించుకోవాలంటే సరిహద్దు నుంచే వెనక్కి వెళ్లిపోవాలని ఆదేశిస్తున్నారు. పోలీసుల తనిఖీలతో ఢిల్లీ, ఫరీదాబాద్ వాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలుష్య నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి తాము మూల్యం చెల్లించాల్సి వస్తోందని వాపోతున్నారు.

### ఇమ్రాన్ ఖాన్ చెల్లెళ్లపై ఉగ్ర కేసు

**ఇస్లామాబాద్, డిసెంబరు 18:** పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ చెల్లెళ్లపై అక్కడి పోలీసులు యాంటీ టెర్రరిస్ట్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఇమ్రాన్‌ను కలుసుకోవడానికి అధికారులు నిరాకరించడంతో ఆయన సోదరీమణులు అడియాలా జైలు ముందు ఆందోళన చేయగా పోలీసులు వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వారితో పాటు పిటిఐ నేతలు, కార్యకర్తలపైన కేసు నమోదు చేసినట్లు రావల్పిండి పోలీసులు తెలిపారు. పాకిస్థాన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 120బి (నేరపూరిత కుట్ర) ఆరోపణలు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇటీవల ఇమ్రాన్ ఖాన్ జైలులో చనిపోయారని ప్రచారం జరిగింది. దీంతో ఆయన కుటుంబ సభ్యులతో పాటు పార్టీ నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే ఇమ్రాన్ ఖాన్‌ను ఉంచిన రావల్పిండిలోని అడియాలా జైలు ముందు ఆందోళనకు దిగారు.

19-12Pg6exHMNWJQE 10_19-12Pg6exHMNWJQE.qxd 18/Dec/25 11:14 PM Page 1



# దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కు నైపుణ్య శిక్షణ

## - ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి : మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ కి సాధికారత, నైపుణ్యం పెంపునకు, ఉపాధి కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని దివ్యాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. 21 సెంచరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సహకారంతో దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కి ఆన్లైన్ ఎంవర్మమెంట్ స్కిల్ డెవలప్ మెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంత్రి డా.స్వామి వెలగపూడి సచివాలయంలో గురువారం నాడు జూమ్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... .రాష్ట్రంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్‌కి నైపుణ్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోటీ పరీక్షలకు అవసరమైన సబ్జెక్టు బోధనతో పాటు డిజిటల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరీర్ గైడెన్స్, మెంటార్ షిప్ పై శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ శిక్షణ వారిలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉపాధి, ఉద్యోగకాశాలకు బాటలు వేసేందుకు దోహదపడుతుందన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు 7 వరాలు ప్రకటించారన్నారు. దివ్యాంగుల కోసం కలెక్టరేట్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో లిఫ్టులు ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. దివ్యాంగులకు త్వరలో ఉచితంగా త్రీవీలర్స్ పంపిణీ చేస్తామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇస్తున్నామన్నారు. ట్రాన్స్ జెండర్స్ కి ఫించన్లతో పాటు గుర్తింపు కార్డులు ,రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్స్ సమాజంలో ఎవరికీ తక్కువ కాదని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు అందిపుచ్చుకుని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. ఈ శిక్షణను ఉచితంగా అందిస్తున్న 21 సెంచరీ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులను మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి ఈ సందర్భంగా అభినంధనలు తెలియజేశారు.

# కొబ్బరి ధరలు పతనం

**ప్రభాతవార్త నరసాపురం** కొబ్బరి ధర కేవలం మూడు నాళ్ళు ముచ్చటగానే మిగిలిపోయింది. ఇంకా పెరగకపోయినా పరవాలేదు ఒక రూపాయి అటు ఇటు ఉంటే సరిపోతుందని ఎంతో ఆశపడ్డ రైతులకు కొబ్బరి ధర పూర్తిగా నిరాసేపరిచింది. మూడు నెలలు తిరగకుండానే దమాల్మంటూ పడిపోయింది. ఇంకా ఇంకా లాభాలు గడించవచ్చని ఎన్నో కలలు కన్నా కొబ్బరి వ్యాపారస్తులను పీచుపీచు చేసింది. ఉభయగోదావరి జిల్లాలలో కొబ్బరి వ్యాపారం ప్రతి నెల కోట్ల మీద జరుగుతుంది ఈ ఏడాది ఆరంభం నుండి అర్థ సంవత్సరం వరకు రైతు వద్ద పది నుండి 12 రూపాయలకు కొన్నారు. జూన్ తర్వాత ధరకు అసలు పగ్గాలే లేవు. కాయ 15 నుండి 20 రూపాయల వరకు పరుగులు పెట్టింది. పండగ సీజన్లో రైతు వద్ద 25 రూపాయలకు కొన్న రోజులు కూడా ఉన్నాయి. 1000 కాయ పడితే రైతు చేతికి 20000 వచ్చేవి. ఆ దెబ్బతో రైతుకున్న రుణాలు తలపోట్లు కూడా తీరాయి. కొబ్బరి చెట్టుకు పడి పడి దండాలు పెట్టారు. పది చెట్లు ఉంటే చాలు పండగే పండగ. ఇలాగే చాలాకాలం నడుస్తుందని అవసరమైతే పెరుగుతుందని వ్యాపారస్తులు చెబుతుంటే రైతులు నిజం అని నమ్మారు. అలాంటి ఆశలన్నీ ఒక్కసారిగా కూలిపోయాయి. రైతుకు కొబ్బరి చెట్టు వద్ద ఇప్పుడు కడుతున్న రేటు కేవలం ఏడు రూపాయలు మాత్రమే. కాస్త సైజు బాగుంటే మరో రూపాయి కడుతున్నారు. ధర ఎంతగా పతనం అయిపోతుందని రైతులు ఎవరూ ఊహించలేదు. రేటు కుప్ప కూలిపోవడం రైతులు కూడా తీవ్రంగా దిగాలు పడ్డారు.

# ప్రజల వైద్యుడు వై. రామసుబ్బయ్య కన్నుమూత

### అనంతలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కోసం అవిశ్రాంత పోరాటం జరిపిన నేత



డాక్టర్ రామ సుబ్బయ్య ఫైల్ ఫోటో


**అనంతపురం, డిసెంబర్ 18, (ప్రభాతవార్త బ్యూరో)** ఆయనకు కోపం అంటే తెలియదు. ఎప్పుడూ నవ్వుతూ రోగులు ప్రేమతో పలకరిస్తూ సేవలను అందిస్తూ వచ్చారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా ఉచితంగా, తక్కువ ఫీజులతో వైద్య సేవలు అందించి ప్రజల డాక్టర్ గా గుర్తింపు పొందిన రిటైర్డ్ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వై రామసుబ్బయ్య (91) ఇక లేరు.. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. డాక్టర్ రామసుబ్బయ్య మృతదేహానికి శుక్రవారం మధ్యాహ్నం అనంతపురంలోని గుత్తి రోడ్ లో గల హరిచంద్ర ఘాట్ లో అంత్యక్రియలు నిర్వహించినట్లు డాక్టర్ రామసుబ్బయ్య కుమారుడు డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ శశాంక్ ఇతర కుటుంబ సభ్యులు నిర్ణయించారు. డాక్టర్ రామసుబ్బయ్య మృతిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి, సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ,వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైసీపీ నేత కె.వి రమణ తదితరులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ సైనికులు ప్రత్యేకంగా డాక్టర్ రామసుబ్బయ్య మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతపురంలో మెడికల్ కాలేజీ కోసం పట్టు వీడని విక్రమార్కునిలా ప్రయత్నించారు. అనంతపురంలో ప్రైవేట్ రంగంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని గతంలో పాలకులు ప్రయత్నించినప్పుడు ప్రభుత్వ రంగంలో కాలేజీ ఏర్పాటు చేయాలని వివిధ రూపాల్లో జరిగిన ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా డాక్టర్ రామసుబ్బయ్య కీలకంగా వ్యవహరించారు. అనంతపురం మెడికల్ కాలేజీ అంటేనే డాక్టర్ రామసుబ్బయ్య గుర్తుకొస్తారు. డాక్టర్ రామసుబ్బయ్య 1933 సంవత్సరం జులై ఒకటో తేదీన జన్మించారు. ఆరోజు వైద్యుల దినోత్సవం కావడం విశేషం. ఆరుగురు అన్నదమ్ముల్లో.. డాక్టర్ రామసుబ్బయ్య నాల్గవ సంతానం. వీరి సతీమణి వై సరస్వతమ్మ మూడు నెలల క్రితమే మరణించగా ఇప్పుడు డాక్టర్ రామసుబ్బయ్య గురువారం మన నుంచి దూరమయ్యారు. డాక్టర్స్ డే రోజున జన్మించిన ఆయన.. కాల మహిమో, యాదృచ్ఛికమో గానీ వైద్య వృత్తిని స్వీకరించారు. ఆ వృత్తిలో అంచలంచెలుగా రాణిస్తూ అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల స్థాపనకు అవిరళ కృషి చేశారు.

# క్విజ్ విజేత కడప, వక్తృత్వపు పోటీలో విజేత తిరుపతి సర్కిల్

## 21న తిరుపతిలో మంత్రి గొట్టిపాటిచే బహుమతుల ప్రదానం



**తిరుపతి రవాణ, డిసెంబర్ 18 ప్రభాతవార్త** ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కడప జిల్లా విద్యార్థులు, వక్తృత్వ పోటీల్లో తిరుపతి సర్కిల్ విద్యార్థి విజేతలుగా నిలిచారని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఇంధన పరిరక్షణ అంశంపై జిల్లా స్థాయిల్లో క్విజ్, వక్తృత్వపు పోటీలను నిర్వహించారు. జిల్లాల పరిధిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అయా జిల్లా కార్యాలయాల ద్వారా ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీస్ నుంచి బుధవారం సాయంత్రం ఫైనల్ రౌండ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కడప జిల్లా నుంచి జీవీవీ నాగిరెడ్డి (10వ తరగతి, ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), ఇ. నాగ రిషిత (10వ తరగతి ఏపీ మోడల్ స్కూల్, ఖాజీపేట), వై. ప్రణీత్ రెడ్డి (9వ తరగతి, ఎస్వీ సీఎం మున్సిపల్ హై స్కూల్, రామేశ్వరం, ప్రొద్దటూరు), వి. వైష్ణవి (9 వ తరగతి, వై వి ఎస్ మున్సిపల్ హై స్కూల్, ప్రొద్దటూరు) బృందం విజేతగా నిలిచింది. ఇక ఎస్. అఫీఫా ఫిర్దౌజ్ (9వ తరగతి), ఎంసీ సాయికిరణ్ (9వ తరగతి), పి సమీరా భాను (9వ తరగతి), కె ప్రణీత సాయి శ్రీ యాదవ్ (8వ తరగతి), రవీంద్ర విద్యానికేతన్ కర్నూలు బృందం ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే పి. ధాత్రి సాయి (9వ తరగతి) కే. మోక్షి త (9వ తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్, వరిగొండ), జి. రూపిక (9వ తరగతి) ఎస్కే సనీలా (9వ తరగతి, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కావలి) బృందం తృతీయ స్థానంలో నిలిచింది. వక్తృత్వపు పోటీల్లో విజేతగా తిరుపతి సర్కిల్ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వక్తులతో పోటీల్లో తిరుపతి సర్కిల్ గూడూరులోని సిఎస్ ఎం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జె. అద్రిజా రావు మొదటి స్థానంలో నిలువగా, చిత్తూరు జిల్లా పైపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కే. మనీషా ద్వితీయ స్థానాలు.



# సిఎం..డిసిఎం చిత్రపటాలకు పట్టుగూళ్లతో అభిషేకం

**రామకుప్పం,డిసెంబర్ 18 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా రామకుప్పంలోని వెలుగు కార్యాలయంలో గురువారం పట్టుసాగు రైతులు, ప్రజాప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడు,డిసిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పట్టుగూళ్లతో అభిషేకం నిర్వహించారు.ప్రభుత్వ విప్‌డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర మ్‌న్ పిఎస్ మునిరత్నం,పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు మాట్లాడుతూ రాయలసీమలో అత్యధికంగా పట్టుగూళ్ల సాగు చేసే కుప్పం రైతులను ఆదుకునేందుకు గత ప్రభుత్వ పాలనలో బకాయిలు ఉన్న 1.74కోట్ల నిధులను సిఎం చంద్రబాబునాయుడు విడుదల చేశారన్నారు.హంద్రీ-నీవా జలాలతో కుప్పంను సస్యశ్యామల ం చేస్తున్నారన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే ప ంటలపై రైతులు మక్కువ చూపాలన్నారు. పట్టుసాగు చేపట్టే రైతులకు అందిస్తున్న రాయితీలను వివరించారు.

# తిరుమలలో ఆలయం ముందు తమిళనాడు రాజకీయ బ్యానర్ ప్రదర్శన

## - చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించిన టిటిడి



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై కొందరు తమిళభక్తులు ప్రదర్శించిన రాజకీయనేతల బ్యానర్ వివాదాస్పదంగా మారింది. ఏకంగా దేవదేవుని ఆలయం ముందు గొల్లమండపం సమీపంలోనే తమిళనాడు భక్తులు ఈ బ్యానర్‌ను పట్టుకుని ప్రదర్శించడం మహా అపచారంగా భక్తులు భావిస్తున్నారు. అనూహ్యంగా జరిగిన పరిణామంతో తమిళనాడు భక్తులపై చట్టపరమైన చర్యలుంటాయని టిటిడి అధికారులు హెచ్చరిక చేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం చట్టం కూడా అమలుచేస్తోంది. పుణ్యక్షేత్రంలో గోవింద నామం తప్ప మరేలాంటి నినాదాలు,ఉచ్చరణలు వినిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు దఫాలు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రస్తుత టిటిడి ధర్మకర్తలమండలి కూడా ఈ చట్టం కఠినంగా అమలుచేసేలా ఆలయం ముందు రాజకీయనాయకులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ ఎటువంటి రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని చట్టం తీసుకువచ్చారు.

రాజకీయాలకు సంబంధించిన ఎటువంటి ప్రదర్శనలు గానీ నిషేధం. దీని పర్యావసానంగా గత ఏడాదిగా తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు,విమర్శలు వినిపించడంలేదు. అలాంటిది తాజాగా గురువారం ఉదయం శ్రీవారి ఆలయం ముందు గొల్లమండపం సమీపంలో తమిళనాడులోని ఏఐఎడిఎంకె విద్యార్థి విభాగం నాయకులు పి.గజమురుగన్, ఎం.బాల పేర్లుతో తమిళనాడు మాజీ సిఎం పళనిస్వామి, దివంగత సిఎం జయలలిత "మధురై జిల్లా తిరుపరకున్రం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఆ పార్టీ మాజీమంత్రి ఫోటోలతో తమిళనాడులో 2026 ఎన్నికల్లో మాజీ సిఎం ఎడపాటి పళనిస్వామి ముఖ్యమంత్రి కావాలని, ఆయన నాయకత్వంలో పార్టీ అధికారంలోకి రావాలని బ్యానర్‌ను సినిమాటిక్ శైలిలో చూపించే రీల్స్‌ను సృష్టించారు. ఇదీ కాస్త సామాజికమాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఏకంగా ఆ పార్టీ విద్యార్థివిభాగం నాయకులు ఇబ్బందుల్లో పడ్డారు. ఏకంగా శ్రీవారి ఆలయం ముందు భారీ బ్యానర్ ప్రదర్శించడం ఆలయ భద్రత వైఫల్యాన్ని మరోసారి స్పష్టం చేసింది.



స్వాధీనం చేసుకున్న శిశువుతో సిపి రాజశేఖరబాబు

# పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

## - అమ్మకానికి ఉన్న ఐదుగురు పిల్లలు స్వాధీనం

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 18,ప్రభాతవార్త** విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబుకు రాబడిన పక్కా సమాచారం మేరకు అక్రమంగా పిల్లలను విక్రయిస్తున్న విజయవాడ,సితార సెంటర్ ప్రాంతానికి చెందిన బగళం సరోజినితో పాటు మరో నలుగురు మహిళలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి విక్రయించడానికి సిద్దంగా ఉంచిన ముగ్గురు పిల్లలను స్వాధీనం చేసుకుని,ఒక బాలుని విక్రయించగా వచ్చిన నాలుగు లక్షల రూపాయలను గతంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ ్యంలో ఇందులోని నిందితులైన బలగం సరోజిని,షేక్ ఫరీనాలు జైలు నుండి బెయిలుపై విడుదలయ్యారు. వీరి కదలికలపై నిఘాను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం సిపి రాజశేఖరబాబుకు రాబడిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసిపి కె.లతాకుమారి,పశ్చిమ ఏసిపి ఎస్‌వి దుర్గారావు,నార్త్ ఏసిపి స్రవంత్‌రాయ్ ల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ,భవానీపురం,నున్న సిఐలు వారి సిబ్బందితో కలిసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. భవానీపురం కుమ్మరిపాలెం సెంటర్ సమీపంలో ఐదుగురిని,నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉడా కాలనీ ఏరియాలో ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించి వారి నుండి విక్రయించడానికి ఉంచి నలుగురు పిల్లలను రూ.3లక్షల30 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకొని వారిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేసులో ప్రధాన నిందితురాలైన సరోజిని ఇచ్చిన సమాచారంపై గురువారం ఉదయం టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని మరో పాపను రక్షించారు. భవానీపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో విజయవాడ సితార సెంటర్‌కు చెందిన బగళం సరోజిని,భవానీపురం,గొల్లపూడి ఏరియాకు చెందిన గరికముక్కు విజయలక్ష్మి,భవానీపురం, కుమ్మరిపాలెం ఏరియాకు చెందిన వాడవల్లి బ్లేస్సి ,తెలంగాణ,నాంపల్లి,ఘట్కేసర్ ప్రాంతానికి చెందిన ముక్తిపేట నందిని,గుంటూరు జిల్లా సత్తెనపల్లి గ్రామానికి చెందిన షేక్ బాబా వలిలను అరెస్ట్ చేశారు. నున్న పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో విజయవాడ,దుర్గాపురం ప్రాంతానికి చెందిన ఆమదాల మణి,విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన షేక్ ఫరీనా,విజయవాడ,కబేళా సెంటర్‌కు చెందిన ఐరి వంశీకిరణ్‌కుమార్,కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితులైన విజయవాడ గుణదల ఏరియాకు చెందిన శంక యోహాన్,అజిత్‌సింగ్‌నగర్,వాంబే కాలనీకి చెందిన శ్రీనివాసరావులను అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ సితార సెంటర్‌కు చెందిన బలగం సరోజిని సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో పిల్లలు లేని వారికి అక్రమంగా పిల్లలను విక్రయించడం వ్యాపారంగా ఎంచుకుంది. ఢిల్లీకి చెందిన కిరణ్ శర్మ అనే అమ్మాయిని,ముంబాయికి చెందిన కవిత,నూరి,సతీష్ అనే వారిని పరిచయం చేసుకుంది. వారు అక్కడి నుండి విజయవాడకు పిల్లలను తీసుకువచ్చి సరోజినికి లక్ష నుండి రెండు లక్షలకు విక్రయించేవారు. సరోజిని పిల్లలు లేని వారిని,సంతాన లేమితో భాధపడేవారిని లక్ష్యంగా చేసుకొని వారికి నాలుగు నుండి ఐదు లక్షల వరకు బేరం కుదుర్చుకుని పిల్లలను విక్రయించేది. సరోజిని నగరంలోని కొంత మందితో కలిసి ఒక ముఠాగా ఏర్పడి ఢిల్లీ,ముంబాయిల నుండి తీసుకువచ్చిన పిల్లలను విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇతరులకు విక్రయించేది.

సరోజినిపై గతంలో హైదరాబాద్ లోని మేడ్‌పల్లి,గోపాలపురంలో, విజయవాడ నున్న కేసులలో అక్రమంగా పిల్లలను విక్రయించిన కేసులో అరెస్ట్ చేశారు.

# ఎపిఇపిడిసిఎల్‌కు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు

## గిరిజన ఆవాసాలకు విద్యుత్ అందించినందుకు జాతీయ స్థాయి గుర్తింపు

**విశాఖపట్నం, డిసెంబర్ 18** వినియోగదారులకు మెరుగైన సేవలతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తూ విశేష కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)కు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డు లభించింది. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) ఆధ్వర్యంలో "ఎంపవరింగ్ గ్రోత్, ప్రిజర్వింగ్ రూట్స్ - ది పీఆర్ విజన్ ఫర్ 2047" అనే నినాదంతో ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన 47వ అఖిల భారత పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ - 2025లో ఏపీఈపీడీసీఎల్ ప్రతిష్టాత్మక 'భారతరత్న శ్రీ అటల్ బీహారీ వాజపేయి జాతీయ అవార్డు' ను సాధించిందని సంస్థ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ తెలిపారు. ఈ అవార్డులను ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, రాష్ట్ర స్పీకర్ శ్రీమతి రీతూ ఖండూరీ భూషణ్, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రమేష్ పోఖ్రియల్ 'నిశాంక్', పర్యావరణ !! అటవీశాఖ మంత్రి శ్రీ శుభోద్ ఉనియల్, పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ ల సమక్షంలో ప్రదానం చేశారు. పీఆర్ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో, ఏపీఈపీడీసీఎల్ తరఫున అందుకున్న ఈ జాతీయ అవార్డును సంస్థ చైర్మన్ !! మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ కు పీఆర్ఓ జి.ఎస్.ఎస్.ఎస్.వాసు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఇంధన శాఖల సహకారంతో ఈపీడీసీఎల్ లో పలు రకాల పథకాల్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ సదుపాయం లేని పీవీటీజీ గిరిజన అవాసాలకు మోలిక వసతులు కల్పించడమే లక్ష ్యంగా చేపట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ గిరిజన న్యాయ మహా అభియాన్ కార్యక్రమం ద్వారా, విద్యుత్ నెట్వర్క్, రహదారులు, రవాణా సదుపాయాలు లేని మారుమూల గిరిజన ప్రాంతాలకు అవసరమైన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు తదితర సామగ్రిని తరలించి, సుమారు 23 వేల గిరిజన కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యుత్ శాఖ సిబ్బంది కృషికి ఆయన అభినందనలు తెలిపారు.

# తోటి విద్యార్థి పెట్టే ఇబ్బందులు తాళలేక విద్యార్థిని ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** తోటి విద్యార్థి చేసే ఇబ్బందులు తాళలేక ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిన్న బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే.. ఫత్తేఖాన్‌పేటలో ఎన్ తిరుపాల్ కుటుంబం నివాసం ఉంటోంది. ఆయనకు భార్య స్వాతి, కుమారుడు నాగచైతన్య, కుమార్తె లావణ్య (15)లు ఉన్నారు. లావణ్య సమీపంలోని ప్రియాంక ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో పదోతరగతి చదువుతోంది. సుమారు నాలుగు నెలల కిందట అదే స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న బాలుడు ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఐలవ్‌యూ అంటూ సందేశం పంపారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు స్కూల్ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. యాజమాన్యం పెద్దగా పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే పదిహేను రోజుల కిందట బాలిక స్కూల్‌లో బ్లేడ్‌తో ఆత్మహత్యాయత్నం చేసుకుంది. మరోసారి కుటుంబ సభ్యులు స్కూల్ యాజమాన్యంను నిలదీయగా వారు బాలుడికి సపోర్టుగా మాట్లాడారు. ఈ క్రమంలో గురువారం బాలిక స్కూల్‌కు వెళ్లింది. అనంతరం ఏం జరిగిందో ఏమో తెలియదుకాని ఆమె ఇంటికి వెళ్లి చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పనులకు వెళ్లిన కుటుంబసభ్యులు ఈవిషయం తెలుసుకుని, హుటాహుటిన ఇంటికి చేరుకుని బాలికను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# రాష్ట్ర భవిష్యత్ నిర్మాణానికి కలెక్టర్ల సదస్సు ఉపయుక్తం

## - స్వర్ణాంధ్ర 2047-10 సూత్రాలపై విస్తృత చర్చ - ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల విద్య, ఆరోగ్య రక్షణకు అధిక ప్రాధాన్యత: మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ, డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకోవడం అభినందనీయమని మంత్రి కొలుసు పార్థసారథి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో మంత్రి పార్థసారథి రెండు రోజుల పాటు నిర్వహించిన 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ విశేషాలను గురువారం మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థలన్నీ నిర్వీర్యమైన స్థితిలో అధికారం చేపట్టిన దార్శనీకుడు చంద్రబాబు నాయుడు కేవలం 18 నెలల వ్యవధిలోనే రాష్ట్రంలో వ్యవస్థలన్నింటినీ పట్టాలెక్కించారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి, ఆర్థికంగా బలోపేతం చేసి 11 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను తీసుకువచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిగా రెండు రోజుల కలెక్టర్ల సమావేశం జరిగిందని, కలెక్టర్ల మధ్య అబివృద్ధి, సంక్షేమంలో పోటీ తత్వాన్ని పెంపొందించేలా చర్చలు జరిగాయని మంత్రి పార్థసారథి వివరించారు. ప్రజలకు వేగంగా సుపరిపాలన అందించేలా, పలు సమస్యల పరిష్కారం దిశగా సమావేశం జరిగిందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కలెక్టర్ ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేయాలని సీఎం ఆదేశించారన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ విద్యార్థుల విద్య, ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. వారి భవిష్యత్తు కోసం ప్రత్యేకంగా ఐఐటీ, నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ తరగతులు నిర్వహించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. పీజీఆర్ ఎస్ లో లక్షల సంఖ్యలో సమస్యలు ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయని, ఆ సమస్యల పరిష్కారానికి లాజికల్ పద్ధతిలో పరిష్కరించాలని, ఆర్థికేతర సమస్యలన్నింటినీ వీలైనంత త్వరలో పరిష్కరించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితి లో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని, రీసర్వే, 22 ఎ, పాస్ పుస్తకాల జారీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారని మంత్రి తెలిపారు.

# భారీగా పట్టుబడిన గంజాయి

**ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబర్18,ప్రభాతవార్త** తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో గంజాయి భారీగా పట్టుబడింది. గోకవరం మండలం కామరాజు పేట గ్రామ శివారులో 22 బస్తాలలో సుమారు 405 కేజీల గంజాయిని గోకవరం పోలీసులు సీజ్ చేసారు. మహీంద్రా మ్యాక్సీ పిక్అప్ వ్యాన్‌లో గంజాయి తరలిస్తుండగా దాడి చేసి పోలీసులు పట్టుకున్నారు పోలీసుల రాకను గమనించి వ్యాన్ వదిలి ఇద్దరు నిందితులుపరారయ్యారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ. 2 కోట్ల 2 లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు .

# చిరుధాన్యాల వివిధ అంశాలపై లఘు చిత్రం

## - అనంత సుస్థిర వ్యవసాయ వేదిక కన్వీనర్ వై.వి.మల్లారెడ్డి

**అనంతపురం బ్యూరో, డిసెంబరు 18 ప్రభాతవార్త** అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో చిరుధాన్యాల యొక్క వివిధ అంశాలపై 60 సెక్షన్ల లఘు చిత్రం (షార్ట్ ఫిల్మ్) రీల్ తయారీ పోటీ లను నిర్వహించడం జరుగుతోందని ఆసక్తిగలవారు పాల్గొనాలని వేదిక కన్వీనర్ వై.వి.మల్లారెడ్డి కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వై.వి.మల్లారెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యా లను పెంచడం, చిరుధాన్యాల విలువ జోడింపు, చిరుధాన్యాల యొక్క పంట/వంటకాలు, చిరుధాన్యాల వినియోగం-ఆరోగ్య ప్రయోజనాలు, చిరుధా న్యాల యొక్క వినూత్న మార్కెటింగ్ అంశాల్లో ఏదో ఒక అంశంపై లఘు చిత్రం రీల్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. రీల్స్‌ను తెలుగు, హిందీ, ఇంగ్లీషులో తయారు చేయవచ్చున్నారు. అన్ని వయసుల వారు పాల్గొన వచ్చని, అయితే ప్రతి వ్యక్తి ఏదైనా ఒక భాషలో, ఒక అంశంమీద మాత్రమే సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆడియో, వీడియో ఫైల్ ఎంపీ4 ఫార్మెట్ లో ఉండాలన్నారు. ఈ ఎంట్రీ లను, ఫైళ్లను ఈనెల 22వ తేదీ మధ్యాన్నం 12 గంటలులోగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రతి కేటగిరిలో మోదటి రెండు ఎంట్రీలకు 2026 జనవరి రెండవ వారంలో అనంతపురంలో జరిగే మిల్లెట్ మేళా యొక్క మూడవ ఎడిషన్‌లో ప్రశంసా పత్రం ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని రీల్స్, షార్ట్ ఫిల్మ్‌లను మూడు రోజుల పాటు వేదికవద్ద ప్రదర్శించి సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తామని వై.వి.మల్లారెడ్డి వివరించారు. మీ వీడియోలను ఏదైనా సమాచారం కొరకు 7981391575 ఫోన్ నంబరును సంప్రదించాలన్నారు.

# ఎసిబికి పట్టుబడ్డ బిసి వెల్ఫేర్ డిడి

ఉమ్మడి తూర్పుగోదావరి బ్యూరో, డిసెంబర్18,ప్రభాతవార్త

జిల్లా కేంద్రం కాకినాడ లో జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏసిబి అధికారుల అకస్మిక దాడిచేశారు.ఈ దాడిలో రూ. 40 వేలు లంచం తీసుకుంటూ డిప్యూటీ డైరెక్టర్ లల్లి, సీనియర్ అసిస్టెంట్ కారెపు సూర్యశివప్రసాద్ లు ఏసిబి అధికారులకు చిక్కారు.

కారుణ్య నియామకం,పెన్షన్ సెటిల్మెంట్ విషయం లో కాట్రేనికోన మం. అడవిపేట కు చెందిన గెద్దాడ చక్రవర్తి నుంచి రూ40 వేలు డిమాండ్ చేయగా ఏసీబీ అధికారులను చక్రవర్తి ఆశ్రయించారు.మాజీ ఉద్యోగి యాదల సత్యనారాయణ ను మధ్యవర్తి గా డిడి లల్లి లంచావతారం ఎత్తారు.

చక్రవర్తి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగి లంచం తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పీ కిషోర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ముగ్గురిని అదుపులోకి తీసుకుని ఏసిబి అధికారులు రిమాండ్ కి తరలించారు.

## నితీష్ కుమార్ రాజీనామా చేయాలి : వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్

**గూడూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇటీవల ఆయన చేస్తున్నటువంటి వింత చేష్టలు అందరికీ విస్మయాన్ని కలిగిస్తున్నాయి. 5 సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన అపార అనుభవం వున్న ముఖ్యమంత్రి నితీష్ కుమార్ మానసిక స్థితి సరిగా లేనందు వల్లే వివాదాస్పద పనులు చేస్తున్నారని వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్ పేర్కొన్నారు.

ఇటీవల నూతనంగా ఎంపికైన డాక్టర్లకు నియామక పత్రాలను అందజేసే సమ్వాద్ కార్యక్రమంలో ఆ వేదిక మీద రాజకీయ ప్రతినిధులు, వేదిక ముందు మీడియా, ప్రజలు, మరి ఆ డాక్టర్లకు సంబంధించినటువంటి కుటుంబ సభ్యులు కూడా ఉన్నారన్నారు.

## లోకాయుక్త కర్నూలులోనే.. మానవహక్కుల కార్యాలయం కూడా అక్కడే

### హైకోర్టుకు వివరించిన రాష్ట్ర ప్రభుత్వం

విజయవాడ,డిసెంబరు 18,(ప్రభాతవార్తప్రతినిధి: లోకాయుక్త, ఏపీ మానవ హక్కుల సంఘం కార్యాలయాలను కర్నూలులోనే కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి హైకోర్టుకు నివేదించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త ఏర్పాటు వ్యవహారం ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, పాలసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకునేందుకు కొన్ని పరిమితులు ఉంటాయని అని వ్యాఖ్యానించింది. లోకాయుక్త, హెచ్‌ఆర్‌సీ తరలింపు వ్యవహారంపై 2021లో ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ ప్రతి కోర్టు రికార్డుల్లోకి చేరలేదు. దీంతో విచారణ వాయిదా పడింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది.

రాష్ట్ర విభజన చట్ట నిబంధనలకు విరుద్ధంగా లోకాయుక్త, హెచ్‌ఆర్‌సీ కార్యాలయాలను కర్నూలులో ఏర్పాటు చేయడాన్ని సవాలు చేస్తూ డాక్టర్ మద్దిపాటి శైలజ 2021లో హైకోర్టులో పిల్ వేసిన సంగతి తెలియందే. ఇదే అంశంపై ఏపీ సివిల్ లిబర్టీస్ అసోసియేషన్ (తిశిదిలితి) సంయుక్త కార్యదర్శి ఏకేఎన్ మల్లేశ్వరరావు అప్పట్లో పిల్ దాఖలు చేశారు.

ఈ వ్యాజ్యాలు తాజాగా హైకోర్టులో విచారణకు వచ్చాయి. పిటిషనర్ల తరఫు న్యాయవాది డీఎస్ఎన్వీ ప్రసాదబాబు వాదనలు వినిపించారు. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త కార్యాలయాలను హైదరాబాద్ నుంచి నేరుగా విజయవాడకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు కూడా చేశారన్నారు. అందుకోసం రూ.కోట్లలో ఖర్చు చేశారని ఆయన తెలిపారు. ఆ ప్రయత్నాన్ని విరమించుకుని, కర్నూలులో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి కర్నూలుకు వెళ్లాలంటే శ్రమతో కూడుకొన్న విషయం అని అందువల్ల న్యాయస్థానాలు, ట్రైబ్యునళ్లు, న్యాయ సంబంధ సంస్థలు అన్నీ రాజధాని అమరావతిలోని జస్టిస్ సిటీలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని వాదించారు. మరోవైపు కర్నూలులో లోకాయుక్త, మానవ హక్కుల సంఘం కార్యాలయాల ఏర్పాటు వ్యవహారం తామిచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటామని గతంలో హైకోర్టు స్పష్టం చేసింది. కర్నూలులో ఆ కార్యాలయాలు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వం నిర్ణయం అంతిమం కాదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సవాలు చేస్తూ డాక్టర్ మద్దిపాటి శైలజ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. పిటిషనర్ తరఫు న్యాయవాది డీఎస్ఎన్వీ ప్రసాదబాబు కూడా తన వాదనలు వినిపించారు. కర్నూలులో లోకాయుక్త , ఏపీ హెచ్ ఆర్సీ ఏర్పాటు చేయడం ఏపీ విభజన చట్ట నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరఫున వాదించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో పాలన వికేంద్రీకరణ, సీఆర్డీఏ రద్దు చట్టాలను తీసుకురావడం వల్ల ఆ చట్టాలపై హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో కర్నూలులో లోకాయుక్త, హెచ్ సీ ఏర్పాటు సరికాదని తెలిపారు. ప్రభుత్వం తరఫున ఏజీ ఎస్.శ్రీరామ్ వాదనలు వినిపించారు. కర్నూలులో ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారు. అక్కడ ఏర్పాటుకు సహేతుకమైన కారణాలు ఉన్నాయని వివరించారు.అమరావతి నుంచి కర్నూలుకు తరలించేందుకు నోటిఫికేషన్ కూడా ఇచ్చామన్నారు .

ఇప్పటికే లోకాయుక్త కర్నూలుకు వచ్చిందని ఆయన తెలిపారు. ఇరువైపు వాదనలు విన్న ధర్మాసనం కర్నూలులో ఏపీ లోకాయుక్త , రాష్ట్ర హెచ్‌ఆర్ సీ ఏర్పాటు అంశంపై మేము ఇచ్చే తుది తీర్పునకు లోబడి ఉంటుందని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.


సిఎం చంద్రబాబును అభినందిస్తున్న డిసిఎం పవన్ కల్యాణ్

## భూ వివాదాల్లో రాజకీయ నాయకుల ప్రమేయంపై చర్యలు తీసుకోండి

### : సిఎంతో డిసిఎం పవన్ కల్యాణ్

విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి: విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పారిశ్రామిక ప్రాంతాల్లో కొన్ని భూ వివాదాల్లో రాజకీయ నాయకుల ప్రమేయంపై ఫిర్యాదులు వచ్చాయని,వాటిపై ఎటువంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకోవాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. విశాఖ జోన్ లో ఇలాంటివి ఎక్కువగా జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోంశాఖపై చర్చ సందర్భంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు.ఎరాజకీయ నాయకుల ప్రమేయం వల్ల అధికారులు కూడా ఏమీ మాట్లాడలేకపోతున్నారు.

భూ వివాదాల్లో రాజకీయ నాయకుల జోక్యాన్ని ఎంత మాత్రమూ సహించొద్దని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశించిన చంద్రబాబు నాయుడు. విశాఖ, విజయనగరం, అనకాపల్లి తదితర జిల్లాల్లో రాజకీయ నాయకుల జోక్యంపై ఫిర్యాదులు రాకూడదని, ఎవరి మీద ఫిర్యాదు వచ్చినా వదిలిపెట్టవద్దని ముఖ్యమంత్రి ఆదేశం.

సౌండ్ పొల్యూషన్ పై ఈ సమావేశంలోనే సౌండ్ పొల్యూషన్ గురించి పవన్ కళ్యాణ్ ౧ ప్రస్తావించారు

మతం పేరుతో విపరీతమైన సౌండ్ పెట్టి కార్యక్రమాలు, వేడుకలు, ప్రార్థనలు చేయడం తప్పు.

ఎక్కడైనా కేవలం చట్టం మరియు సుప్రీంకోర్టు ఆదేశం మాత్రమే అమలులో ఉంటాయి. నిర్దేశించిన డెసిబుల్స్ లోనే సౌండ్ ఉండాలి. ఇందుకు సంబంధించి ఉన్న సుప్రీం కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక ‘ది ఎకనామిక్ టైమ్స్’ అందించే ప్రతిష్ఠాత్మక ‘బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్’ పురస్కారం ఏపీ సీఎం చంద్రబాబుకు లభించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. చంద్రబాబును ఒక దార్శనిక నేతగా పవన్ కల్యాణ్ అభివర్ణించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, ఐటీ, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహించడం, పాలనలో సంస్కరణలు తీసుకురావడంలో ఆయన చూపిన చొరవ, కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఖిస్వర్ణాంధ్ర 2047ఖి లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తున్నాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు చంద్రబాబు చేస్తున్న కృషికి మరింత శక్తి చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్ కల్యాణ్ తన సందేశంలో తెలిపారు. ఆయన మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చెప్పారు.

## . రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ వైపు శరవేగంగా అడుగులు

### : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ వైపు శరవేగంగా అడుగులు పడుతున్నాయని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిఎస్ కె.విజయానంద్ అన్నారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో కాస్ట్ ఆప్టిమైజేషన్ ఫ్యూయల్ మరియు ఎనర్జీ కి సంబంధించి ప్రెజెంటేషన్ ఇస్తూ. డీజిల్,పెట్రోల్ వంటి శిలాజ ఇంధనాల ధరలు తగ్గేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు పూర్తి చేస్తే వినియోగదారులకు సరసమైన ధరలకే వివిధ రకాల ఇంధనాలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

పియం కుసుమ్ పథకం గురించి సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ వివిధ ప్రాజెక్టులు పూర్తయితే ఇంధన ధరలు తగ్గే వీలుందని చెప్పారు.రాష్ట్రం అన్ని విద్యుత్ వనరులు సౌర, గాలి మరియు పంప్డ్ హైడ్రో ఉపయోగించి గ్రీన్ ఎనర్జీకి మార్చడం, నెట్ జీరో ఎమిషన్స్ వైపు ముందుకు సాగడం, రైతులు, పరిశ్రమలు మరియు ఇళ్లకు సరసమైన, నమ్మదగిన విద్యుత్ సరఫరా చేయడం, స్మార్ట్/మైక్రో గ్రిడ్‌లు మరియు సోలార్ రూఫ్‌టాప్ కార్యక్రమాల ద్వారా స్థానిక స్థాయి శక్తి స్వయం సమృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.

పీఎం కుసుమ్ స్కీమ్ కింద వ్యవసాయ ఫీడర్ సోలరైజేషన్ ద్వారా రాష్ట్రంలో రైతులకు రోజుకు 9 గంటల పగటి వేళ ఉచిత విద్యుత్ సరఫరా అందించడానికి 2,93,587 పంపుల లక్ష్యంతో 1,162.80 ఎండబ్ల్యూపీ సామర్థ్యానికి పనులు కేటాయించామన్నారు. రూఫ్‌టాప్ సోలార్ స్థాపనలో 20.5 లక్షల మంది ఎస్సీ/ఎస్టీ వినియోగదారులకు ఒక్కొక్కరికి సుమారు 2జూ యూనిట్ సైజ్‌తో 1,198.21 ఎండబ్ల్యూపీ కి పనులు కేటాయించామని, 27.59 లక్షల మంది బిసి వినియోగదారులకు సుమారు 2జూ యూనిట్ సైజ్‌తో సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని వివరించారు.

ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన భవనాలైన పాఠశాలలు, కళాశాలు ఆసుపత్రులు, కార్యాలయాలకు సుమారు 150 లీజూ సాధ్యమైన సామర్థ్యంతో సేకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వయబులిటీ గ్యాప్ పెండింగ్ కింద ఇంట్రాస్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌కు అనుసంధానించిన 1.5 జీడబ్ల్యు / బిడబ్లుహెచ్ బీస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమాల అమలు వల్ల, వచ్చే 3సంవత్సరాల్లో విద్యుత్ కొనుగోలు ఖర్చులో సుమారు రూ.957 నుంచి రూ.2,368 కోట్ల పొదుపు సాధించబడుతుంది. ఇది 26 ఆర్థిక సంవత్సరం ధరల స్థాయిలో మూడు ఆర్థిక సంవత్సరాల్లో విస్తరించి సుమారు రూ..4,635 కోట్ల టారిఫ్‌లలో సంభావ్య తగ్గింపుకు దారి తీస్తుంది. విద్యుత్ కొనుగోలు ఖర్చు 26 ఆర్థిక సం.లో 4.80 రూపాయలు/యూనిట్ నుంచి నీ29 నాటికి 3.99 రూపాయలు/యూనిట్‌కు తగ్గుతుంది. జిల్లా కలెక్టర్లు ఎస్సీ,ఎస్టీ,బీసీ వినియోగదారులతో సహా అన్ని వినియోగదారుల కోసం రూఫ్‌టాప్ సోలార్ సంస్థాపనలను సమీక్షించాలని, పర్యవేక్షించాలని, పీఎం కుసుమ్ అమలు కోసం భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, బీసీస్ సకాలంలో అమలు చేయడాన్ని నిర్ధారించాలని కోరారు.

## పిఎంఎవై గ్రామీణ్‌కు 10 లక్షల మంది దరఖాస్తు

### - గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్

విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి: ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) గ్రామీణ్‌కు రాష్ట్ర వ్యాప్తంగా 10.42 లక్షల మంది ధరఖాస్తు చేసుకున్నారని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. వీటిని కేంద్ర ప్రభుత్వం వచ్చే ఫిబ్రవరిలో మంజూరు చేసే అవకాశముందని పేర్కొన్నారు. 2029 నాటికి అర్హులైన ప్రతి ఒక్కరికీ స్థలం,సొంతిల్లు ఉండాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సచివలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో అజయ్ జైన్ గృహ నిర్మాణ శాఖపై ప్రెజెంటేషన్ ఇచ్చారు.‘కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత 3.10 లక్షల గృహాల్ని పూర్తి చేసి,లబ్ధిదారులకు అందించాం. మరో 5.68 లక్షల ఇళ్ళ నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి. చిత్తూరు,శ్రీకాకుళం,అనకాపల్లి,విజయనగరం,పశ్చిమగోదావరి జిల్లాల్లో ఇళ్ళ నిర్మాణ పురోగతి బాగుంది. అల్లూరి సీతారామరాజు,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,కృష్ణా జిల్లాల్లో ఇళ్ళ నిర్మాణ పురోగతి బాగుంది. అల్లూరి సీతారామరాజు,ఎన్టీఆర్,గుంటూరు,బాపట్ల,కృష్ణా జిల్లాల్లో ఇళ్ళ నిర్మాణ పురోగతి బాగుంది. అల్లూరి సీతారామరాజు,ఎన్టీ ఆర్,గుంటూరు,బాపట్ల,కృష్ణా జిల్లాల్లో కేటాయించిన గృహాల్లో 53 శాతం కంటే తక్కువ పురోగతి నమోదైంది. వచ్చే ఉగాది నాటికి మరో 5 లక్షల గృహాల్ని పూర్తి చేయాలని సిఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. జిల్లాల వారీగా పూర్తి చేయాల్సిన గృహాలకు సంబంధించి లక్ష్యాలు నిర్దేశించాం. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. గృహ నిర్మాణానికి సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పనితీరుపై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉంది. దీనిపై కూడా దృష్టిపెట్టాలి’అని సూచించారు.

## మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు జస్టిస్ ఠాకూర్ కు ఆహ్వానం

### -ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, డా.గజల్ శ్రీనివాస్

విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3,4,5 జనవరి 2026 లో శ్రీ సత్య సాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో జరుగనున్న 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గారిని వారి కార్యాలయంలో కలసి 3 జనవరి 2026 ఉదయం 10 గంటలకు తెలుగు మహా సభల ప్రారంభోత్సవ సభకు ఆహ్వానించినట్లు పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. అలాగే జస్టిస్ మానవేంద్ర రాయ్, జస్టిస్ బి.కృష్ణ మోహన్ , జస్టిస్ చల్లా గుణరంజన్ లను కూడా కలసి ఆహ్వానించినట్లు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## యజమానులకు ఇపిఎఫ్ఓ శుభవార్త

### ఉద్యోగుల నమోదుకు ఇఇఎస్2025 పేరుతో ప్రత్యేక పథకం

### ఆరు నెలలపాటు యజమానులకు అవకాశం

ముంబై, డిసెంబరు 18: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఓ) తాజాగా సంస్థల యజమానులకు ఒక కీలకమైన అవకాశాన్ని కల్పించింది. గతంలో వివిధ కారణాల వల్ల తమ ఉద్యోగులను ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) పరిధిలోకి తీసుకురాలేని సంస్థల కోసం ‘ఎంప్లాయీస్ ఎన్‌రోల్‌మెంట్ స్కీమ్ (ఇఇఎస్)2025’ పేరుతో ఒక ప్రత్యేక పథకాన్ని గురువారం ప్రకటించింది. దీని కింద అర్హులైన ఉద్యోగులను స్వచ్ఛందంగా పిఎఫ్ ఖాతాలో నమోదు చేయడానికి యజమానులకు ఆరు నెలల సమయం ఇచ్చింది.ఈ పథకం 2025 నవంబర్ నుంచి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుంది. 2017 జూలై 1 నుంచి 2025 అక్టోబర్ 31 మధ్య కాలంలో పీఎఫ్ పరిధిలోకి రాని ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని పాత బకాయిలను సులభంగా చెల్లించవచ్చని ఇపిఎఫ్ఓ సూచించింది. ఈ పథకం కింద యజమానులకు భారీ ఊరట కల్పించారు. గతంలో ఉద్యోగి వాటాను జీతం నుంచి మినహాయించని పక్షంలో, యజమాని కేవలం తన వాటా, వర్తించే వడ్డీ, పరిపాలనా ఛార్జీలతో పాటు నామమాత్రంగా రూ.100 జరిమానా చెల్లిస్తే సరిపోతుంది.

ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న సంస్థలు కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని ఇపిఎఫ్ఓ స్పష్టం చేసింది. ‘అందరికీ సామాజిక భద్రత‘ అనే జాతీయ లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ పథకంపై యజమానుల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అలాగే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్ ద్వారా సమాచారం అందిస్తామని వివరించింది.

## రాష్ట్రంలో వచ్చే నెలలో పది హోటళ్ల నిర్మాణానికి ఒకేసారి శంఖుస్థాపన

### పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వెల్లడి

విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి: పది హోటళ్ళ నిర్మాణానికి వచ్చే నెలలో ముఖ్యమంత్రి,మంత్రులు ఒకేసారి శంఖుస్థాపన చేయనున్నారు. 2024-29 పర్యాటక విధానంలో కొత్త హోటళ్ళ నిర్మాణం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున అనుమతులిస్తోంది. ఈ విషయాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ బుధవారం కలెక్టర్ల సమావేశంలో వెల్లడించారు. కొత్త విధానం ప్రకటించాక ఏడాది వ్యవధిలో 27 కొత్త హోటళ్ళకు అనుమతులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇందులో మూడు హోటళ్ళు ప్రారంభమైనట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చెప్పారు.

హోం స్టే విధానాన్ని ఇప్పటికే ప్రారంభించాం. ఇందుకు సంబంధించిన పోర్టల్ కూడా అందుబాటులో ఉంది. జిల్లాల్లో హోంస్టేల ఏర్పాటుకు ఎక్కువ మంది ముందుకు వచ్చేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి..ఏడు పర్యాటక హబ్‌లు,25 సర్క్యూట్లు ఇప్పటికే ప్రకటించాం.తొలి దశలో కొండపల్లి,మంగళగిరి,కూచిపూడి,ఏటికొప్పాక తదితర ప్రాంతాల్లో ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ప్రారంభించనున్నాం. ఎడ్వంచర్ టూరిజం,హౌస్ బోట్లకు కూడా అనుమతులు ఇస్తున్నాం..ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యంలో హోటళ్ళ నిర్మాణం కోసం స్థలాలను కలెక్టర్లు గుర్తించాలి. రెవిన్యూ,ఆర్ అండ్ బీ,జలవనరులు,ఇతర ప్రభుత్వ శాఖల స్థలాలు సేకరించి సిద్ధం చేయాలన్నారు.వీటి వివరాలు వెబ్‌సైట్‌లో పెట్టి హోటల్ నిర్మాణానికి ముందుకు వచ్చే అనుభవం గల సంస్థలకు కేటాయిస్తాం.తిరుపతి,విశాఖపట్నం,బాపట్ల,సూర్యలంకలో హోటళ్ళ నిర్మాణానికి పలు సంస్థలు ముందుకొస్తున్నాయి.బొర్రా గుహలు,సూర్యలంక,సింహాచలం,అన్నవరం,గండికోట,అఖండ గోదావరి,అహోబిలం వంటి ప్రాజెక్టుల పనులు కేంద్ర ప్రభుత్వ సాయంతో చేపడుతున్నాం. వచ్చే జూన్ నాటికి వీటిని పూర్తి చేయాలి. పనుల పురోగతిపై కలెక్టర్లు దృష్టి పెట్టాలి.జిల్లా పర్యాటక మండలి సమావేశాలు నిర్వహించాలి. ఈవెంట్ల నిర్వహణపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద చూపాలి’అని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ సూచించారు.

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు గడువు పెంపు..

విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి: గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు స్పౌజ్ గ్రౌండ్ కారణాలతో ఇంటర్ డిస్టిక్ ట్రాన్స్ఫర్ దరఖాస్తుల గడువును 22 డిసెంబర్ 2025 వరకు పొడిగించారు.

..ఇప్పటికే దరఖాస్తు చేసినవారు, ఇంకా చేయని వారు ఈ పొడిగించిన గడువులోపు తమ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చునని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి.

## వ్యవసాయ ఉద్యోగులకు ఫేషియల్ రికగ్నిషన్ యాప్

### వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర ఉత్తర్వులు

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త : రాష్ట్రంలోని వ్యవసాయ, దాని అనుబంధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సమయ పాలన నిమిత్తం ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. వ్యవసాయ, అనుబంధ శాఖలు, కార్పొరేషన్ల కార్యాలయాల్లో రాష్ట్ర స్థాయి నుండి డివిజన్ వరకూ సంబంధిత కార్యాలయాల్లో ఉద్యోగుల హాజరుపై నిర్లక్ష్యం లేకుండా ఉండేలా పనిచేస్తున్న ఉద్యోగుల హాజరుపై నిర్లక్ష్యం తావులేకుండా బయో మెట్రిక్, ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ఏర్పాటు చేసింది.

ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ఉత్తర్వులు విడుదల చేశారు. దీన్ని విధిగా ఉద్యోగులందరూ అమలు చేసేలా చూడాలని వ్యవసాయ, అనుబంధ కార్పొరేషన్ల అధికారులకు స్పష్టం చేశారు.

ఇందుకు బయో మెట్రిక్ ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ప్రత్యేకించి ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాల హెచ్‌ఓడీ లకు ఆదేశాలు జారీ చేశారు. విధులకు ఆలస్యంగా హాజరయ్యే ఉద్యోగుల పట్ల తీసుకున్న యాక్షన్ టేకెన్ రిపోర్టు లు అందించాల్సిందిగా స్పష్టం చేశారు. ఇందుకు ఐటీ శాఖ ఆధ్వర్యంలో డాష్ బోర్డు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.ఉద్యోగుల హాజరుపై ఆన్ లైన్ లో సమాచారం ఉండే విధంగా డాష్ బోర్డు పనిచేయాలని ఐటీ డిపార్ట్ మెంట్ వారికి పనులు అప్పగించారు. కొద్ది రోజుల్లో వ్యవసాయ, అనుబంధ కార్పొరేషన్ల.

## విచారణలో నోరు విప్పిన ఐ బొమ్మ రవి

### శాటిలైట్ లింక్, క్యూబ్ నెట్‌వర్క్ హ్యాక్ చేసినట్లు వెల్లడి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు 18: ఐ బొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవి కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల విచారణలో అతడు సినిమా పైరసీకి పాల్పడిన విధానాన్ని వెల్లడించాడు. టెలిగ్రామ్ ఛానల్ ద్వారా కొత్త సినిమాల పైరసీ ప్రింట్లతో వ్యాపారం చేసినట్లు ఒప్పుకున్నాడు. గురువారం జరిగిన విచారణలో పైరసీకి సంబంధించిన కీలక వివరాలను రవి వెల్లడించాడు. కేవలం సాధారణ ప్రింట్లే కాకుండా, ఏకంగా క్యూబ్ నెట్‌వర్క్‌ను, శాటిలైట్ లింక్‌ను హ్యాక్ చేసి సినిమాలను హెచ్‌డీ ఫార్మాట్‌లో రికార్డు చేసినట్లు తెలిపాడు. ఈ విధంగా పైరసీ చేసిన సినిమాలను అమ్మేందుకు హెచ్‌డీ హబ్ పేరుతో ప్రత్యేకంగా ఒక టెలిగ్రామ్ ఛానల్ ఏర్పాటు చేసినట్లు చెప్పాడు. ఈ ఛానల్‌లో పైరసీ లింకులను అప్‌లోడ్ చేసి, ఒక్కో లింక్‌కు 100 నుంచి 300 డాలర్ల వరకు వసూలు చేసినట్లు స్పష్టం చేశాడు. ముఖ్యంగా హిట్3, కిష్కిందపురి సినిమాలను శాటిలైట్ లింక్ ద్వారానే పైరసీ చేసినట్లు అంగీకరించాడు. ఈ నేపథ్యంలో, మూడు వేర్వేరు కేసుల్లో విచారణ నిమిత్తం నాంపల్లి కోర్టు ఇమ్మడి రవికి 12 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. కోర్టు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం చంచల్‌గూడ జైలు నుంచి అతడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.

## ‘స్టాట్యూ ఆఫ్ యూనిటీ’ రూపశిల్పి రామ్ సుతార్ కన్నుమూత

### నోయిడాలో కుమారుడి నివాసంలో తుదిశ్వాస విడిచిన సుతార్

### రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సహా పలువురు సంతాపం

హైదరాబాద్, డిసెంబరు 18 ప్రభాతవార్త: గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ, హైదరాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహాల రూపశిల్పి పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాల గ్రహీత, ప్రఖ్యాత భారతీయ శిల్పి రామ్ వి. సుతార్ (100) కన్నుమూశారు. వయోభారంతో బాధపడుతున్న ఆయన నోయిడాలోని తన కుమారుడి నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గుజరాత్‌లోని ప్రపంచ ప్రసిద్ధ స్టాట్యూ ఆఫ్ యూనిటీ, హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై కొలువుదీరిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాలకు రూపకల్పన చేసింది రామ్ సుతార్ కావడం విశేషం. 1925 ఫిబ్రవరి 19న మహారాష్ట్రలోని గోందూర్ గ్రామంలో ఒక సాధారణ విశ్వకర్మ కుటుంబంలో రామ్ సుతార్ జన్మించారు. తన అద్భుతమైన ప్రతిభతో శిల్పకళా రంగంలో శిఖరాలను అధిరోహించారు. ఆయన రూపొందించిన అనేక కళాఖండాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ముఖ్యంగా గుజరాత్‌లోని నర్మదా నదీ తీరంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ గౌరవార్థం నిర్మించిన 182 మీటర్ల స్టాట్యూ ఆఫ్ యూనిటీ విగ్రహం ఆయనకు ప్రపంచవ్యాప్త ఖ్యాతిని తెచ్చిపెట్టింది. అదేవిధంగా, హైదరాబాద్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 125 అడుగుల అంబేద్కర్ మహా విగ్రహాన్ని కూడా రామ్ సుతార్ తీర్చిదిద్దారు. శిల్పకళా రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1999లో పద్మశ్రీ, 2016లో పద్మభూషణ్ పురస్కారాలతో సత్కరించింది. ఆయన మృతి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహా పలువురు రాజకీయ, కళారంగ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## విబిజిరామ్‌జి-2025 బిల్లును వ్యతిరేకిస్తూ సిపిఎం నిరసన

హైదరాబాద్ (చిక్కడపల్లి) డిసెంబరు 18, ప్రభాతవార్త : కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి నిర్వీర్యం చేసే కుట్రను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న నరేగా పేరును వీబీజీరామ్‌జీ గా మార్చడాన్ని తప్పుబట్టారు. ఇలా చేయడం అంటే గాంధీని అవమానపర్చడమేనన్నారు. దాన్ని యధావిధిగా చట్ట రూపంలోనే ఉంచి నిధులను పెంచాలనీ, పేరును మార్చొద్దని డిమాండ్ చేశారు. ఆ చట్టం పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులో సీపీఎం ఆధ్వర్యంలో వీబీజీరామ్‌జీ2025 బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన కార్ర్యకమం చేశారు. ఆ బిల్లు ప్రతులను దహనం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలి.... వీబీజీరామ్‌జీ బిల్లును వెనక్కి తీసుకోవాలి...మోడీ సర్కారు ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలి.. అని నినదించారు.

ఈకార్ర్యకమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్, రాష్ట్ర నాయకులు ... వెంక్రటాములు, భూపాల్, బి.ప్రసాద్, ఆశయ్య, శ్రీరామ్ నాయక్, ఉడుత రవీందర్, ఎం.శ్రీనివాస్, బాబూరావు, కోట రమేశ్, విజయ్, పద్మ, ప్రజాసంఘాల నాయకులు, నగర కార్యదర్శి వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జాన్ వెస్లీ మాట్లాడారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత్ భారత్ - రోజ్ గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025 (వీబీగ్రామ్‌జీ బిల్లు)ను తీసుకురావాలనే దుర్మార్గపు చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపు నిచ్చారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి, దాని స్థానంలో జీరామ్‌జీ అనే సంక్షిప్త నామాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకించారు. మోసపూరిత బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక వనరులను దెబ్బతీస్తూ 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని కేంద్రం ముసాయిదా బిల్లులో పెట్టడం దుర్మార్గమన్నారు.

## నేటి నుండి హైదరాబాద్‌లో అంతర్జాతీయ షార్ట్ ఫిలిం ఫెస్టివల్

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త : హైదరాబాద్ వేదికగా ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ జరగనుంది. ఈ నెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ఈ ఫెస్టివల్ జరగనున్నాయి. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ప్రపంచ వేదికగా ఎదిగింది. ప్రధానంగా ఈ ఫెస్టివల్‌కు యూరప్, అమెరికా వంటి దేశాల నుంచి సైతం సినిమాలు రావడం విశేషం. దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం స్కూల్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ నిర్వహించనున్నామని అంకురం చిత్ర దర్శకుడు ఉమా మహేశ్వర రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 705 షార్ట్ ఫిల్మ్లు వచ్చాయని, వాటిలో 60 షార్ట్ ఫిల్మ్లు సెలెక్ట్ చేశామని చెప్పారు.

## ఫిరాయింపు ఆధారాలు లేవనడం విడ్డూరం ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్

హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త: బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో పార్టీ లోకి ఫిరాయించిన ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను ఆధారాలు లేవు అని స్పీకర్ తోసిపుచ్చడం విడ్డూరంగా ఉందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇది సిగ్గుచేటు.. స్పీకర్‌కు చట్టం తెలుసా? సుప్రీంకోర్టు మీద గౌరవం లేదా? అని పాల్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరా యించినా పార్టీ ఫిరాయించలేదని స్పీకర్ నిర్ణయించడం షాక్‌కు గురి చేసిం దని, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తొలుత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.

19-12pg10exHMNWJQE 12 ONG_19-12pg10exHMNWJQE.qxd 18/Dec/25 11:11 PM Page 1



# వరల్డ్ టెన్నిస్ లీగ్ స్వల్ప విజయాలతో రియాల్టీ హాక్స్, ఈగల్స్




**న్యూఢిల్లీ:** ప్రపంచ టెన్నిస్ లీగ్ 2025 లో భారత్ అరంగేట్రం అద్వితీయంగా ప్రారంభమైంది. తొలి రోజు విబి రియాల్టీ హాక్స్, ఎఒఎస్ ఈగల్స్ స్వల్ప విజయాలతో ప్రారంభమయ్యాయి. మాజీ యుఎస్ ఓపెన్ ఛాంపియన్ డేనియల్ మెద్వెదేవ్, భారత దిగ్గజం రోహన్ బోపన్నతో కలిసి పురుషుల డబుల్స్‌లో విజయం సాధించాడు. ఈ ఎడిషన్‌ను విబి రియాల్టీ హాక్స్ ఆస్ట్రేలియన్ మావెరిక్స్ కైట్స్‌పై 25-21 తేడాతో స్వల్ప విజయంతో ప్రారంభించిన తర్వాత, ఎఒఎస్ ఈగల్స్ గేమ్ ఛేంజర్స్ ఫాల్కన్స్‌పై 18-16 తేడాతో విజయం సాధించి ఆ రోజు మ్యాచ్‌ను ముగించింది. తొలి సెట్ ఆడిన స్విటోలినా తన ప్రత్యేక సంకల్పాన్ని ప్రదర్శించి 2-5 తేడాతో వెనుకబడి మార్తా కోస్ట్యుక్‌ను 7-5 తేడాతో ఓడించి హాక్స్‌కు విజయోత్సాహాన్ని అందించింది. ఆ తర్వాత ఉక్రేనియన్ క్రీడాకారిణి 16 ఏళ్ల మాయాతో కలిసి కోస్ట్యుక్-అంకిత రైనాలను ఒకే స్కోరుతో ఓడించింది. పురుషుల డబుల్స్‌లో కైట్స్ జట్టు ప్రతిఘటనను ప్రదర్శించింది. నిక్ కిర్గియోస్, సురేష్ షాపోవలోవ్ మరియు భాంబ్రీలపై 6-4 తేడాతో విజయం సాధించడానికి సర్వింగ్ మాస్టర్‌క్లాస్ ప్రదర్శించారు. సింగిల్స్‌లో షాపోవలోవ్ విజయాన్ని సాధించాడు. సురేష్‌ను 7-5 తేడాతో తన జట్టును ముందంజలో ఉంచాడు. ఈగల్స్, గేమ్ ఛేంజర్ ఫాల్కన్స్ మధ్య రెండో మ్యాచ్‌లో రోహన్ బోపన్న, సుమిత్ నాగల్ మధ్య పోరాటం హైలైట్‌గా నిలిచింది. నాగల్-పౌలా బడోసా మిక్స్‌డ్ డబుల్స్ సెట్‌ను 6-1 తేడాతో గెలుచుకోగా, బోపన్న 6-2 తేడాతో అద్భుతమైన డబుల్స్ పోరులో విజయం సాధించాడు.

# వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో గెలిచిన సాయిరాజ్, శెట్టి



**న్యూఢిల్లీ:** వరల్డ్ టూర్ 2025 ఫైనల్స్‌లో పురుషుల డబుల్స్ మ్యాచ్ గెలిచిన తొలి భారతీయ జంటగా సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి నిలిచారు. చైనాలో జరిగిన ఫైనల్స్‌లో భారత ఏస్ పురుషుల డబుల్స్ జోడీ సాయిరాజ్, శెట్టి విజయంతో తమ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ జంట మూడు గేమ్‌ల హోరాహోరీ పోరులో స్వదేశీ ఫేవరెట్‌లు మరియు పారిస్ ఒలింపిక్ రజత పతక విజేతలు లియాంగ్ వీ కెంగ్-చాంగ్ వాంగ్ జోడీని 12-21, 22-20, 21-14 తేడాతో ఓడించారు. ఒక గేమ్ వెనుకబడి ఉన్నప్పటికీ పోరాడుతూ, సాయిరాజ్, శెట్టి చివరి గేమ్‌లో కొన్ని అద్భుతమైన అటాకింగ్ షాట్‌లను ప్రదర్శించి, వారి 11వ మ్యాచ్‌లో లియాంగ్‌వాంగ్‌పై వారి నాలుగో విజయాన్ని నమోదు చేశారు. తొలి గేమ్‌లో చైనా జంట ఫ్లాట్ ఎక్స్ఛేంజ్‌లతో తలపడటంతో భారత్ జోడీ మ్యాచ్‌ను పేలవంగా ప్రారంభించింది. మొదటి గేమ్‌ను కేవలం 12 నిమిషాల్లోనే ఓడిపోయిన వారు పెద్దగా పోరాడకుండానే పోటీ లేకుండా కనిపించారు. కానీ, రెండవ గేమ్‌లో అద్భుతంగా పునరాగమనం చేసి 18-12 ఆధిక్యాన్ని సంపాదించారు. అయితే, వారు మరోసారి చైనా ద్వయం చేతిలో 19-20తో వెనుకబడ్డారు. కానీ ఆ తర్వాత, భారత జంట తమ దాడిని ప్రారంభించి లియాంగ్-వాంగ్ పై ఒత్తిడిని తెచ్చింది. దీంతో చైనా జంట పట్టు సడలడంతో ఈసారి భారత జంట దానిని పూర్తిగా ఉపయోగించుకుని టోర్నమెంట్‌కు విజయవంతమైన ఆరంభంతో ముగించింది. ఫలితంగా భారత్ జంట గ్రూప్ ఎ లో మలేషియాకు చెందిన ఆరోన్ చియా-సోహ్ వూయియిక్ ద్వయంతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు.

## రోల్ బాల్ వరల్డ్ కప్..

# ప్రపంచ విజేతగా భారత్

**న్యూఢిల్లీ:** రోల్ బాల్ వరల్డ్ కప్-2025లో భారత పురుషుల, మహిళల జట్లు విజేతగా నిలిచాయి. 2023లో పూణేలో జరిగిన ప్రపంచకప్‌లో కెన్యా చేతిలో ఎదురైన ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఈసారి దుబాయ్ గడ్డపై భారత్ రెండు విభాగాల్లోనూ క్లీన్ స్వీప్ చేసింది. భారత మూలాలున్న ఈ క్రీడలో భారత్ జట్లు ప్రపంచ స్థాయి ఆధిపత్యాన్ని చెలాయించాయి. దుబాయ్ వేదికగా గురువారం జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో భారత పురుషుల జట్టు 11-10 తేడాతో, మహిళల జట్టు 3-2 తేడాతో కెన్యా పురుషుల, మహిళల జట్లను ఓడించాయి. ఈ గెలుపుతో ప్రపంచకప్ టైటిల్స్‌ను ముద్దాడాయి. ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కెన్యా భారత పురుషుల జట్టుకు గట్టి పోటీనిచ్చింది. ఒక దశలో భారత్ వెనుకంజలో నిలిచినప్పటికీ, పుంజుకుని ఈ విజయాన్ని కైవసం చేసుకుంది. ఇది భారత పురుషుల జట్టుకు 5వ ప్రపంచకప్ టైటిల్. మహిళలకు మూడో ప్రపంచకప్ టైటిల్. భారత పురుషుల జట్టు విజయంలో రోహన్ దాభాడే, హితేష్ సింగ్, యష్ రాశియా, హర్షల్ ఘుగే కీలక పాత్ర పోషించాడు. ఈ మెగా ఈవెంట్‌లో భారత్, కెన్యా, పోలాండ్, అర్జెంటీనా, సౌదీ అరేబియా, పాకిస్థాన్ వంటి దేశాలు పాల్గొన్నాయి. కాగా రోలా బాల్ అనేది భారత్‌లో పుట్టి వినూత్నమైన క్రీడ. బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, రోలర్ స్కేటింగ్ కలిసిన ఆట. ప్రతి జట్టులో 12 మంది ఆటగాళ్ళు ఉంటారు. కానీ మైదానంలో ఒకేసారి 6 మంది మాత్రమే ఆడతారు. ఇందులో ఒక గోల్ కీపర్ ఉంటాడు.





# వేలం తర్వాత కెప్టెన్ల ఛేంజింగ్

## మూడు జట్లకు కొత్త వారికి ఛాన్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం అన్ని జట్ల కెప్టెన్ల పేర్లు దాదాపు ఖరారయ్యాయి. మూడు జట్లకు కెప్టెన్లను మార్చేందుకు ఫ్రాంచైజీలు నిర్ణయించాయి. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు కెప్టెన్సీ మారనుంది. గత సీజన్‌లో అక్షర్ పటేల్, ఫాఫ్ డు ప్లెసిస్ సంయుక్తంగా కెప్టెన్లుగా వ్యవహరించారు. కానీ, ఈ సంవత్సరం ఫాఫ్ జట్టులో లేకపోవడంతో, అక్షర్‌ను కూడా పక్కన పెట్టే అవకాశం ఉంది. దీంతో వచ్చే సీజన్‌కు ఢిల్లీ తమ కెప్టెన్‌ను మార్చనుంది. కేఎల్ రాహుల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్‌గా నియమించే అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ వచ్చే ఏడాది కొత్త కెప్టెన్ నేతృత్వంలో ఆడనుంది. వారి రెగ్యులర్ కెప్టెన్ సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరాడు. అతని నిష్క్రమణతో, జట్టు రియాన్ పరాగ్‌ను పూర్తి సమయం కెప్టెన్‌గా నియమించనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ గత సీజన్‌ను అవమానకరంగా గడిపింది. పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలో, జట్టు బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ఇబ్బంది పడింది. అయితే భారత్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ హైదరాబాద్‌లోకి వస్తాడని, అతనికే కెప్టెన్సీ ఇస్తారనే చర్చ జరుగుతోంది. ముంబై ఇండియన్స్ జట్టుకు హార్దిక్ పాండ్యా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. గత సీజన్‌లో అతని కెప్టెన్సీలో జట్టు రెండవ క్వాలిఫయర్‌కు చేరుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు రజత్ పాటిదార్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. జట్టు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత 2025లో తన తొలి ఐపీఎల్ టైటిల్‌ను పాటిదార్ అందించాడు. భారత వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహిస్తాడు. గిల్ కెప్టెన్సీలో, గుజరాత్ గత ఐపీఎల్‌లో ప్లేఆఫ్‌కు చేరుకుంది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ దశాబ్దం తర్వాత టైటిల్‌ను చేరుకుంది. కానీ ఫైనల్‌లో బెంగుళూరు చేతిలో స్వల్ప తేడాతో ఓడిపోయింది. లక్నో సూపర్ జెయింట్స్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వచ్చే ఏడాది జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతాడు. గత సీజన్‌లో రిషబ్ కెప్టెన్సీలో జట్టు ప్రదర్శన పేలవంగా ఉన్నా మరోసారి ఛాన్స్ ఇచ్చింది. చెన్నై సూపర్ కింగ్స్‌కు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా కొనసాగుతాడు. సంజు సామ్సన్‌ను జట్టులోకి తీసుకున్నప్పటికీ, గైక్వాడ్ కెప్టెన్సీలో ఎల్లో ఆర్మీ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. గత ఐపీఎల్‌లో అజింక్య రహానే కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. జట్టు ప్రదర్శన పేలవంగా ఉన్నా రహానే అద్భుతమైన బ్యాటింగ్ అతన్ని మళ్లీ కెప్టెన్‌గా నియమించాలని ఫ్రాంచైజీ నిర్ణయించింది.

# పోరాడుతున్న ఇంగ్లండ్

## 158 రన్స్ ఆధిక్యంలో ఆస్ట్రేలియా





**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న యాషెస్ మూడో టెస్టులో ఇంగ్లండ్ పోరాడుతోంది. ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో ప్రస్తుతం ఆస్ట్రేలియా 158 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆడిలైట్ వేదికగా రెండో రోజు గురువారం ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ జట్టు 8 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. క్రీజులో కెప్టెన్ బెన్ స్టోక్స్ (45), జోఫ్రా ఆర్చర్ (30) ఉన్నారు. వీరిద్దరూ తొమ్మిదో వికెట్‌కు 45 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. ఇంగ్లండ్ బ్యాటర్ల పేలవ ప్రదర్శన కొనసాగుతుండటంతో ఇంకా 158 పరుగులు వెనుకబడి ఉంది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో స్టోక్స్, ఆర్చర్‌తో పాటు, హ్యారీ బ్రూక్ (45), బెన్ డకెట్ (29) ఫర్వాలే దనిపించారు. వైస్ కెప్టెన పోప్ (3), క్రాలీ (9), రూట్ (19) తీవ్ర నిరాశపరిచారు. ఆస్ట్రేలియా బౌలర్లలో కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ 3 వికెట్లు, లియోన్, బోలాండ్ తలా 2 వికెట్లు, గ్రీన్ మరో వికెట్ సాధించారు. అంతకు ముందు 326/8 ఓవర్ నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియా 371 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్ కీపర్ అలెక్స్ కేరీ (106) టాప్ స్కోరర్‌గా నిలవగా, ఖవాజా (82), స్టార్క్ (54) రాణించారు. కాగా ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో అలెక్స్ క్యారీ బ్యాటింగ్ చేస్తుండగా, బంతి స్పష్టంగా బ్యాట్‌కు తాకినప్పటికీ స్నికోమీటర్ సాంకేతిక లోపం వల్ల స్పైక్ రాలేదు. ఇంగ్లండ్ రివ్యూ తీసుకున్నప్పటికీ స్నికోమీటర్‌లో స్పైక్ చూపించకపోవడంతో థర్డ్ అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. అయితే ఈ విషయంపై ఐసీసీ సాంకేతిక లోపాన్ని అంగీకరిస్తూ ఇంగ్లండ్ కోల్పోయిన రివ్యూను తిరిగి ఇచ్చింది.

## వాణిజ్యం



# ఇకపై రైల్వే స్టేషన్లలో ఫ్రీ వైఫై సేవలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** రైలు ప్రయాణీకులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. దేశవ్యాప్తంగా అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫైని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రకటించింది. ప్రయాణీకులకు మెరుగైన సౌలభ్యం. సురక్షి తమైన ప్రయాణ అనుభవాన్ని అందించేందుకు డిజిటల్, భద్రతా మౌలిక సదుపాయాలు రెండింటినీ నిరంతరం బలోపేతం చేస్తున్నామని రైల్వేమంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. ఇప్పటికే ఉన్న వనరులను ఉపయోగించి, పార్టనర్‌షిప్ మోడల్‌లో రైల్వేస్టేషన్లలో వై ఫై సేవలను ప్రారంభించారు. వెయిటింగ్‌లో ప్రయాణీకులకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం, డిజిటల్ ఇండియా ప్రాచారాన్ని బలోపేతం చేయడమే దీని ఉద్దేశం.

ఈ సౌకర్యం పెద్ద సంఖ్యలో ప్రయాణీకులకు స్టేషన్‌లో టికెట్ బుకింగ్, ప్రయాణ సమాచారం, ఇతర ఆన్‌లైన్ సేవలను సులభంగా యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుంది. రైల్వే స్టేషన్లలో వైఫైని యాక్సెస్ చేయడానికి, ప్రయాణీకులు తమ మొబైల్ నంబర్ ద్వారా ఓటీపీని నమోదు చేయాల్సి ఉంటుందని మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. గుర్తింపు రుజువు, ఈమెయిల్ తదితర వ్యక్తిగత సమాచారం ఏమీ అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ వ్యవస్థలో ప్రయాణీకుల గోప్యత, డేటా భద్రతను నిర్ధారించనున్నట్లు తెలిపింది.




# కష్టకాలం ముగిసింది..: ఇండిగో సిఇఒ పీటర్ ఎల్బర్స్

**కోల్‌కతా, డిసెంబరు 18:** దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయని, సంస్థ ఎదుర్కొన్న కష్టకాలం ముగిసిందని ఆ సంస్థ సిఇఒ పీటర్ ఎల్బర్స్ గురువారం ప్రకటించారు. ప్రస్తుతం రోజుకు 2,200 విమాన సర్వీసులను పునరుద్ధరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇటీవల విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయాల నుంచి సంస్థ పూర్తిగా కోలుకుందని స్పష్టం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఇండిగో బృందాలు ఐక్యంగా నిలిచి, కార్యకలాపాలను తిరిగి గాడిలో పెట్టేందుకు ఎంతో కృషి చేశాయని పీటర్ ఎల్బర్స్ ప్రశంసించారు. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, కస్టమర్ సర్వీస్ విభాగంతో పాటు ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇంత తక్కువ సమయంలో సమస్యను అధిగమించడం తమ బృంద స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు.

# ఆర్‌బిఐ రెపోరేటు తగ్గింపు

## వడ్డీ రేట్లు తగ్గించిన కెనరా బ్యాంక్

## ఎఫ్‌డీపైనా కొత్త వడ్డీ రేట్లు

## అమల్లోకి వచ్చిన సవరణ రేట్లు

**ముంబై, డిసెంబరు 18:** ఆర్‌బిఐ రెపోరేటు తగ్గించిన నేపథ్యంలో ఆయా బ్యాంకులు వడ్డీ రేట్లు తగ్గిసున్నాయి. ఇదే సమయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా వడ్డీ రేట్లను సవరిస్తున్నాయి. ఇప్పటికే ఎస్‌బిఐ, ఐడిబిఐ బ్యాంకులు వడ్డీ రేట్లను సవరించగా, తాజాగే కెనరా బ్యాంకు కూడా కీలక రుణ రేట్లు సహా ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను సవరించింది. దీంతో ఈ ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ లింక్డ్ లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతాయి. కొత్తగా లోన్లు తీసుకునే వారికి తక్కువ వడ్డీకే లోన్లు వస్తాయి. ఇంకా ఫ్లోటింగ్ రేటుపై గతంలో లోన్ తీసుకున్న వారికి లోన్ ఈఎంఐ తగ్గుతుంది లేదా టెన్యూర్ తగ్గించుకోవచ్చు. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు తగ్గితే.. గతంలో టెన్యూర్ల కంటే ఇప్పుడు రాబడి తక్కువగా వస్తుంది.

కెనరా బ్యాంకులో ఇప్పుడు ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఆర్బీఐ తగ్గించినట్లుగానే పూర్తి స్థాయిలో 25 బేసిస్ పాయింట్ల కోత విధించింది. దీంతో గతంలో ఇది 8.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 8 శాతానికి చేరింది. ఈ కొత్త రుణ రేట్లు 2025, డిసెంబర్ 12 నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే బ్యాంక్.. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను (ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్) మార్చలేదు. ఎంసీఎల్‌ఆర్ విషయానికి వస్తే ఓవర్‌నైట్ ఎంసీఎల్‌ఆర్ 7.90 శాతంగా ఉండగా.. ఒక నెల, 3 నెలల ఎంసీఎల్‌ఆర్ వరుసగా 7.95, 8.15 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్‌ఆర్ రేటు 8.50 శాతం, ఏడాది టెన్యూర్ ఎంసీఎల్‌ఆర్ 8.70 శాతంగా, రెండేళ్ల ఎంసీఎల్‌ఆర్ 8.85 శాతంగా ఉంది. మూడేళ్ల ఎంసీఎల్‌ఆర్ 8.90 శాతంగా ఉంది. ఇక ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్ల విషయానికి వస్తే రూ.3 కోట్లకు లోబడిన డిపాజిట్ వడ్డీ రేట్లు సవరించింది. కొత్త వడ్డీ రేట్లు డిసెంబర్ 8 నుంచి అమల్లోకి వచ్చాయి. సవరించిన తర్వాత అత్యధికంగా 555 రోజుల టెన్యూర్ డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 6.15 శాతం వడ్డీ అందిస్తుంది. 444 రోజుల డిపాజిట్లపై వీరికి 6 శాతం వడ్డీ రేటు ఉంది. సీనియర్ సిటిజెన్లకు వీరి కంటే 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ అధికంగా వస్తుంది. ఇక్కడ అంతకుముందుతో పోలిస్తే వడ్డీ రేట్లు తగ్గాయి. గతంలో 444 రోజుల ఎఫ్‌డీపైనే వడ్డీ ఎక్కువగా ఉండేది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



## వరుసగా నాలుగో రోజూ నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్.. ఐటి షేర్లు

**ముంబయి, డిసెంబరు 18:** అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, అమెరికా మార్కెట్లలో నష్టాలు, ఆసియాలోని ఇతర దేశాల మార్కెట్లు కూడా నష్టాల్లోనే ఉండడం దేశీయ సూచీలకు నెగిటివ్‌గా మారింది. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం ట్రేడింగ్‌ను ఫ్లాట్‌గా ముగించాయి. రోజంతా తీవ్ర ఒడుదొడు కులకు లోనైన సూచీలు, చివరికి స్వల్ప నష్టాలతో సరిపెట్టుకున్నాయి. రోజంతా లాభాల్లో కదలాడిన మార్కెట్లు చివరకు నష్టాలతోనే ముగిశాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, అమెరికా మార్కెట్ల లో నష్టాలు, ఆసియాలోని ఇతర దేశాల మార్కెట్లు కూడా నష్టాల్లోనే ఉండడం దేశీయ సూచీలకు నెగిటివ్‌గా మారింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా సూచీలు నష్టాలతోనే ముగిశాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాలను మూటగట్టుకున్నాయి. ఐటీ షేర్లలో బలమైన కొనుగోళ్లు కనిపించినప్పటికీ.. ఆటో, మెటల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి మార్కెట్లను కిందకు లాగింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 78 పాయింట్లు నష్టపోయి 84,482 వద్ద స్థిరపడింది. దీంతో సెన్సెక్స్ వరుసగా నాలుగో రోజు కూడా నష్టాల్లో ముగిసినట్లయింది. ఈ నాలుగు రోజుల్లో సూచీ సుమారు 785 పాయింట్లు కోల్పోయింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ కేవలం 3 పాయింట్ల స్వల్ప నష్టంతో 24,815.55 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో సెన్సెక్స్ 542 పాయింట్ల పరిధిలో కదలాడింది. ఒక దశలో 84,238 కనిష్ఠ స్థాయికి పడిపోయి, ఆ తర్వాత 84,780 గరిష్ఠ స్థాయికి చేరింది. సెన్సెక్స్ షేర్లలో టీసీఎస్ దాదాపు 2 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్ 1.7 శాతం చొప్పున లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యాక్సిస్ బ్యాంక్ కూడా లాభాల్లో ముగిశాయి. మరోవైపు, సన్ ఫార్మా షేరు 2.7 శాతం నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. కంపెనీకి చెందిన బస్కా ప్లాంట్‌పై యూఎస్ డ్రగ్ రెగ్యులేటర్ ప్రతికూల నివేదిక ఇవ్వడం ఇందుకు కారణమైంది. టాటా స్టీల్, పవర్ గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, ఎల్ టీ, ఎన్టీపీసీ షేర్లు కూడా నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే ఐటీ ఇండెక్స్ 1 శాతానికి పైగా లాభపడగా, పవర్ సెక్టార్ 1 శాతం, ఆటో రంగం 0.5 శాతం నష్టపోయాయి. ఇక అమెరికా ద్రవ్యోల్బణం, నిరుద్యోగ గణాంకాలు, ఇతర అంతర్జాతీయ కేంద్ర బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాల కోసం మదుపరులు వేచి చూస్తున్నారని విశ్లేషకులు తెలిపారు. నిఫ్టీకి 25,700 వద్ద మద్దతు, 25,900 వద్ద నిరోధం ఉందని అంచనా వేస్తున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps